ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమ వారం, ఫిబ్రవరి 18, 2008
నాలుగవ సమావేశము, సంపుటము 1 నంబరు 6
సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 12.

**MONDAY, THE 18th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 1, NO.6**

**29 MAGH, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక

## సోమ వారం, ఫిబ్రవరి 18, 2008

### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

3. సభా సమక్షంలో ఉంచిన పత్రము.

4. ప్రత్యేక ప్రస్తావన :
   విషయం: దేవాదుల ఎత్తిపోతల పథకం :

5. 311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము.
   విషయము: ఎస్.సి. మరియు ఎస్.టి. ఉపప్రణాళిక ఆమలు కోసం
   నోడల్ ఏజన్సీ ఎర్పాటు గురించి.

6. గవర్నరు ప్రసంగముపై చర్చ (కొనసాగింపు) :

* * * * *

ఆంధ్ర ప్రదేశ్ విధాన మండలి
**2008, ఫిబ్రవరి 18వతేదీ, సోమవారం**
**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

* * *

MR. CHAIRMAN: Now Question Hour. P. Subba Reddy.

**నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు**

**ఇతర రాష్ట్రాలకు వలసపోతున్న మహిళల సంక్షేమం**

ప్రశ్న నెంబరు : 51 (874)
శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ ) జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలస పోతున్న మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లేమిటి?

(ఆ ) ఢిల్లీ, పూణె ప్రాంతాలలో అట్టి కొంత మంది మహిళలను బలవంతంగా వ్యభిచార కూపంలోనికి దింపుతున్నారన్న కథనాలను పత్రికలు వెలుగులోకి తీసుకుని వచ్చిన విషయం వాస్తవమేనా?

మహిళాభివద్ధి, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి యన్.రాజ్యలక్ష్మి):

సమాధానం : (అ ) సమాధానం సభా సమక్షంలో వుంచడమయింది.

(ఆ ) అవునండి.

(ఇ ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నేర పరిశోధన శాఖ (సిఐడి ), పూణె, ఢిల్లీలోని తమ శాఖల సహకారంతో కలిసి యాంటి – ట్రాఫికింగ్ రెస్క్యూ ఆపరేషన్లను నిర్వహించారు. మొత్తం 63 మంది బాధితులను కాపాడడం జరిగింది. 44 మంది నిర్వాహకులను అరెస్టు చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు చెందిన 12 మంది మైనరు బాలికలను, పూణె, ఢిల్లీలోని స్థానిక పోలీసులకు అప్పగించడం జరిగింది. కాపాడబడిన బాధితుల పునరావాసం, వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం కోసం వారికి రాష్ట్రంలోని వివిధ రెస్క్యూ హోమ్స్‌లలో వసతి ఏర్పాటు చేయడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : మిస్టర్ సుబ్బారెడ్డి,

శ్రీ పి.సుబ్బారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా నేను మంత్రి గారిని అడిగేదేమంటే వారు వివరాలు ఇవ్వడం చాలా బాగా తయారు చేసి ఇచ్చారు. కానీ నాకు తెలిసినంత వరకు సిబ్బంది నియామకం సరిగా జరగకపోవడం వలన క్రింది స్థాయిలో గాని, రాష్ట్ర స్థాయిలో గాని, స్పీడుగా ఆ కార్యక్రమాల మీద వెళ్లడం లేదనేది ఒకటి. అసలు మహిళా కమిషన్ functioningలో వుందా. ఉంటే ఈ విషయములో వారికి ఎంతవరకు సహకరిస్తుంది అని దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి యన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మహిళా కమిషన్ గురించి ఇక్కడ మెన్షన్ చేస్తున్నారు. Mahila Commission, that is different. అది వేరుగా సమాధానం చెబుతాను. ఇక్కడ ప్రశ్నకు పూర్తి స్థాయిలో వివరంగా ఇవ్వడం జరిగింది. ఇంకా కూడా వివరాలు కావలెనంటె ఈ రోజు మన రాష్ట్రమునకు చెందినటువంటి అనంతపూర్ జిల్లా పోలీసు, Women Protection Cell, Maharastra Police, సిఐడిల సంయుక్త ఆధ్వర్యంలో 5.1.2007వ తేదిన Maharastra లోని థానే కమిషనరేట్ పరిధిలోని భివాండి అంటే జరిగిపోయినటువంటిదానికి తీసుకున్న చర్యలు అంటె, ఎవరు, ఎలా తీసుకున్నారు. ఎంత మందిని అరెస్టు చేశారు. ఎంతమంది మీద కేసు నమోదు చేసినారు అనే దాని గురించి, వాళ్లను ఎక్కడ పెట్టినాము అనే దాని గురించినటువంటి వివరాలు ఇవి అన్ని కూడ. ఈరోజు Women Protection Cell, Kadapa, CID విభాగం, అనంతపురం జిల్లా పోలీసులు వీళ్లందరూ కూడా ఇందులో పనిచేస్తున్నారు. మరి వారు చెప్పినట్టుగా క్రింది స్థాయిలో సిబ్బంది నియామకం సరిగా లేదు కాబట్టి పూర్తి వివరాలు వెంటనే రావడం లేదు అనేది సభ్యులు ఆవేదన చెందుతున్నాను. ఇప్పుడు మనం మన దగ్గర వున్నంత వరకు కూడా, ఈ Women Proection Cell కానివ్వండి. సిఐడి, హైదరాబాదు కానివ్వండి. అలాగే మన దగ్గర వున్నటువంటి ప్రతి డిపార్టుమెంటు కూడా దీని మీద స్పందించి వెంటనే కేసులు రిజిస్టరు చేయడం గాని, చర్య తీసుకోవడం గాని జరుగుతుంది. వారందరికి కూడా, బాధితులనందరికి కూడా కౌన్సిలింగు ఇప్పిస్తున్నాం. వారికి కావల్సినటువంటి సహాయ సహకారాలు కూడా వెంటనే వారికి అందేటట్లు చేస్తున్నాం . ఇందులో మహిళా కమీషన్ అనేది మాత్రం functioning అనేది ఇప్పుడు కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం . కొన్ని ఆరోపణలు వచ్చినందువల్ల కొంత మంది సభ్యులు దానిలో నుంచి resign చేసినారు. దాని మీద వెంటనే చ ర్యలు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

డాక్టర్ కె.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, మిగితా రాష్ట్రాల్లో నుంచి బలవంతంగా వేశ్య వృత్తి లోకి దింపుతున్న వాళ్లని తీసుకువచ్చిన తరువాత వారి పునరావాసం గురించి కొంత మంది NGOsకు అప్పగించడం జరుగుతుంది. అయితే వాళ్లను ఎన్ని రోజులు వీళ్లను ఉంచుకుంటున్నారు. వారికి ఏ విధమైన పునరావాసం చేస్తున్నారు, వారికి ఏ విధమైన ఆర్థిక సహాయం అందిస్తున్నారు అనేది చెప్పాలని కోరుతున్నాను. వాళ్లల్లో చాలా మంది మళ్లీ తిరిగి వెళ్లిపోతున్నారు. రెండు, మూడు నెలలు అయిన తరువాత, వాళ్లు ఇందులో బ్రతకలేక పోతున్నామని మళ్లీ తిరిగి వెళ్లిపోతున్నారు. same people, ఒకసారి పట్టుకు వచ్చిన తరువాత మూడు నెలల తర్వాత, ఆరు నెలల తర్వాత, మళ్లీ same peopleతిరిగి వెళ్లి పోతున్నారు. దీనికి పునరావాసానికి వారికి ఆర్థిక సహాయం చేయడానికి మనం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నాం అని మీ ద్వారా అడుగుతున్నాం.

శ్రీ చుక్కా రామయ్య: పట్టుబడినటువంటి మహిళలను వారి పునరావాసం కోసమై ఏమైనా వొకేషన్స్ నేర్పించి వారిని ఎక్కడైనా rehabilitation చేయడానికి ప్రయత్నం చేస్తువున్నారా.

శ్రీ బి. మోహన్ రెడ్డి: ఇప్పుడు పునరావాసంతో పాటు వాళ్లకు రెండు నెలల net cash ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి వుందా? రెండు నెలల net cash ఇచ్చినట్లయితే వారికి జీవించడానికి అవకాశం వుంటుంది.

శ్రీమతి యన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ దాడుల్లో రక్షింపబడినటువంటి బాధితులకు తక్షణ సహాయం క్రింద గతంలో ఇచ్చినటువంటి, గతంలో ఐదు వేల రూపాయలు ఇచ్చేడిది, ఇప్పుడు ఆ ఐదు వేల రూపాయల మొత్తాన్ని ఇప్పుడు పది వేల రూపాయలకు పెంచడం జరిగింది. ఆ తరువాత అవసరమైన వారికి పునరావాసం కూడా కల్పిస్తున్నాం . అంటే వెళ్లిపోయే వారికి కాకుండా వారు కోరుకుంటే వారికి కావల్సినటువంటి కోర్సుల్లో ట్రైనింగ్ కూడా ఇప్పించడం అనేటువంటిది జరుగుతుంది. 2003-04వ సంవత్సరం నుండి 2005-06 వ సంవత్సరం వరకు 148 మంది బాధితులకు 6,90,000/- రూపాయలు తక్షణ సహాయం క్రింద వారికి అందించటం కూడా జరిగింది. అంతే కాకుండా ఈ రోజు అటువంటి మహిళల ఆర్థిక స్వావలంబనకు సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నది. అందులో కొన్ని స్వయం ఉపాధి గ్రూపులకు పావలా వడ్డీకే ఋణాలిచ్చి ప్రోత్సహించడం జరుగుతుంది. అంతేగాకుండా వచ్చే ఏడాది నాటికి రాష్ట్రంలో మొత్తం కోటి మంది మహిళలను లక్షాధికారులుగా చేసే దిశలో ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యల్లో ఇటువంటి మహిళలు కూడా వున్నారు. ఈ మహిళా ఆర్థిక సహకార సంస్థ ద్వారా స్వయం ఉపాధి కోసం ఋణాలు అందించడం కూడా జరుగుతున్నది. మహిళా ప్రాంగణాలల్లో SSC పాస్ అయిన వారికి తప్పిన వారికి వివిధ వృత్తి నైపుణ్యాలల్లో స్వల్ప కాలిక శిక్షణలు ఇప్పించడం జరుగుతుంది. త్వరలోనే intermediate స్థాయిలో certificate courseలను కూడా ప్రవేశ పెట్టాలి అని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తరుణి పథకం ద్వారా production-cum-marketing వ్యవస్థను కూడా బలోపేతం చేయడం జరుగుతున్నది అనేది కూడా మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే యుక్త వయస్సులోని బాలికలకు మహిళలకు కిషోర్ శక్తి యోజన K.S.Y. ప్రాంగణంలో ప్రత్యేక vocational training కూడా ఏర్పాటు చేస్తున్నాం. దీని మీద వారికి అవగాహన కల్పించడంతో పాటుగా వారికి నైపుణ్య వికాసానికి vocational శిక్షణ ఏర్పాటు చేయడానికి మేము ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. వారిని ప్రోత్సహించడానికి, ఆర్థికంగా, మానసికంగా వారిని బలపర్చడానికి కూడా నూతన బాలికల సంరక్షణ పథకం ప్రవేశ పెట్టడం జరుగుతున్నది. అలాగే ఈ దీన స్థితిలో వుండేటటువంటి ఈ మహిళల కోసం రాష్ట్ర మంతటా కూడా 29 స్వదార్ షల్టర్ హోమ్స్‌లను, రాష్ట్ర సర్వీస్ హోమ్స్, ఒక రిస్క్యూ హోం ను కూడా ప్రారంభించడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి.రామిరెడ్డి: ఈ రకంగా వ్యభిచార గృహలకు వెళ్లెటటువంటి స్త్రీలల్లో మోసపోయిన వాళ్లు ఒక సెక్షన్ కుటుంబాన్ని పిల్లలను పోషించుకోలేక ఈ వృత్తి ద్వారా సంపాదించి ఆ కుటుంబాలకు పంపుతున్న వాళ్లు, ఇంకో సెక్షన్ వున్నారు. మీరు చేసే చర్యలన్ని మంచివే. అవి వాళ్లకు మాత్రమే ఉపయోగపడతాయి. వాళ్ల కుటుంబాలని ఆదుకోవడానికి, ఎక్కడైనా పిల్లల చదువులు గాని, లేకపోతే తల్లిదండ్రుల అనారోగ్యాలు గాని, ఏదైనా వుంటే వారికి ఉపయోగపడే రీతిలో ఏమన్నా ఉంటే మీ స్కీములు కొంచెం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి యన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం చేపట్టినటువంటి అనేక పథకాల ద్వారా ఇటువంటి బీద, బలహీన వర్గాల వారందరికి కూడా ఆర్థిక స్వావలంభన కల్పించాలన్నటువంటి ఆలోచనతోనే ప్రభుత్వం అనేక స్కీములు తీసుకుంటుంది. ఈరోజు భూమిలేని పేదవాడికి భూమి ఇవ్వడంగాని, దాన్ని సాగులోకి తెచ్చుకోవడానికి ఋణాలు ఇప్పించడం గాని, పావల వడ్డీకి ఋణాలు ఏర్పాటుచేయడం గానివ్వండి, అలాగే ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వడం గానివ్వండి, అనాథులైనటువంటి

వారికి పెన్షన్లు ఇవ్వడం కానివ్వండి, ఇవన్ని కూడా చేసినందువల్ల ఆ కుటుంబాలు ఆర్థికంగా కొంత ముందుకు వస్తాయన్నటువంటి ఒక ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.10

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : స్వతంత్ర ప్రతిపత్తిది అని మంత్రి గారు చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డి గారూ, 3 సెషన్సు జరిగాయి. అయినా ఒక్క క్వశ్చను కూడా ఈ డిపార్టుమెంటుది రాలేదు. 4వ సెషనులో వచ్చింది. 3 సెషన్ల తర్వాత ఇప్పుడామె జవాబు చెబుతున్నారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : స్వతంత్ర ప్రతిపత్తి కలిగింది, నాకు సంబంధం లేదని మంత్రి గారంటున్నారు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : నాకు సంబంధం కాదని కాదు అధ్యక్షా. ఇక్కడి ప్రశ్నకు సంబంధం లేదు, ఆ ప్రశ్నను సెపరేట్‌గా అడిగితే చెబుతాను అన్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అనుబంధ ప్రశ్నలు వేయవచ్చు నన్నారు. ఒకటే ప్రశ్న, ఏదైనా సహకరిస్తుందా అని.

MR.CHAIRMAN: You put separate question. ఇది వలసపోయే స్త్రీలకు సంబంధించింది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అంటే మహిళా కమిషను వీరిని పట్టించుకోదా? మహిళాభ్యుదయం మంత్రి గారు కాబట్టి వారికేమైనా సహకరిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : ప్రభుత్వం తీసుకున్న ప్రతి కార్యక్రమం స్త్రీలకు, శిశువులకు సహకరించాలన్న ఆలోచనతో తీసుకున్న కార్యక్రమాలే. మీకు ఆన్సర్ పూర్తి స్థాయిలో ఇచ్చినట్లు తెలుసు. అయినా ఉప ప్రశ్న వేస్తున్నారు. మహిళా కమిషన్ గురించి మీరు ట్రెస్ చేస్తున్నారు. మహిళా కమిషన్‌కు ఈ ప్రశ్నకు రిలేషన్ లేదు. వేరే రూపంలో వస్తే చెబుతానన్నాను. మహిళలు మోసపోయిన వారు గురించి చెబుతానన్నాను. ప్రభుత్వం వారి గురించి ఏ కార్యక్రమాలు తీసుకుందో, ఎలా ఆర్థికంగా బలపరుస్తుందో అవన్నీ చెప్పడం జరిగింది. అలా మోసపోయిన వారి కుటుంబాలను ఆదుకోడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని చెప్పడం జరిగింది. తల్లిదండ్రుల్ని పోషించే విషయం కూడా వచ్చింది కాబట్టి, కేవలం పెన్షన్సు కాకుండా ఓల్డ్ ఏజ్ హోమ్సులో చేర్పించడం వంటివి చేస్తున్నాము. వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడానికి కూడా చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. ఈ రోజు మహిళా కమిషన్‌లో మెజారిటీ సభ్యులు రాజీనామా చేసిన సంగతి మీకందరకూ తెలుసు. ఏటుకూరులో నలుగురు లేరు. ఒకరు ఇక్కడ ఎమ్మెల్సీగా ఉన్నారు. ముగ్గురు రాజీనామా చేశారు. కోరం లేక పోవడం వల్ల ఆ మహిళా కమిషన్ తన విధుల్ని సక్రమంగా నిర్వహించలేకపోతోంది. తిరిగి దానిని పున

రుద్ధరించడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ కమిషను ఇటువంటి విషయాలలో మహిళలకు తప్పకుండా సహకరిస్తుంది.

**నల్సార్ విశ్వవిద్యాలయం**

ప్రశ్న నెం. 52 (837)

శ్రీ రెడ్డి గారి వెంకట రామరెడ్డి, శ్రీ రుద్రరాజు పద్మరాజు

న్యాయ మరియు కోర్టులు, సాంకేతిక విద్యాశాఖామాత్యులు దయచేసి ఈ క్రింది వాటిని గురించి తెలియజేయవలసింది :

అ. హైదరాబాదు, షామీర్‌పేటలోని నల్సార్ విశ్వవిద్యాలయమునకు మౌలిక సదుపాయములు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కలుగజేయబడినవి అనునది నిజమేనా?

ఆ. సదరు విశ్వ విద్యాలయముపై ప్రభుత్వమునకు ఏదైనా నియంత్రణ ఉన్నదా; లేనిచో దానికి గల కారణం ఏమిటి; మరియు

ఇ. సదరు విశ్వవిద్యాలయములో స్థానిక అభ్యర్థులతో సహా తీసుకొనబడు విద్యార్థుల యొక్క వివరములు మరియు అక్కడ రిజర్వేషను విధానమును సముచితంగా పాటించినారా?

న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య మరియు పారిశ్రామిక శిక్షణ సంస్థల శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి) :

అ. అవునండి. షామీర్‌పేటలోని నల్సార్ విశ్వవిద్యాలయ ఆవరణలో మౌలిక సదుపాయముల అభివృద్ధి కొరకు మూలధన వ్యయములోని కొంత భాగమును రాష్ట్ర ప్రభుత్వం నల్సారుకు గ్రాంటు రూపంలో ఇచ్చింది. వ్యయం యొక్క మిగిలిన భాగమును విశ్వవిద్యాలయముచే సమర్పించబడిన ప్రతిపాదనల ఆధారంగా విశ్వ విద్యాలయ గ్రాంట్ల కమిషనుచే ఏర్పాటు చేయబడిన మూల ధన గ్రాంటు నుండి వ్యయము చేయవలెను.

బి. లేదండి. నల్సార్ విశ్వవిద్యాలయ చట్టము యొక్క నిబంధనలు ఏ విధమైనటువంటి ప్రత్యేక మైన పరిపాలనా నియంత్రణను కల్పించడం లేదు. అయినప్పటికీ, ప్రభుత్వము యొక్క నామ నిర్దేశితులు విశ్వ విద్యాలయ నియామకములలో సభ్యులుగా ఉన్నారు. ప్రధాన కార్యదర్శి, ఆర్థిక మరియు ప్రణాళిక (ఆర్థిక విభాగము) శాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి సాధారణ మండలి సభ్యులుగా ఉన్నారు. ఆర్థిక మరియు ప్రణాళిక (ఆర్థిక విభాగం) శాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి మరియు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శులు ముఖ్య కార్యనిర్వహణ ప్రాధికారమైన కార్య నిర్వహణ మండలి సభ్యులుగాను, ఆర్థిక మరియు ప్రణాళిక (ఆర్థిక విభాగం) శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్థిక కమిటీపై కార్యనిర్వాహక కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తారు. ఆ విధంగా ప్రభుత్వానికి సంబంధించిన ప్రతినిధులు విశ్వవిద్యాలయ ప్రాధికారములలో విశ్వ విద్యాలయ పరిపాలనా వ్యవహారములను సక్రమముగా నిర్వహించుట కొరకు పాలు పంచుకొనుచున్నారు.

సి. అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ కార్యక్రమముల యొక్క ప్రవేశములలో విశ్వవిద్యాలయము ఈ క్రింది రిజర్వేషన్లు కలిగి యుండును.

అనుసూచిత కులములు : 15%

అనుసూచిత జనజాతులు: 7 1/2 %

అంగవైకల్యము గల వ్యక్తులు: 3%

అఖిల భారత స్థాయిలో జరుపు ప్రవేశ పరీక్ష ఆధారముగా ప్రవేశములు కల్పించుచున్నందున దేశములోని అన్ని రాష్ట్రాల విద్యార్థులకు ప్రతిభ ఆధారముగా ప్రవేశము కల్పించబడును.

స్థానిక అభ్యర్థులను మరియు చేర్చుకొన్న మొత్తము అభ్యర్థుల వివరములను తెలుపు పట్టిక అనగా ఆంధ్రప్రదేశ్ నుండి 5 సంవత్సరముల బిఏ ఎల్ఎల్బి (ఆనర్స్) డిగ్రీ కార్యక్రమము కొరకు –

| సంవత్సరము | చేర్చుకొను సామర్థ్యం మరియు చేరిన అభ్యర్థుల మొత్తం | ఆంధ్రప్రదేశ్ నుండి చేరిన అభ్యర్థులు |
|---|---|---|
| 2007-08 | 80 | 7 |
| 2006-07 | 80 | 5 |
| 2005-06 | 80 | 4 |
| 2004-05 | 80 | 7 |
| 2003-04 | 80 | 9 |
| 2002-03 | 60 | 11 |
| 2001-02 | 60 | 6 |
| 2000-01 | 60 | 14 |
| 1999-2000 | 50 | 16 |
| 1998-1999 | 36* | 25 |

- 1998లో ప్రవేశములు 1998, నవంబరులో చేయబడినవి మరియు ప్రవేశము కొరకు యాభై మంది (50) అభ్యర్థులను తీసుకొనుటకు సమర్థత వుండగా అర్హతను కలిగియున్న 36 మంది అభ్యర్థులకు మాత్రమే ప్రవేశము ఇవ్వడం జరిగింది.

శ్రీ రెడ్డి గారి వెంకట రామరెడ్డి : అధ్యక్షా, రిజర్వేషను పాలసీ లోకలైజేషను పాలసీ. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం ఫస్టు టైము కాదు. నేను ఆ యూనివర్సిటీలో ఉన్నపుడు సెంటర్ ఆఫ్ ఎక్స్ప్లోషన్, జియోఫిజిక్స్ కేంద్ర ప్రభుత్వ నిధులతో నడపబడే డిపార్టుమెంటుకు 50 శాతం ఉస్మానియా యూనివర్సిటీ జ్యూరిస్డిక్షన్ విద్యార్థులకు, 50 శాతం ఆల్ ఇండియా లెవెల్లో విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. అదే పాలసీ యాక్ట్ 34 ద్వారా ఎమెండ్ చేయబడింది. దాని యాక్టు ఎమెండు చేయడం ద్వారా ఏమైనా వీలుందా?

రెండవది, ఈ లోకలైజేషన్ రిజర్వేషను పాలసీ ఆంధ్రప్రదేశ్లో లేదు. బీహార్, మధ్యప్రదేశ్ లలో ఉన్నదని మాకు సమాచారం ఉంది. అది వాస్తవమా? మూడవది, ఈ నల్సర్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుంచి డైరెక్టర్సు, అనగా ఇక్కడ వైస్ ఛాన్సలర్స్ అంటారు, వారు ఎవరినైనా నియమించబడ్డారా? నాల్గవది, 80 సీట్సులో 20 సీట్సు ఎన్ఆర్ఐ లకు ఉందని వింటు

న్నాము నాకున్న సమాచారం ప్రకారం. ఈ 20 సీట్లును తీసివేసేలా యాక్టు ఎమెండు చేయడానికి వీలుందా?

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, మన రాష్ట్రంలోని ఈ నల్సార్ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కోసం ఖర్చు పెట్టడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా ఖర్చు చేస్తూనే ఉంది. మరి ఇన్ని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నపుడు ఆల్ ఇండియా స్థాయిలో ఎగ్జాము పెట్టినపుడు కనీసం 10 శాతం అయినా స్థానికులకు ఇచ్చినట్లయితే గౌరవంగా ఉంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా నా సహచరులు చెప్పినట్లు, ఈ రాష్ట్రం నుంచి ఎవరైనా ఆ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా వెళ్లారా? అలాగే, అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్‌ను మన గ్రిప్‌లో ఎందుకు పెట్టుకోలేకపోతున్నాము? ఇదే లెజిస్లేచర్ యాక్టు చేసినపుడు మరి ఎమెండు చేసుకోడానికి కూడా మనకు అవకాశాలున్నాయి.

ఉ. 10.20

స్థానికులకు అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంగారెడ్డి : అధ్యక్షా, నేషనల్ అకాడెమి ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రిసెర్చ్ యూనివర్శిటి ఒక ప్రతిష్టాత్మకమైన యూనివర్శిటీ. మీరు కూడా బీహార్ వెళ్లి చూసి వచ్చారు. : అధ్యక్షా, మిగతా లా కాలేజీల మాదిరిగా కాకుండా , నల్సార్ యూనివర్శిటీ ఏర్పాటుకి ఒక ప్రత్యేకమైన విశిష్టత ఉంది. Legal studies and Research University అని ఆ పేరు లోనే ప్రత్యేకత ఉంది. ఇతర లా కాలేజీల్లో రిసెర్చ్ జరగడం లేదు. ఇది నోబుల్ ప్రొఫెషన్. రిసెర్చ్‌తోబాటు, మంచి న్యాయ నిపుణులను తయారు చేసి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగానూ, ప్రపంచీకరణవల్ల ఏర్పడే పరిస్థితులను అధిగమించడానికి, మంచి న్యాయనిపుణులను తయారుచేయాలన్న ఉద్దేశ్యంతోనే ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి నియమ నిబంధనలు ఉన్నాయి. మన రాష్ట్రంలో ఒక యాక్ట్ పెట్టుకొన్నాము. National Academy అందులో పొందుపరచబడ్డాయి. అందులో ఎస్.సి. ఎస్.టి. జనరల్ కోటా ప్రకారం ఏ విధంగా రిజర్వేషన్ ఇవ్వాలా అన్న అంశాన్ని దీంట్లో పెట్టుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు దీన్ని అమెండ్ చేసే ప్రయత్నం చేస్తారా అని అడిగారు. అమెండ్‌మెంట్ చేయాల్సిన అవసరం ఉండదు. గౌరవ సభ్యులు సూచనలు చేశారు. వాటిని పరిశీలన చేయడం జరుగుతుందని సవినయంగా మనవి చేసుకొంటున్నాను. ఆబ్జక్టివ్స్ అన్ని మనందరికి తెలుసు. లీగల్ ఎడ్యుకేషన్ excellence ఇవన్నీ చేయడం జరుగుతోంది. భారతదేశంలో ఉన్న అన్ని యూనివర్శిటీలకు ఇక్కడ ప్రవేశాలు ఉన్నాయి. అందులో మెరిట్ ని ముఖ్యంగా తీసుకొంటారు. అడ్మిషన్స్ మెరిట్‌ని బట్టే జరుగుతాయి. 1998 వ సంవత్సరంలో ఇక్కడ విశ్వ విద్యాలయం ఉందని భారతదేంలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అప్పుడు మన రాష్ట్రంలో కోటా ఎక్కువగా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు భారతదేశంలోని అందరూ పరీక్షల్లో పాల్గొంటున్నారు. కర్నాటకలో కూడా లీగల్ యూనివర్శిటి పెట్టిన తరువాతే మన రాష్ట్రంలో పెట్టాము. భారతదేశంలో ఉన్న యూనివర్శిటీల ప్రాతిపదికపైనే అడ్మిషన్స్ అన్ని జరుగుతున్నాయి. వైస్ ఛాన్సిలర్స్‌కి సంబంధించిన విషయాలుచెప్పారు. Chief Justice of High Court దీనికి వైస్ ఛాన్సిలర్స్, దీనికి కౌన్సిల్ ఉంది. దీంట్లో ముఖ్యంగా చీఫ్ జస్టిస్, తరువాత జనరల్ కౌన్సిల్ 26 మంది ఉంటారు. Executive Council లో పది మంది ఉంటారు. ఫైనాన్స్ కమిటిలో ఐదుగురు ఉంటారు. దీంట్లో మన రాష్ట్రానికి సంబంధించి, జనరల్ కౌన్సిల్‌లో సి.ఎస్., ప్రిన్సిపాల్

సెక్రెటరీ, ఫైనాన్స్ వింగ్, సెక్రెటరీ టు గవర్నమెంట్ లా డిపార్ట్‌మెంట్, ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్‌లో వారే ఉంటారు. ఫైనాన్స్ వారు కూడా ఉంటారు. ఇదే కాకుండా జడ్జీలు, రిటైర్డ్ జడ్జీలు, సుప్రీం కోర్టు జడ్జీలు కూడా ఉంటారు. వారు నిర్ణయం తీసుకొని వైస్ ఛాన్సిలర్‌ని అప్పాయింట్ చేస్తారు. ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్టమొదటగా పెట్టినప్పుడు ఆంధ్రా అతణ్ణి పెట్టడం జరిగింది. తరువాత కౌన్సిల్ వారు నిర్ణయించిన ప్రకారమే వైస్ ఛాన్సిలర్స్ నియామకం జరుగుతుంది. దీంట్లో అమెండ్‌మెంట్ తీసుకురావడానికి వీల్లేదు. జనరల్ పాలసీని దృష్టిలో పెట్టకొని, ఇది తీసుకోవడం జరుగుతోంది. దీనిని అమెండ్ మెంట్ చేయడం అంత మంచిది కాదు. నల్సార్ యూనివర్శిటీ ప్రిస్టేజియస్ యూనివర్శిటి. ఈ విధంగా 13 యూనివర్శిటీలు దేశంలో ఉన్నాయి. ఎక్కడా లేనట్లు మనం ఎస్.సి. ఎస్.టి.లకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరుగుతోంది. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ వారు కూడా డబ్బు ఇవ్వడం జరుగుతోంది. ఎస్.సి. ఎస్.టి.లకు సంబంధించిన విషయాల్లో మార్పులు తేవాలని గౌరవ సభ్యులు అడిగారు. అది యాక్టులో పొందుపరచాలి కాబట్టే ఆ ఆలోచన పరిగణలోకి తీసుకొని పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ బి. కమలాకర్‌రావు: అధ్యక్షా, మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చాము. మన ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులు ఈ యూనివర్శిటీకి చాలా తక్కువగా వెళుతున్నారు. మనకు కనీసం 50 శాతమైనా రావాల్సింది రావడం లేదు. ఎలిజిబిలిటి క్రైటేరియా కటాఫ్ మార్కు 50%, 60% అంటున్నారు. దానిని తక్కువ చేస్తే, 40% వారు కూడా ఎంట్రెన్స్ ఎగ్జాంలో వచ్చే అవకాశం ఉంటుంది. నేను ఐ.ఐ.టి. ఎగ్జామ్ వ్రాసినప్పుడు కూడా 60% ఉండేది. నేను తెలుగుమీడియంలో చదివినా కూడా, ఢిల్లీ ఐ.ఐ. టి.లో సీటు సంపాదించాను. కనీసం 45% పెడితే, చాలా మందికి ఎలిజిబిలిటీ వచ్చి సీట్స్ సంపాదించుకొనే అవకాశం ఉంటుంది. మనం మూడు నల్సార్ క్యాంపస్‌లు కొత్తవి పెట్టమని అడుగు తున్నాము. గవర్నమెంట్ అనౌన్స్ చేసింది. వీటి ఆవశ్యకత ఎక్కువగా ఉంది. మంత్రి గారు అమెండ్ మెంట్ వీల్లేదని జడ్జిమెంట్ ఇచ్చి, తరువాత అది మంచిది కాదని చెప్పారు. మనం కాన్‌స్టిట్యూషన్‌నే అమెండ్‌మెంట్ చేస్తున్నాం. అవసరమున్న వాటికి దేనికైనా అమెండ్‌మెంట్ చేస్తాము.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో, సీట్స్ ఇచ్చారు అని అన్నారు. సీట్స్ ఇవ్వడం కాదు. అవి వారి ప్రతిభతో వచ్చాయి. లోకల్‌గా రిజర్వేషన్ లేదు. వారు సీట్స్ తీసుకొచ్చుకున్నారు. దానికి పరిష్కారం, ఇప్పుడు అమెండ్‌మెంట్ తీసుకురాలేమంటున్నారు. ఇంకో పరిష్కారం ఏమంటే, నల్సార్ యూనివర్శిటి వారి ఎంట్రెన్స్ ఎగ్జామ్‌కి, మన రాష్ట్ర ప్రభుత్వం, మన స్థానిక విద్యార్థులను ప్రిపేర్ చేస్తే వారికి ఖచ్చితంగా సీట్స్ వస్తాయి. ఆ టెస్ట్‌కి ప్రిపేరయ్యే విద్యార్థులకు నేను శిక్షణ ఇచ్చాను. కాబట్టి చెపుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో శిక్షణ సంస్థలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల నిమిత్తం ప్రత్యేక ప్రిపరేటరీ కోచింగ్ ఇవ్వడానికి కృషి చేయాలి. ఐ.ఏ.ఎస్‌కి ఎంపిక కాబడ్డ వారిలో 13 మంది తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారు ఉంటే, మన రాష్ట్రం నుండి ఐదుగురు ఉన్నారు. ముస్సొరిలో ఉన్న నేషనల్ అకాడెమి ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌ని చూసే చెపుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం నల్సార్ యూనివర్సిటీకి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో సహాయం చేసిందని చెప్పారు. గత ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ యూనివర్శిటి కోసం ఎంత ఖర్చు చేసింది? చట్ట ప్రకారం జనరల్ అజమాయిషీ లేదని అన్నారు.

అటువంటి అధికారాలు కల్పించడానికి ఏమి చేస్తారు. అక్కడ జరుగుతున్న అవకతవకలను పరిశీలించడానికి యంత్రాంగం ఏదైనా ఉందా. మన ప్రభుత్వ పరంగా మీ దృష్టికి ఏమైనా తీసుకు వచ్చారా?

ఉ.10.30

శ్రీ జి. వెంకట రామి రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాలలో రిజర్వేషన్ లోకల్‌ది ఉన్నప్పుడు మన రాష్ట్రంలో అమలు పరచడానికి ఇబ్బంది ఏమిటి? రిజర్వేషన్స్ అన్ని చోట్లా అవలంబిస్తున్నారు. ఎమ్‌పిలు అవలంబిస్తున్నారు. మన దగ్గర దాని గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా.

MR.CHAIRMAN: There are two points to be cleared.1) Any concession can be given to the State students to appear for the examination. Selection of merit is alright. 2) Can there be any concession to the local candidates to appear for the examination? Can the Vice Chancellor be appointed for the last 10 years no body was there.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి : అధ్యక్షా, మీరు కూడా లా గ్రాడ్యుయేటే. వైస్ ఛాన్సలర్నును అపాయింట్ చేసేదానికి ముందే నేను చెప్పాను. ఛాన్సలర్ ల జనరల్ కౌన్సిల్, ఎగ్జిక్యూటివ్ పార్టీ వారు కలసి వారు అపాయింట్ చేశారు. అన్ని కోణాలలో వారు ఆలోచించి, అర్హతలను బట్టి చేస్తారు కాబట్టి, ప్రభుత్వానికి దానితో సంబంధం లేని వ్యవహారం . మీకు తెలుసు అది ఎటానమస్ బాడీ యూనివర్శిటీ. కాబట్టి వారు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తర్వాత గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారు కూడా అడిగారు. పల్సర్ యూనివర్శిటీలో అడ్మిషన్సు ఇచ్చేందుకు ప్రత్యేక శిక్షణ ఏమైనా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? ప్రత్యేక శిక్షణ కాదు కొన్ని చోట్ల ప్రైవేటు కూడా ఇచ్చి, మొత్తం భారత దేశంలో ఉన్న వారందరికీ దీనిలో అడ్మిషన్సుకు అర్హత కలిగి వున్నారు కాబట్టి, వారు బాగా తర్ఫీదు అయి, అడ్మిషన్‌లో మెరిట్ వచ్చేట్లు వారు ప్రయత్నం చేసుకుంటే అభ్యంతరం లేదు. తర్వాత గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారు అడిగారు, ఎంత డబ్బు మనం ఇన్‌ఫ్రాక్‌స్టక్చరుకు ఇవ్వగలిగామని. మొదటి నుంచీ కూడా దగ్గర దగ్గర రూ. 36 కోట్ల 26 లక్షల 57 వేల 850 లు ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌ఫ్రాక్‌స్టక్చర్ కోసం మూలదనం ఇవ్వడం జరిగింది. ఇది కాకుండా, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా రూ. 3 కోట్ల 64 లక్షలు ఇచ్చారు. ఇప్పుడు లెవెంత్ ప్లాన్‌లో కూడా రూ. 57 లక్షల 65 వేలు ఇవ్వడం జరిగింది. బీహారులో, మిగిలిన చోట్ల రిజర్వేషన్సు అన్నారు. నేను బీహారులో ఆ కాలేజీకి రాలేదు. ఎందుకంటే ఢిల్లీలో అర్జెంటుగా మీటింగ్ అటెండు కావలసి వుండటంతో నేను అక్కడకు రాలేకపోయాను. మీరు చూశారు. మీ దగ్గర అక్కడ ఇచ్చిన రిపోర్టు నేను చూసిన తర్వాత, పరిశీలన చేసి వారు ఏ విధంగా చేశారో దానిని ఆలోచన చేయడం జరుగుతుంది.

మిష్టర్ ఛైర్మన్ : అక్కడ లోకల్ వారికి 40 శాతం వస్తే చాలని, ఫర్ అదర్ స్టేట్స్ 50 శాతం పెట్టారని వారు ఛెప్పారు. కారణం మీరు అక్కడ లేరు. The matter was given to the Committee. Can you examine it. I can proceed next.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి: పరిశీలన చేయడం జరుగుతుంది.

**పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ గ్రూపు**

ప్రశ్న నెంబర్. 53 (916)

సర్వశ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, బి. మోహన్ రెడ్డి,

గౌరవనీయులైన న్యాయ స్థానాలు, సాంకేతిక విద్య, ఐటిఐ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రిందిసమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో సాంకేతిక విద్యను అభివృద్ధిపరచడానికి ఏదేని కృషి జరుగుతున్నదా?

ఆ) పాలిటెక్నిక్ కళాశాలల్లో గిరిజన విద్యార్థుల కోసం మైనింగ్ గ్రూపు సెక్షను ఏర్పాటు చేస్తూ, కొంత మంది బోధనా సిబ్బందిని నియిమించిన విషయం వాస్తవమేనా?

ఇ) పాలిటెక్నిక్ కళాశాలల్లో పూర్తి స్థాయిలో సిబ్బందిని ఎప్పటిలోగా నియమించడం జరుగుతుంది?

ఈ) ఈ విషయంలో ప్రభుత్వం వద్ద ఏదేని నిర్దిష్ట ప్రణాళిక / పథకం ఉందా?

న్యాయ స్థానాలు సాంకేతిక విద్య, ఐటిఐ శాఖా మంత్రి గారు ( శ్రీ ఆర్. చెంగారెడ్డి

అ) అవునండీ.

ఆ) గిరిజన విద్యార్థులతో సహా అన్ని కేటగిరీల విద్యార్థులకు 4 ప్రభుత్వ టెక్నికల్, పాలిటెక్నిక్స్‌లోనూ, ఒక ప్రైవేటు పాలిటెక్నిక్‌లోనూ డిప్లమా ఇన్ మైనింగ్ ఇంజినీరింగ్ కోర్సును బోధించడం జరుగు తుంది. బోధనా సిబ్బందిని కూడా నియమించడం అయింది.

ఇ) 2008-09 కాలంలో ఖాళీ పదవులను భర్తీ చేయడం జరుగుతుంది.

ఈ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో 407 లెక్చరర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఇదివరకే అనుమతిని ఇచ్చింది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, మొన్న నర్సీపట్నం పాలిటెక్నిక్ కాలేజీకి నేను నెలరోజుల క్రితం పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ రెండు సంవత్సరాల క్రితం 40 నుంచి 60 మంది దాకా ఈ మైనింగ్ గ్రూపు కోసం స్ట్రెంత పెంచారు. అదే విధంగా సెంటర్ ఆఫ్ ఎక్స్‌పెన్సిస్ కింద కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 3 కోట్లు బిల్డింగ్ నిర్మాణానికి వాటికి కూడా గ్రాంట్సు వచ్చాయని వారు చెప్పారు. కాని విద్యార్థులకు పరిపూర్ణమైన ఈ సాంకేతిక జ్ఞానం ఇవ్వడానికి సంబంధించిన బోధకులు, లెక్చరర్సు అక్కడ లేరు. అక్కడ ఈ మైనింగు గ్రూపు తీసుకుంటే 6 పోస్టులు శాంక్షన్డ్ పోస్టులు ఉన్నాయి. కానీ ఇద్దరే అక్కడ నియమించబడ్డారు. అదే మెకానికల్ ఇంజినీర్సును తీసుకుంటే, 9 పోస్టులు శాంక్షన్డు ఉన్నాయి. కాని ముగ్గురే పని చేస్తున్నారు. అలాగే, ఇసిఎ తీసు కుంటే 7 శాంక్షన్డు పోస్టులున్నాయి. కాని నలుగురే పని చేస్తున్నారు. మొత్తం టోటల్ పాలిటెక్నిక్ కాలే జీల స్వరూపం పోస్టులు తీసుకుంటే 22 పోస్టులకు గాను 9 మంది మాత్రమే పని చేస్తున్నారు. అది బాగా వెనుకబడిన ప్రాంతం . గిరిజన విద్యార్థులు చాలా మంది విద్యనభ్యసించడానికి అక్కడికి వచ్చి వున్నారు. మా కోరిక ఏమిటంటే అక్కడ పోస్టులు నింపి, ఈ ప్రభుత్వం ఇస్తున్న పూర్తి గ్రాంట్సును వినియోగం లోకి తీసుకు వచ్చి అక్కడి విద్యార్థులకు అన్ని రంగాలలో కూడా తర్ఫీదు ఇచ్చి భవిష్య త్తులో వారు బయటకు వెళ్లిన తర్వాత, వారు ఈ ప్రాక్టికల్ నాలెడ్జి ద్వారా, మంచి ఆపర్చ్యూనిటీస్ పొందడానికి అవకాశం ఉంటుంది. కానీ ఈ పాలిటెక్నిక్ కాలేజీలో అది కొరవడింది. ఈ ఒక్క పాలిటెక్నిక్ కాలేజీనే కాదు, మొత్తం ఓవరాల్‌గా స్టేట్‌ను తీసుకుంటే, మంత్రి గారు చెప్పినట్లుగా 407

పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. చేస్తాం అంటున్నారు. కాని, ఎప్పుడు చేస్తారన్నది స్పష్టంగా చెప్పవలసిందిగా హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను. అంతేగాకుండా, మెయిన్టినెన్సు ఛార్జీలను కూడా, అంటే ఈ పాలిటెక్నిక్సుకు వాటికి ల్యాబ్స్‌తో ఎక్కువగా పని వుంటుది సార్. కాబట్టి మెయిన్టెనెన్సు చార్జీలు చెల్లించక పోతే, ప్రాక్టికల్సు చేయడం కష్టమండీ. వారికి థియరీ నాలెడ్జి వుంటుంది తప్ప ప్రాక్టికల్ నాలెడ్జి వుండదు. దానివల్ల ప్రైయివేటి కాలేజీలకు బాగా అవకాశాలు వస్తున్నాయి. మన ప్రభుత్వ పాలిటెక్నిక్స్‌లో చదివే వారికి అవకాశాలు తగ్గిపోతున్నాయి. కాబట్టి దీని మీద సరైన నిర్ణయాలు తీసుకుని, లైబ్రరీ, ల్యాబ్ మెయిన్టెనెన్సు చార్జీలను కూడా పెంచి సాంకేతిక విద్యను పటిష్టపరచవలసిందిగా మీ ద్వారా వారిని కోరుకుంటున్నానండీ.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం: అధ్యక్షా, పాలిటెక్నిక్ కాలేజీలలో ఈవినింగ్ షిఫ్టు పెడతామని అన్నారు. ఆ ఈవినింగ్ షిఫ్టులో పెట్టే కాలేజీలన్నింటిలో ప్రభుత్వ కాలేజీలలో స్థలమూ, భవనాలూ, సదుపాయాలూ ఇచ్చి, యాజమాన్యం ప్రైయివేటు వారు వుండేట్లుగా చేస్తారన్న ఒక వార్త వచ్చింది. ఆ రకంగా ప్రభుత్వ కాలేజీలలో ప్రైయివేటు కాలేజీలను నడిపేటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉందాని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన రెడ్డి : అధ్యక్షా, ఈ పాలిటెక్నిక్ కాలేజీలు అన్నది చాలా ఇంపార్టెంట్ రోల్ వహిస్తున్నాయి. పని నేర్చుకోవడం , ప్రభుత్వంలో ఉద్యోగం దొరకపోయినా సరే బైట తను నేర్చుకున్న విద్యతో , తను నేర్చుకున్న జ్ఞానంతో ఉపాధి కల్పించుకుని బ్రతికేందుకు అవకాశం వుంటుందనే ఉద్దే శ్యంతోనే ఈ పాలిటెక్నిక్ కాలేజీలు ప్రారంభించబడినాయి. అయితే, ప్రతి పాలిటెక్నిక్ కాలేజీలోనూ లెక్చరర్సు పోస్టలు ఖాళీలున్నాయి. 407 పోస్టులు ఖాళీలున్నాయి అన్నారు. ఇందులో గత మాసంలో రిటైర్ అయిన లెక్చరెర్సు పోస్టుల సంఖ్య కూడా కలిపారా లేదా? మేం కాలేజీలకు పోయినప్పుడు అక్కడ లెక్చరర్సు నలుగురమే ఉన్నాం, ఐదుగురం ఉన్నామని చెబుతున్నారు. ఎందుకు ఈ సెక్షన్ ఆపరేట్ కావడం లేదని అడిగితే ఆ సబ్జెక్టు లెక్చరర్ రిటైర్ అయి చాలా రోజులు అయింది అంటు న్నారు. అక్కడ మిషెనరీ అంతా తుప్పుపట్టి పోతున్నది. మాతో ఎవరైనా వస్తే అక్కడి పరిస్థితులను చూపిస్తాం అధ్యక్షా.

ప్రాక్టి కల్సు లేకుండా, ఎక్కడికక్కడ పాలిటెక్నిక్ సెక్షన్సు ఆగిపోయి, వరకు నామినల్‌గా అనే పద్ధతి వస్తున్నది. అక్కడ ఖాళీలుగా విన్న లెక్చరర్సు పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతించవల సిందిగా కోరుతున్నారు. అడిగిన కొన్ని చోట్ల అనుమతించడం లేదు, అనుమతించిన చోట్ల అక్కడ పోస్టులు భర్తీ కావడం లేదు. అలాగే ఆ కాలేజీలలో స్వీపర్సు, అటెండర్సు పోస్టుల సంఖ్య తక్కువగా ఉంది. మెయిన్టెనెన్సు సరిగా వుండటం లేదు. కాబట్టి ఆ పోస్టులను కూడా భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చేస్తే ఆ పాలిటెక్నిక్ కాలేజీల ద్వారా విద్య నేర్చుకుని స్వయంగా ఉద్యోగం చేసుకుని జీవించే అవకాశం, కుటుంబాలు నడుపుకునే అవకాశం ఉంటుంది అధ్యక్షా. అందరికీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించలేదు కాబట్టి ఈ పాలిటెక్నిక్ కాలేజీల ద్వారా విద్య నేర్పించి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI M.MANIK RAO: Especially mana Andhra Lo, from Tandur up to Gulbargah District that is called Deccan Plant, where 28 cement factories have come in the shorttime, and Tandur has got 3 cement factories. I requested the

Minister, because Tandur is a backward area, the mining subject of technical college can be opened, because there is benefit not only to Andhra and Karnataka but growing of the deposits of mines and minerals that growth is coming up . We want highly technically people which is there in Bihar, in other States is there. Why can't our Government of Andhra Pradesh think seriously on mining subject which is more important ie., from Tandur to Gulbargah and 28 cement factories are there. But we don't have any mining technical people and this is the best way in backward area to think about this Government.

ప.10.40

బి.కమలాకర్ రావు : అధ్యక్షా, పాలటెక్నిక్‌లో క్రొత్త కోర్సుల ఆవశ్యకత చాలా ఉంది. క్రొత్త క్రొత్త అవకాశాలు వస్తున్నాయి, క్రొత్తక్రొత్త జాబ్ అవకాశాలు **వస్తున్నాయి**. దానికి తగిన సాంకేతిక విజ్ఞానం ఉన్న వ్యక్తులు దొరకడం లేదు గనుకనే చైనా నుండి కొరియా నుండి మన దేశానికి వస్తున్నారు. ఈ పాలటెక్నిక్‌లో లైక్ మైనింగ్‌లో ఉపయోగించినట్లు. Textile Engineering, Ceramic Engineering, దాంట్లో డిప్లమా కోర్సులు పెట్టినట్లయితే, మన ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించినంతవరకు ఎక్కడెక్కడ అవకాశమే Construction Engineering. Civil Engineering కాకుండా Construction technology different technology.

ఇలాంటి క్రొత్త కోర్సులను ప్రవేశపెడితే వారికి జాబ్ అవకాశాలు బాగా ఉంటాయి. దీనిని ప్రభుత్వం పరిశీలించి, తక్షణమే ఇంప్లిమెంట్ చేయాలి. రెండవది, పాలటెక్నిక్‌లో పబ్లిక్, ప్రయివేట్ పార్టిసిపేషన్‌లో ఇంజనీరింగ్ కాలేజీలకు మనము ఇచ్చాము. దీంట్లో, ప్రయివేట్, పబ్లిక్ పార్టిసిపేషన్‌లో క్రొత్త పాలటెక్నిక్‌లు తీసేస్తే జిల్లాలెవెల్లో చాలా అవకాశం ఉంటుంది. మూడవది, దివంగత మదన్‌మోహన్ గారు మొదటి మినిస్టర్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌గా ఉండి ఆ ఫీల్డ్‌లో చాలా పనిచేశాడు. హైగ్రీవాచార్యగారు దానిని ముందుకు తీసుకొనివచ్చిరు, తరువాత ఈ కాలంలో గౌరవమంత్రిగారు బి.చెంగారెడ్డిగారు క్రొత్తగా వచ్చారు వారు కూడా బాగా చేస్తున్నారు. కాని, ఆ కాలంలో మనకు ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌ఫ్రాస్ట్రక్టర్‌ను మనము సరిగా ఉపయోగించుకోవడం లేదు. Government and private people has to come together to start the courses in different districts wherever it is necessary.

MR. CHAIRMAN: Come to your supplementary.

SRI JUPUDI PRABHAKAR RAO: Regarding the new technology introduced to the society, being a scientist, I can tell that there are some lapses in the polytechnics. There are number of vacancies arising. పెరుగుతున్న గ్లోబలైజేషన్‌లో టెక్నాలజీ ద్వారా ఎక్కువ మంది బయటకు వెళ్లిపోవడం, లేకపోతే క్రొత్తక్రొత్త టెక్నాలజీస్ అడాప్ట్‌చేసుకొని, ఇప్పుడువస్తున్నటువంటి, బిల్డింగ్ యాక్టివిటీగాని, మైనింగ్‌గాని, సెరమిక్ గాని, మెటలాజికల్ ఇలాంటి వాటిల్లోకూడా. Being a scientist 18 years చేసిఉన్నాను కాబట్టి there are number of vacancies. Whether it is private or public partnership, why don't you try to increase the number of polytechnic colleges in the state?

MR. CHAIRMAN : Come to your supplementary, advice తరువాత ఇవ్వవచ్చు.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : ఏమిజరుగుతుందంటే, ఇక్కడున్నటువంటి పాలటెక్నిక్స్‌లో సరైనటువంటి స్టాఫ్ లేక విద్యార్థులందరు కూడా అరకొర నాలెడ్జితోటి పబ్లిక్‌సెక్టార్స్‌లోగాని,

ప్రయివేటులో ఉన్నటువంటి ఫ్యాక్టరీసులోకి రావడం జరుగుతుంది. There are number of vacancies arising గనుక ఇంక్రీజ్ చేయగలిగితే, whether it is public or private partnership college - why don't you try to increase the number of technical colleges and technical colleges? తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఏమైనా పాలటెక్నిక్ కాలే జేస్‌ని ఎక్కువ పెంచడానికి అవకాశం ఉదా? ఉన్నట్లయితే, మీరు ఎన్ని ఎక్కువ పెంచితే, అంత ఎక్కువ మంది దళితులు ఆ కాలేజీలలో చేరి, టెక్నికల్ కోర్సెస్ చదివే అవకాశం ఉంటుంది.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః అధ్యక్షా, ప్రశ్నేమో గౌరవసభ్యులు వేశారు. చాలా ఎలాబరేట్‌గా మొత్తం టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి చెప్పాలంటే, కనీసం రెండూమూడు గంటలు పడుతుంది. కాని క్లుప్తంగా చెప్పాలంటే, గౌరవసభ్యులు కొన్ని రైజ్‌చేశారు.

మిస్టర్ ఛైర్మన్ః తాండూరు.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః ఈ మైనింగ్ కోర్సులు నాలుగు గవర్నమెంట్ పాలటెక్నిక్ కాలేజీలలో పెట్టాము, ఒక ప్రయివేట్ కాలేజిలో పెట్టాము. గవర్నమెంట్ పాలటెక్నిక్, గూడూరు, గవర్నమెంట్ పాలటెక్నిక్, కొత్తగూడెం, గవర్నమెంట్ పాలటెక్నిక్, నర్సీపట్నం, గవర్నమెంట్ పాలటెక్నిక్,బెల్లంపల్లి, అవికాకుండా, లయోల పాలటెక్నిక్ ప్రయివేటు కాలేజి పులివెందులలో పెట్టడం జరిగింది. మైనింగ్ ఆ కాలేజస్‌లోనే కోర్సులు కూడా ఏర్పాటుచేసి, చెప్పడం జరుగుతావుంది. ఇంకా అవసరమైతే వాటిని కూడా చేయడానికి మేము ప్రయత్నం చేస్తాము. నర్సీపట్నంగురించి కూడా మిత్రులు చెప్పారు. ఇంకా మిత్రులు చెప్పారు అక్కడ శాంక్షన్ పోస్టులు 7 ఉన్నాయి. ఇప్పుడు వర్కింగ్ 3 ఉన్నారు. వేకెంట్ పోస్టులు 4 ఉన్నాయి. కాని పోస్టులన్నీ కూడా ఫిలప్‌చేయడానికి ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వాళ్లు 407 పోస్టులకు ఇప్పటికే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ కూడా తొందరలో పూర్తిచేయడం జరుగుతుంది. ఏప్రిల్‌లో ఈ కాంట్రాక్ట్ బేసిస్ పోస్టులు కూడా ఫిలప్‌చేయాలని. ఎందుకంటే, మొత్తం 488 లెక్చెరర్ పోస్టులు వేకెంట్ ఉన్నాయి. అందులో 160 పోస్టులు ఇంతకుముందే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వాళ్లు నోటిఫికేషన్ ఇచ్చారు. తరువాత 287 మందికి రిటర్న్ టెస్ట్ కూడా అయిపోయింది. మళ్లీ 120 పోస్టులు నోటిఫై చేశారు. మళ్లీ 287 అడిషనల్ పోస్టులు కూడా తీసుకోవడం జరిగింది. మొత్తం 407 పోస్టులు నోటిఫై చేయడం జరుగుతుంది. Process for the selection may take 4 to 5 monthsలో అయిపోతుంది. తరువాత అన్నీ చోట్ల వేకెన్సీస్ లేకుండా ఫిలప్ చేయడం జరుగుతుంది. మిగతా విషయాన్నీ మీకందరికీ తెలుసు.

ప్రధానమంత్రిగారు ప్రత్యేకంగా ఈ పాలటెక్నిక్కు, వీటిని గురించి వారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఎందుకంటే, మారుతున్న కాలాన్ని బట్టి ఎక్కువగా ఐ.టి.ఐలు, పాలటెక్నిక్‌లు పెట్టి, వారికి స్కిల్ డెవలప్‌మెంట్ చేసే దాని మీద వారికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, వారికి ప్లేస్‌మెంట్స్ కూడా చూపించాలనే ఉద్దేశంతో, ఒక ప్రత్యేకమైన కార్యక్రమం కూడా వారు రూపొందిస్తున్నారు. అవి వచ్చినప్పుడు number of polytechnic colleges కూడా పెట్టడం జరుగుతుంది. అప్పుడు పెట్టినప్పుడు క్రొత్త కోర్సులు కూడా ఇంట్రడ్యూస్ చేయడం జరుగుతుందిని ఈ సందర్భంలో గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మరోక గౌరవ సభ్యులు అడిగారు ఈ గవర్నమెంట్ పాలటెక్నిక్‌లలో ప్రయివేటు మేనేజ్‌మెంట్ వాళ్లను పర్మిట్ చేయడం జరుగుతుందా? అని అడిగారు. అటువంటి డెసిషన్ ఇంతవరకూ ఏమీ తీసుకోలేదు. అది ఏదైనా ఉంటే, పరిశీలన చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

Q.No. 54 (1111)

MR. CHAIRMAN: Question No. 54 is postponed at the request of the Member.

**జంటనగరాలలో ఆర్.టి.సి. బస్సులు**

ప్రశ్న నెం. 55 (1154)
సర్వశ్రీ దాడి వీరభద్రరావు, అనుముల రేవంత్ రెడ్డి, పల్లె రఘునాథరెడ్డి

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో ఏ.పి.యస్.ఆర్.టి.సి నడుపుతున్న బస్సుల సంఖ్య ఎంతః
ఆ) ప్రయివేటు కంపెనీల కోసం అద్దె ప్రాతిపదికపై నడుపుతున్న బస్సుల సంఖ్య ఎంతః
ఇ) ఎంఎంటిఎస్ ట్రెయిన్‌లకు లింక్ సర్వీసులుగా నడుపుతున్న బస్సుల సంఖ్య ఎంతః

ఈ) తగిన న్ని బస్సులు లేనందున ప్రయాణీకులు అసౌకర్యానికి గురవుతున్నారన్న విషయం వాస్తవమేనాః
ఉ) అయితే, ఈ విషయంలో చేపట్టాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**సమాధానం**

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ)

అ) హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి నడుపుతున్న బస్సుల సంఖ్య 2940.
ఆ) ప్రయివేటు కంపెనీలకు అద్దె ప్రాతిపదికపై 222 బస్సులను నడపడమవుతున్నది.
ఇ) ఎం.ఎం.టి.ఎస్ ట్రెయిన్‌లకు లింక్ సర్వీసులుగా 1750 బస్సులను నపడమవుతున్నది.
ఈ,ఉ) అవునండి. ఈ విషయంలో అవసరమైన చర్యలను చేపట్టడమవుతున్నది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్ చాలా విపరీతంగా పెరిగిపోయిన విషయం మీ దృష్టికి వచ్చింది. బస్సులు కూడా ప్రయివేటు బస్సులు, ప్రయివేటు కంపెనీలు ఏవైతే ఉన్నాయో, ఆ కంపెనీస్ లీజ్‌కి కొంత వెళ్లిపోతున్నాయనే భావన వుంది. వారు ఎఫర్ట్‌చేయగలిగే శక్తి ఉన్న కంపెనీస్‌కి, ఆర్.టి.సి బస్సులను ఇవ్వాల్సిన అవసరం లేదనేది ఒకటి ఉంది. అదేవిధంగా, రైల్వేస్ ఏవైతే ఉన్నాయో, రైల్వేస్ నుండి వివిధ ప్రాంతాలకు లింక్ సర్వీసెస్ లేవన్నది ఒక కంప్లైంట్ ఉంది. ఆ ట్రైన్ వచ్చిన టైంకి బస్సులు అన్ని ఏరియాలకు కనెక్టింగ్ బస్సులు ఉండాలి. అవి లేకపోవడంచేత, ట్రైన్స్‌కి వచ్చేటువంటి రష్ కూడా తగ్గిపోతుంది. ప్రయాణీకులు కూడా మొత్తం

బస్సుల మీద ఆధారపడి ట్రైన్స్‌కి వెళ్లడం మానివేయడం జరుగుతుంది. దానివల్ల కూడా ఒక ఇబ్బంది రావడం జరుగుతుంది.

అదేవిధంగా, గతములో హైదరాబాదు కోసం 1500 అద్దెబస్సులకొరకు టెండర్ పిలిచినట్లుగా అప్పుడు పేపర్లో చూడం జరిగింది. దానిని మీరేమైనా ప్రాసెస్ చేశారా? అదనముగా ఇప్పుడు చాలా ఇమీడియట్‌గా క్రొత్తబస్సులు వేయవలసిన నెసస్సిటీ ఇక్కడ ఉంది. హైదరాబాద్‌లో బస్సులన్నిటిలో కూడా రాత్రంతా వేలాడుతున్నారు. అందుచేత, దానిమీద అదనపు బస్సులు వేయడానికి మీరు ఏవిధమైన చర్యలు తీసుకుంటారు.

ము.10.50

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, ఇది అద్దె బస్సుల అంశానికి సంభందించినటువంటిది. ఈ సమ్మక్క, సారక్క జాతరల పేరుతోని జిల్లాల్లో గాని, హైదరాబాద్ సిటీకి సంభందించినటువంటి బస్సులను ఎన్నింటిని అక్కడికి పంపించారు రెండవది ఎట్లాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా పంపడం వల్ల ప్రయాణీకులకు ఇబ్బందులు వచ్చి, ఆక్సిడెంట్స్ అంటే చిన్న చిన్న వాహనాలను అనగా ఆటో రిక్షాలను ఆశ్రయించడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నటువంటి పరిస్థితులు ఉన్న మాట వాస్తవమేనా. అయితే ఆ సందర్భాలలో ప్రాణాలు పోగొట్టుకున్నటువంటి వారికి ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం ఉన్నదా లేదా అనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మా నల్లగొండ జిల్లాలోఈ సమ్మక్క సారక్కలకు సంబంధించినటువంటి జాతరకు బస్సులు పంపిస్తే జిల్లాల్లో బస్సులు లేక ఆటో రిక్షాల్లో ప్రయాణం చేయటం వల్ల ఒకే కుటుంబంలో తొమ్మిది మంది అక్కడిక్కడే మరణించడం జరిగింది, ఇంకా నలుగురు నిమ్స్ హాస్పిటల్‌లో ఉన్నారు, వారు ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్నారు, మొత్తం పత్రికలలో కథనాలు ఏమిటంటే సమ్మక్క సారక్క జాతరకు బస్సులన్నీ పంపారు, నల్గొండ జిల్లాలో కూడ మరి ఇప్పుడు జాతర్లు ప్రారంభం అయ్యాయి, ఆ జాతర్లలో ఇట్లాంటి పరిస్థితి చాలా దారుణంగా వుంది, దయచేసి ఈ చనిపోయిన వారి విషయం ఏమిటి, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వారి విషయం మీద చర్యలు ఏమిటి. ఈ విషయాన్ని కూడా మంత్రిగారు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. రఘునందన్ రెడ్డి :- అధ్యక్షా, 75 వేల మంది ప్రయాణీకులు మాత్రమే ప్రయాణం చేసే యం.యం.టి. ఎస్ రైళ్లకు ఈ ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది, ఈ జంట నగరాలలో ఆర్.టి. సి బస్సుల్లో 33 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు వీటికి ప్రభుత్వం ఎంత పెట్టుబడి పెట్టింది, అదే వంద కోట్లు ఈ ఆర్.టి. సి బస్సుల్లో పెడితే అదనంగా వెయ్యి బస్సులొస్తాయి, 45 లక్షల మంది ప్రయాణం చేయొచ్చు, ఇండివిజువల్‌గా వెహికిల్స్ తగ్గుతాయి, దీనివల్ల ట్రాఫిక్, ప్రమాదం, పొల్యూషన్ తగ్గుతుంది, దీనిమీద ప్రభుత్వం ఎంత పెట్టుబడి పెడుతుందో చెప్పాలి. విమాన శాఖల్లో 33% నుంచి 4%కి తగ్గించారు, అదే విధంగా ఆర్. టి. సి లో కూడా డీజిల్ అమ్మకం రేట్లు కూడా 23% నుంచి తగ్గించి ఆర్.టి. సి కి సహాయం చేసే ఆలోచన ఈ ప్రభుత్వం ఏమైనా చేస్తుందా?

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు హైదరాబాదులో 2,940 బస్సులను నడుపుతున్నట్లు చెప్పడం జరిగింది , దీంట్లో సెట్విన్ బస్సులు ఏమైనా ఉన్నాయా, రెండవది సెట్విన్ బస్సుల సంఖ్య ఏమైనా పెంచే అవకాశం ఉందా. తర్వాత ఆర్ . టి . సి లో నడుస్తున్న బస్సులు ఈ

రోజు సిటీలో చూసినట్లయితే కొన్ని ఆర్.టి.సి బస్సులు సైకిళ్లు ఆర్.టి.సి బస్సులకంటే ముందు వెల్తున్న పరిస్థితి ఉంది. పన్నెండు లక్షల కిలో మీటర్లు పైన తిరిగిన బస్సులు చాలా ఉన్నాయి, కాబట్టి ఈ బస్సులను రిప్లేస్‌మెంట్ చేసి క్రొత్త బస్సులను తీసుకునే అవకాశం ఉందా, ఇంకా మూడవది చర్యలు తీసుకుంటున్నామన్నారు కాని, మేం స్పష్టంగా అడిగింది ఈ సౌరక్యాల కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారని అడిగాము, ప్రైవేట్‌గా 222 బస్సులను నడుపుతున్నామని చెప్పడం జరిగింది, సామాన్య ప్రయాణీకులకే ఇబ్బంది ఉన్నప్పుడు ప్రయివేట్ కంపెనీలకు బస్సులు నడుపాల్సిన అవసరం ఏముంది. సామాన్య ప్రజల కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి?

శ్రీ జి. వెంకటరమణారెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్‌లో పెరుగుతున్నటువంటి జనాభాని దృష్టిలో పెట్టుకుని ఆర్.టి. సి ఇప్పటికే నడుపుతున్నది కాని మరి ఢిల్లీ మాదిరిగా సి.యన్.జి చేయడం వల్ల కాలుష్యం లేనటువంటి పరిస్థితి ఉంటుంది కాబట్టి ఆర్.టి.సి ని ఏమైనా సి.యన్.జి.సి క్రింద కన్‌వర్ట్ చేసే అవకాశం ఉందా, తర్వాత ఈరోజు చాలామంది బస్సుల్లో ప్రయాణం చేయాలంటే కష్టంత ఇబ్బందులు ఉన్నటువంటి పరిస్థితులలో మరి ఎ.సి బస్సులను ఇంట్రడ్యూస్ చేస్తే హైదరాబాద్‌లో దిల్‌సుఖ్‌నగర్ నుంచి కూకట్‌పల్లి పోవాలంటే చాలా ఇబ్బంది ఉంటుంది కాబట్టి ఎ.సి బస్సులను ఇంట్రడ్యూస్ చేస్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.సుధాకర్‌రెడ్డి:- అధ్యక్షా, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి పక్షాన 2,940 బస్సులను నడుపుతున్నట్లు సమాచారం . కాని ఇన్ని బస్సులు నిర్వహించడం వల్ల రోడ్లో ట్రాఫిక్ జామ్ అవుతుంది, దానిని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిన్న బస్సులు వేసే ఆలోచన ఏమైనా ఉందా. రెండవది సెట్విన్ ద్వారా బస్సులు నిర్వహిస్తున్నప్పటికి కూడా సెట్విన్‌లో రెండు బస్సులు ఒకే పర్యాయం నడపడం వల్ల సెట్విన్‌లో ఎక్కువ ఆదాయం వస్తున్నట్లుగా, ఆర్.టి.సి కి నష్టం వస్తున్నట్లుగా సమాచారం వస్తోంది, అట్లా జరుగకుండా సక్రమంగా టైం ప్రకారం బస్సులు నడిపే చర్యలు ఏమైనా చేపడుతున్నారా, మూడవ ప్రశ్న ఛైర్మన్‌గారు ఎక్కువగా ఆర్.టి.సి బస్సుల్లో, రైల్వే స్టేషన్‌లలో మేము గమనిస్తున్న సమాచారం ప్రకారంగా రైళ్లు వచ్చినప్పుడు మాత్రం బస్సులుంటాయి, రైళ్లు లేనప్పుడు బస్సులు ఉంటాయి, పొంతన లేనటువంటి కార్యక్రమం ఉంటుంది, రైలు వచ్చినప్పుడు ఆయా ప్రాంతాలకు సక్రమంగా బస్సులు నిర్వహించే యంత్రాంగం ఏమైనా ప్రభుత్వం చేయగలుగుతుందా లేదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, మినిష్టర్:- గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావు గారు అన్నట్లు , కంపెనీస్‌కి 222 స్పెషల్ స్కీం బేసిస్ మీద మొదటి నుంచి నడుస్తోంది. ఇదేం కొత్తగా ఇచ్చినటువంటి పరిస్థితి కాదు . ఆ తర్వాత యం . యం . టీస్‌కి కనెక్టివ్ బస్ సర్వీసెస్ లేవు అన్నారు అది కరెక్ట్ కాదు, కావాలంటే ఫలక్‌నూమా, ఉప్పుగూడ, యాకత్‌పురా, డబిల్‌పురా,మలక్‌పేట, కాచిగూడ ఇట్లా నెంబర్ ఆఫ్ ఏరియాస్ నుంచి దగ్గర దగ్గర గూడా 2,940 బస్సుల్లో 1750 బస్సులు యం.యం.టి.సికి లింక్ సర్వీసెస్‌గా నడుస్తున్నాయి . అన్ని ఏరియాస్ నుంచి దగ్గర దగ్గరగా 25 సెంటర్స్ నుంచి ఈ బసెస్ యం.యం.టి. సికి కనెక్షన్‌గా నడుస్తున్నాయి . ఇకపోతే 1500 టెండర్లు పిలిచారు అన్నారు 1500 కాదు 400లకు పిలిచారు. హైకోర్టు స్టే వల్ల అవి ఆగిపోయినాయి, దాని ప్రాసెస్ ఇంకా మొదలు పెట్టినటువంటి పరిస్థితి ఇంకా రాలేదు . ఇకపోతే సీతారాములు గారు అడిగినారు ఈ సమ్మక్క, సారక్క జాతరకు ఎన్ని బస్సులు ఏర్పాటు చేశారు అని. 2,500 బస్సులు ఈ యొక్క జాతరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడే కాదు ప్రతి జాతరకు, ప్రతి పండగ సందర్భంలో కాని మనం

కొన్ని స్పెషల్ బసెస్ ఏర్పాటు చేయడం జరుగుతుంది, ఈ జాతర్ల కోసం స్పెషల్‌గా ఇన్ని వేల బస్సులు సెపరేట్‌గా పెట్టుకోవడం అన్నది కుదరదు. కాకపోతే జిల్లాలనుంచి ఎక్కడెక్కడైతే మనకి ప్రజలకి ఆ రోజుల్లో ఇబ్బంది లేకుండా ఉండేటటువంటి పరిస్థితులు చూసుకునే రెగ్యులర్ షెడ్యూల్స్ కాని రెగ్యులర్‌గా ప్రాసెస్ కాని సాధ్యమైనంతవరకు ఇబ్బందులు లేకుండా ఉండేటటువంటి పరిస్థితి చూసే జిల్లాల నుంచి కొన్ని సర్వీసెస్‌ని తెప్పించి ఈ జాతర్లకి పంపించడం జరుగుతుంది, జాతర్లు జరిగేటటువంటి మూడు రోజుల కోసమో, నాలుగు రోజుల కోసమో దానికి వేల సంఖ్యలో పెట్టుబడి పెట్టి పక్కన పెట్టుకోవడం సాధ్యపడేటటువంటి పరిస్థితి కాదు . బస్సులు జాతర్లకు పెడుతున్నా, ఆటోల్లోనో, జీపుల్లోనో లేక అద్దె బస్సుల్లోనో తిరుగుతున్నారు . నేను పర్సనల్‌గా చూశాను ఆర్‌టిసి బస్సులు ఉన్నా కూడా, ఆర్‌టిసి బస్సు ఎక్కకుండా మా ఊరు అబ్బాయి ఆటో కొనుక్కున్నాడు కదా అని చెప్పి ఆర్‌టిసి బస్సు ఏమో ఖాళీగా వెళ్తోంది మరి ఆటోలోనేమో పద్దెనిమిది మంది , ఇరవై మంది వెళ్తున్నారు. ఎందుకంటే నేను ఒక రూట్‌లో వెళ్తున్నాను, నా ముందు వెళ్లేటటువంటి బస్సులో ఇద్దకు పాసింజర్స్ మాత్రమే ఉన్నారు, దాని వెనక రెండు నిమిషాల గ్యాప్‌తో ఒక ఆటో వస్తుంది, అప్పుడు నేను ఆపి అడిగాను, ఏంటయ్యా పరిస్థితి ఇంతకు ముందు రెండు నిమిషాల క్రితం బస్సు ఖాళీగా చూశాను మరి ఇంతమంది ఎక్కవలసిన అవసరం ఏముంది . మా ఊరి అబ్బాయి ఆటో కొనుక్కున్నాడు అందుకని ఎక్కాము అని చెప్పారు, అది ప్రజలలో కూడా మార్పు రావాల్సిన అవసరం ఉంది .

ఉ.11.00

శ్రీ చేరుపల్లి. సీతారాములు : బస్సులు సకాలంలో వుంటే, మీరు చెప్పినదాంట్లో కొంత వాస్తవం వున్నప్పటికి, బుస్సులు సకాలంలో రాకపోతే, నిలబడి ఎదురుచూసే కాలం కాదు ఇది స్పీడు యుగం కాబట్టి ఆ టైంకు ఏది అందుబాటులో వుంటే అందులో బయలుదేరి వెళ్లిపోతారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఆ స్పీడు ఏమో గాని, నీ స్పీడు ఎక్కువైంది ఇక్కడ హౌస్‌లో.. అడుగు ప్రక్కన రామిరెడ్డి గారిని అడుగు నీస్పీడు ఎక్కువైంది. మొదట్లో ఇట్ల లేడు, వచ్చాక స్పీడు అయ్యింది.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, రవాణా శాఖా మంత్రి: సార్, ఆర్.టి.సి. చరిత్ర చెప్పాలన్నా, ఇప్పుడు సీతారాములు గారి పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో వున్నటువంటి రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్స్ చరిత్ర గురించి చెప్పాలన్నా చాలా టైం పడుతుంది.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అలాకాదు, నేనది ఏమంటే, అడుగుతారులే, ఎందుకంటే మనకు అవకాశం వచ్చిన చోట బాధ్యత కాబట్టి అడుగుతారు ఏదైనా సరే అడగడంలో తప్పేమి లేదు. బాధ్యత కూడా చాలా అవసరం . ఇప్పుడు అట్లా కాదండి. ఇప్పుడు 95 శాతం నేషనలైజ్డు సెక్టారులో ఆంధ్ర రాష్ట్రం నుండి నడుపుతున్నాం . 95 శాతం ప్రవేటు సెక్టారులో తిప్పుతున్నారు వెస్టు బెంగాల్‌లో. ఎవరికైనా పరిపాలనా అవకాశం వచ్చినపుడు ఆ పార్టీ సిద్ధాంతం అనేటువంటిది చాలా అవసరం . మనం రెండు రాష్ట్రాల్లో వున్నాం . వెస్ట బెంగాల్, కేరళ . 90 శాతం ప్రవేటు సెక్టారు కేరళలో తిరుగుతుంది సార్. 95 శాతం ప్రవేటు సెక్టారు వెస్టు బెంగాల్‌లో తిరుగుతుంది సార్. కాని ఇక్కడ మాత్రం మమ్మలని 95 శాతం పబ్లిక్ సెక్టారులో తిరుగుతుంటే రోజు ప్రపంచ బ్యాంకు తొత్తు అంటారు సార్ వాళ్లు.

మిస్టర్ ఛైర్మెన్ : ఇప్పుడు ఆ కంపెరిజన్ ఎందుకు,

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : నేను కంపెరిజన్ చేయడం లేదు సార్. అందుకని ఆర్.టి.సి. వ్యవస్థ ఎప్పటిదాకా బాగుంది. ఎప్పటి నుండి మళ్లి చెడిపోయింది. ఇవన్నీ లెక్కలోకి తీసుకుంటే ఈరోజున ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి. కి ఇస్తున్న సపోర్టు భారత దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇస్తున్నటువంటి పరిస్థితి కాదు సార్. అంతటి సపోర్టు ఇక్కడ ఇస్తున్నటువంటి పరిస్థితి. కాని ఇప్పుడిప్పుడే అది కాస్త ఊపిరిపీల్చుకుని, గాలి పీల్చుకుని బజారు మీద నిలబడుతాం . దాన్ని ఇంకా రెక్టిఫై చేయాల్సిన అవసరం వుంది. సార్ పల్లె రఘునాథరెడ్డి గారు మాట్లాడారు, సరే యం .యం .టి.సి . త్రిప్పటం వల్ల ఆర్.టి.సి.కి నష్టం వస్తుందని, లేకపోతే బస్సులో ఎక్కువగా తిరుగుతే పొల్యూషన్ తగ్గుతుందని, ఈ సిద్దాంతం ఏమిటో నాకు అయితే అర్ధం కావటం లేదు. ఎందుకంటే రైల్వేస్ వల్ల పొల్యూషన్ తక్కువ వస్తుంది, లేకపోతే బస్సుల వల్ల మనకు పొల్యూషన్ ఎక్కువ వుంటుందనేది సరే రోడ్డు కూడా పట్టినటువంటి పరిస్థితి కాదు. అందుకే మనం కూడా ఈ సిటిలో మెట్రో రైలు కోసం ప్రయత్నం చేస్తున్నాం . టెండర్సు దశకు వచ్చింది. ఇప్పుడున్నటువంటి ట్రాఫిక్ జాం దృష్ట్యా, మెట్రో రైలు కూడా సిటికి అవసరమని చెప్పి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని almost metro rail కూడా ఏర్పాటు చేసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్ : సి.ఎన్.జి. కన్వర్షన్,

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సి.ఎన్.జి. కన్వర్టు చేస్తున్నాము. సి.ఎన్.జి . availability ని బట్టి సి.ఎన్.జి. ని కన్వర్టు చేస్తున్నాము బస్సులు. సి.ఎన్.జి. 2008 తరువాత పూర్తిగా availability వస్తుందని అంటున్నారు. సి.ఎన్.జి. పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తరువాత మనం బస్సెస్‌కు వెళ్లుతున్నాం. దీనికి విజయవాడలోని విద్యాధరపురంలో అయితే ఒక డిపోను దాని గురించి పెట్టినాము. హైదరాబాదులో కూడా సాధ్యమైనంత వరకు సి.ఎన్.జి. availabilityని బట్టి మనం కన్వర్టు చేస్తాము. అట్లాగే సెట్విన్ బస్సులు 2,940ల వున్నాయని అన్నారు. సెట్విన్ బస్సులు 2,940లో లేవు. ఆ తరువాత ఏమేమి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. ఏప్రిల్ నెలలో ఇంకొక 200 బస్సులు సిటిలో అదనంగా introduce చేయబోతున్నారు. మళ్లీ 2008-09 నాటికి దగ్గర దగ్గరగా ఈ 200 గాక ఇంకొక 486 బస్సులను కూడా క్రొత్తగా introduce చేయాలనేటటువంటిది ప్రతిపాదన, ప్లానింగ్‌లో వున్నది, బాడి బిల్డింగ్ పూర్తి అయ్యి, ఏప్రిల్ నెలలో రావడానికి రెడిగా వున్నాయి. నేను పల్లె రఘునాథరెడ్డి గారికి చెబుతున్నాను ఇదే సిటిలో మీది 1999 నుండి 2004 దాకా తీసుకుంటే, ఈ ఐదు సంవత్సరాలల్లో ఈ సిటిలో 8,67,000 మంది పాపులేషన్ ఇంక్రీజ్ అయితే మీరు పెంచింది సిటీలో 143 బస్సులు మాత్రమే. మేము ఈ నాలుగు సంవత్సరాలలో 4,51,000 మంది పాపులేషన్ ఇంక్రీజ్ అయితే 286 బస్సులు ఇప్పటిదాకా పెంచాం . ఆ తరువాత ఇంకొక 200 బస్సులు ఏప్రిలు మాసంలో రొడ్డు మీదకు రావడానికి సిద్ధంగా వున్నాయి. ఇంకొక 486 బస్సులు ఈ సంవత్సరములో introduce చేయడం జరుగుతుంది. అలాగే సెట్విన్ బస్సుల వల్ల దీనికి వచ్చే నష్టం ఏమి లేదు. అదనంగా సెట్విన్ బస్సులకు ఏమైనా పర్మిషన్ ఇచ్చే ప్రపోజల్ వుందా అని సభ్యులు అడుగుతున్నారు, ఆ విషయం యూత్ సర్వీసెస్‌కు సంబందించినది. అది వాళ్లు ఇచ్చినటువంటి జి.ఓ. దాని గురించి యూత్ సర్వీసెస్ వాళ్లనే అడగండి. మేము ట్రాన్స్‌పోర్టుకు సంబంధించిన పర్మిషన్లు మాత్రమే ఇస్తాము.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : సార్, మమూలు మారుమూల గ్రామాల బస్సులు నిలిపివేసి, వాటిని ఇతర ప్రాంతాలకు పంపడం జరుగుతుంది. దాని వల్ల మారుమూల గ్రామాల ప్రజలకు చాలా నష్ట ం జరుగుతుంది. ముఖ్యంగా జాతర్లప్పుడు అన్యాయం జరుగుతుంది. ఆటోలల్లో ఎక్కడం మూలానా, ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు సార్.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఇప్పుడు మారు మూల ప్రాంతాలకు అసలే సర్వీసులు లేకుండా కట్ చేసి అయితే మాత్రము, బస్సులను జాతర్లకు ఏర్పాటు చేయడం లేదు. సాధ్యమైనంతవరకు మారుమూల ప్రాంతాల వారికి రెగ్యులర్‌గా వెళ్లె బస్సు సర్వీసెస్‌ను వుంచే, ఎక్కడెక్కడైతే షెటిల్ సర్వీసులు పది ట్రిప్పులు తిరుగుతుంటే, రెండు షెటిల్స్ కట్ చేస్తే ఇబ్బంది లేదు అని అనుకుంటే వాటిని కట్ చేసి ఇలాంటి జాతర్లకు స్పెషల్‌గా ఏర్పాటు చేయడం జరుగుతుంది తప్ప మరి మారుమూల ప్రాంతాలలో తిరిగేటటువంటి ఒకటి, రెండు షెడ్యూల్సు తిరిగే సర్వీసెస్‌కు ఏ మాత్రం ఇబ్బంది కలుగడం లేదు.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : సార్, నిన్న నల్లగొండ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుంటుంబానికి చెందిన వారు తొమ్మిది మంది చనిపోయారు. మీరు విచారించి, ఎక్స్ గ్రేషియా ఇప్పించే ఏర్పాటు చేయండి సార్, దయచేసి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మీరు చెప్పిన విషయాన్ని నాకు పంపించండి. నేను పరిశీలిస్తాను, ఆ తరవాత ఎక్స్‌గ్రేషియా గురించి అడిగారు. కోర్టు ఆదేశాల ప్రకారం 1,25,000/- రూపాయలు ఎక్స్‌గ్రేషియా చనిపోయినటువంటి వారికి ఇవ్వటం జరుగుతుంది.

MR. B. KAMALAKAR RAO: Sir, my supplementary is with regard to the question related to CNG conversion, which I raised during the last session in this House. At that time, the Minister assured to convene a meeting with the concerned MLCs, who are interested in CNG conversion. Sir, CNG and Pollution free supplies to RTC and other means of transport will considerably reduce the pollution levels in the atmosphere.

At that time, you have directed the Minister concerned also in writing to conduct a meeting, and the Minister had also agreed to that. But nothing has happened, so far and the expected meeting never took place. You were kind enough to forward my letter to the Department, through Department to the Minister Sir. We have not received any communication from the Minister about the convening of the meeting.

మిస్టర్ ఛైర్మ న్: ఎందుకండి, ఒక్క పాయింట్ చెప్పడానికి, ఇంత క్వశ్చనా, ఏమి మీటింగ్ పెడతారా, లేదా అనే కదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, మీటింగ్ పెట్టడానికి నాకేమి అభ్యంతరంలేదు. మీ ఛాంబరులో పెట్టమనండి. మీరు ఎప్పుడు పిలిచిన నేను రావడానికి సిద్ధంగా వున్నాను. కాని నా దగ్గరనే మీటింగ్ పెట్టాలంటే నేను ఈ సెషన్స్ లోనే ఖచ్చితంగా గౌరవ సభ్యుల కోరికె మేరకు పెడతాను.

MR. CHAIRMAN: నా ఛాంబర్లులో అక్కర్లేదు. మీ దగ్గరే సెక్రటేరియట్‌లో పెట్టండి. I always prefer to give importance to conduct meetings at Secretariat.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఎ.సి. బస్సుల విషయము, త్వరలోనే పది బస్సులను సిటిలో ఏర్పాటుచేయడం జరుగుతుంది.

## హైదరాబాద్‌లో రోడ్ల విస్తరణ, సుందరీకరణ

ప్రశ్న నెంబరు : 56 (969)
సర్వ శ్రీ కునికుల జనార్ధన రెడ్డి, డి.రాజేశ్వరరావు

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :-

(అ) హైదరాబాదు నగరంలో రోడ్లను వెడల్పు చేసి, సుందరీకరించడానికి గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను అధికారులు ప్రక్రియను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ ) అయితే, వెడల్పు చేయడానికి నగరంలో గుర్తించిన రోడ్లు ఏమిటి ;

(ఇ ) ఇందుకోసం ఏదేని గడువును నిర్ణయించారా ;

(ఈ ) ఈ కార్యక్రమం కోసం కేటాయించిన మొత్తం బడ్జెటు ఎంత ?

మున్సిఫల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :

(అ ) అవునండీ.

(ఆ ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను జంట నగరాల ప్రాంతంలో 102.5 కిలోమీటర్ల పొడవుతో 80 రోడ్లను వెడల్పు చేయాలని ప్రతిపాదించడమయింది. మునుపటి 12 పరిసర మునిసిపాలిటీలలో 44 రోడ్లను వెడల్పు చేయాలని కూడా ప్రతిపాదించడమయింది.

(ఇ ) ఆ పనులను 2008, డిశెంబరు నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

(ఈ ) పై పనులను చేపట్టడానికి 2007-08 బడ్జెటులో రూ. 166.10 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది.

ఉ. 11.10

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఈ రోడ్సు గురించి కొన్ని వివరాలు అడిగాము. ఎక్కడెక్కడ ఏ రోడ్సు వేస్తారన్నది ఆ వివరాలు తెలియలేదు. రెండో విషయం ఈ రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమంలో గోడలపైన 35 అడుగులు, 25 అడుగులు అంటూ ఎర్రమార్కులు ప్రతి రెండు సంవత్సరాలకు వేస్తూ పోతూ వుంటే ప్రజలకు ఇబ్బందికరంగా వుంటోంది. ఆ విషయంలో శాశ్వతమైన చర్యలు తీసుకుంటారా?

ఇది కాకుండా కంటోన్మెంట్ నుంచి 3 రోడ్లు తీసుకోవడం కూడా జరిగిందని అక్కడ అనుకుంటున్నారు. కంటోన్మెంటుకు గ్రేటర్ హైదరాబాదుకు సంబంధం లేదు. కంటోన్మెంటు రెండు రోడ్లు ఇచ్చింది హైదరాబాదుకు. ఒకటి రాజీవ్ రహదారి, రెండవది నాగపూర్ హైవే. అది తప్ప లోపలి రోడ్లు వెడల్పు చేస్తామని హుడా నుంచి ప్రచారం జరుగుతోంది అది వాస్తవమా కాదా మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. సుబ్బారెడ్డి : అధ్యక్షా, లిబర్టీ నుంచి నారాయణ గూడా వరకు రోడ్డు వెడల్పు జరుగుతోంది. దాని వల్ల ప్రయోజనం ఏమిటి? రోడ్డు వెడల్పు చేసినా మరలా పార్కింగ్ ప్లేస్ అని పెడుతున్నారు. అందువల్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. మరి వెడల్పు చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? అందుచేత పార్కింగ్ ప్లేస్ నివారించి వెడల్పు కార్యక్రమం చేస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, గవర్నమెంటు 2004 నుంచి పెద్ద ఎత్తున హైదరాబాదులో వెడల్పు కార్యక్రమం బాగా చేస్తోంది. మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, మెయిన్ రోడ్సు మీద కనస్ట్రక్షను జరిగేటప్పుడు టౌన్‌ప్లానింగ్ పర్మిషన్ ఇస్తోంది. ఏదైనా డీవియేషన్ జరిగితే ప్రత్యేకించి విజిలెన్సు వింగ్ ఉందా? లేకపోతే డీవియేషన్సు లేకుండా చర్యలు తీసుకునే ఏర్పాటు ఉందా? లేకపోతే ప్రత్యామ్నాయంగా ఏమైనా పెట్టగలుగుతారా? రెండోది, 2008 లోపల కంప్లీట్ చేస్తామని మంత్రి గారు చెప్పడం జరిగింది. హైదరాబాదు సిటీలో రైల్వే ట్రాక్స్ మీద రోడ్డు వైడెనింగ్ జరగడం లేదు. దీనికి స్పెషల్‌గా ఎవరినైనా ఎపాయింట్ చేసి, రైల్వే నుంచి పర్మిషన్ తీసుకుని త్వరగా పూర్తి చేస్తారా? అదే విధంగా నేషనల్ హైవే రోడ్సు సిటీకి సంబంధించి ఆర్ అండ్ బి వారు టేకప్ చేయాలి. ఆర్ అండ్ బి కి మునిసిపాలిటీకి కోఆర్డినేషను లేకపోవడం వల్ల రోడ్డు వైడెనింగ్ పనులు జరగడం లేదు. దానిని కూడా స్పెషల్‌గా టేకప్ చేసి నేషనల్ హైవేకి సంబంధించి యుద్ధ ప్రాతిపదిక మీద తీసుకునే ప్రతిపాదన ఏదైనా ఉందా? చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

డా. కోలా రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ట్రాఫిక్ నియంత్రణ కింద రోడ్డు వైడెనింగ్ చేస్తూవున్నప్పటికీ చాలా చోట్ల 100 అడుగులు ఉన్నప్పటికీ ఎఫెక్టివ్‌గా 40 అడుగులు కూడా ఉండటం లేదు. అన్ని విధాలుగా రోడ్డును ఆక్యుపై చేస్తున్నారు. మూడు వరసల్లో రోడ్డు ఆక్యుపై అవుతోంది.

మరొక సంగతి అధ్యక్షా. రోడ్డు వైడెనింగ్ చేస్తున్నపుడు చిన్న చిన్న షాపులకు మునిసిపాలిటీ వాళ్లు ఉత్తరం ఇస్తున్నారు, ఫలానా చోట రోడ్డు వైడెనింగ్ చేస్తున్నాం, అక్కడ పెట్టుకోండి అని. అఫీషియల్‌గా ఇస్తున్నారు. అందువల్ల రోడ్డు వైడెనింగ్ చేసిన చోట ఇబ్బందికరంగా ఉంటోంది. అందువల్ల ఎవరన్నా వైడెనింగ్ ఉన్న చోట సరిగ్గా వాడుకోవాలి. దుర్వినియోగం జరుగుతోందని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, రోడ్ల విషయంలో ఒక క్రమ పద్ధతి ఎప్పుడూ లేదు. ఎప్పుడూ తవ్వుడే. గమనించండి. For example, నారాయణ గూడా ఫ్లైవోవర్ దగ్గర బాలా స్వీట్ హౌస్ నుంచి మా ఆఫీసుకు పోయే దారిలో దీపక్ మహల్ వెనక ఎన్నిసార్లు తవ్వుతారు? చాలా ఇబ్బంది అవుతోంది. డ్రైనేజి లీక్ అయి రోడ్లు పాడయ్యాయి. కార్లు, స్కూటర్లు పోవాలంటే ఇబ్బంది అవుతోంది. ఇది ఎప్పుడు పూర్తవుతుంది?

రెండవది, లిబర్టీ టాకీసు నుంచి నారాయణ గూడ ఫ్లైవోవర్ వరకూ రోడ్డు వెడల్పు చేస్తూ ఎత్తుపల్లాలు అట్లానే ఉన్నాయి. రాత్రిపూట ఇబ్బందికరంగా వున్నాయి. రోడ్డు పోసేవాళ్లు కనీసం టెంపరరీగానన్నా రాత్రి టైముకి లెవెల్ చేయాలి కదా? చాలా ఇబ్బందిగా ఉంటోంది. యాక్సిడెంట్సు అవుతున్నాయి. దీనికి ఒక టైము, పద్ధతి లేదా? 24 గంటలూ తవ్వుడేనా? ఈ రోడ్లు వేయడం ఎంత లోపల పూర్తి చేస్తారు?

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సికిందరాబాదు రైల్వే స్టేషనుకి వయా మార్కెట్ పాత గాంధీ హాస్పిటల్ ద్వారా వెళ్లే రోడ్డు చాలా ఇరుకుగా ఉంది. రైల్వే స్టేషనుకు వెళ్లేటప్పుడు చాలా ట్రాఫిక్ జామ్ అయి, ప్రయాణీకులందరికీ ఇబ్బంది అవుతోంది. ఆ రోడ్డును వెడల్పు చేసే పని ఈ ప్రాజెక్టులో ఇన్‌క్లూడ్ చేసారా? రెండవది, హైదరాబాదులో ఎక్కడెక్కడ ఫ్లైవోవర్సు ఇంకా అవసరం ఉందో గుర్తించారా? కొత్త ఫ్లైఓవర్స్‌కి ఆమోదం తీసుకున్నారా? అలాగే షంషాబాద్ ఏర్‌పోర్టు నుంచి వచ్చే నెల నుంచి రాకపోకలు జరుగుతాయని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రారంభోత్సవం కూడా జరి గింది. కానీ రోడ్డు మాత్రం అక్కడికి వెళ్లే పరిస్థితిలో లేదు. కాబట్టి ఆ రోడ్డును వెడల్పు చేయడానికి ఇమీడియెట్‌గా ఫార్మేషను చేయడానికి ఏమైనా చేస్తున్నారా? ఆ రోడ్డు కూడా కరెక్టుగా లేదు. గోతులు అవీ ఉన్నాయి. లేకపోతే ఇటు రెండు గంటలు, అటు రెండు గంటలు పట్టే ప్రమాదం ఉంది. దాన్ని టేకప్ చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

శ్రీ ఇబ్రహిం బిన్ అబ్దుల్లా మస్కతి : ఓల్డ్ సిటీలో రోడ్డు వైడెనింగ్ చేసినారు. నేను అక్కడ ఎమ్మెల్యేగా ఉన్నపుడు దారుషఫా నుంచి మొత్తం బీబీబజార్, హరిబౌలి మొత్తం వైడెనింగ్ చేసినపుడు ఒక్క నయాపైసా ఎవ్వరికీ భూమికి ఇవ్వలేదు. ఎవ్వరూ తీసుకోలేదు. ఇల్లు కట్టుకో భూమి పైసలు తీసుకోవద్దని చెప్పినారు. వాళ్లు అందరూ కట్టుకున్నారు. ఇప్పుడు రెగ్యులరైజేషను చాలూ చేసినారు. ఎవ్వరూ దొంగపని చేయలేదు బల్దియాకు. భూమికి ఒక్క పైసా తీసుకోలేదు. అయినా అట్లనే చేస్తే ఇన్‌సాఫ్ ఎట్లా అవుతుంది? ఇది బర్నింగ్ ఇష్యూగా ఉంది. మా భూమి కూడా పోయింది. పైసలు ఎక్కడ నుంచి తెచ్చి కట్టాలి అంటున్నారు. 50 గజాల నుంచి 100 గజాల వరకూ ఇచ్చిన వారికి ఒక పైసా ఇవ్వలేదు.

శ్రీ కోనేరు రంగారావు : జనార్దన రెడ్డి గారు ఒక ప్రశ్న వేశారు. కంటోన్మెంటులో రోడ్లు వెడల్పు చేస్తున్నామన్నారు. కంటోన్మెంటుకి మునిసిపాలిటీకి సంబంధం లేదు. మేము ఎటువంటి కార్యక్రమాలు చేయలేదు. ఒకవేళ, కంటోన్మెంటులో అత్యవసరమై రోడ్లు వేయాల్సిన అవసరమే ఉంటే, తప్పకుండా వారు ఆర్థిక సహాయం చేస్తేనే కంటోన్‌మెంటు రోడ్సు వేస్తాం. ఇప్పటి వరకూ అటువంటి కార్యక్రమం లేదు. రాజేశ్వర రావు గారు చెప్పారు. రైల్వే ట్రాక్సు దగ్గర పని ఆలస్యంగా జరుగు తోంది. దీని మీద వెంటనే చర్య తీసుకోకపోతే ఇబ్బంది కలుగుతుంది అని. అక్కడున్న ఆస్తులకు

సంబంధించిన వారితో చర్చలు జరుపుతున్నాం. ఒక రోడ్డు వెడల్పు చేయాలంటే అక్కడున్న ఆస్తులు కలిగిన యజమానులతో చర్చలు జరపాలి.

ఉ. 11.20

చర్చలు జరుపుతున్నాము. ఆ చర్చలు పూర్తి అవుతాయి. అయిన తరువాత రైల్వే ఆస్థులు తీసుకోవడం జరుగుతుంది. ఆర్ అండ్ బి ఆస్థులు ఉంటే, వాటిలో రోడ్లు వేయడానికి ప్రయత్నిస్తు న్నాము. ఈ ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. రోడ్ల పనులు ఎక్కడెక్కడ చేస్తున్నామని అన్నారు. అది పెద్ద లిస్ట్ ఉంది. ఆ లిస్ట్ కావాలంటే తప్పకుండా సభ్యులకు తెలియజేస్తాను. హిమాయత్ నగర్ రోడ్లు విషయం చెప్పారు. 25 ప్రాపర్టీలను తీసుకోవాల్సి ఉంది. చర్చలు దరుగుతున్నాయి. చర్చలు జరిగిన చోట మంచి ఫలితాలే వస్తున్నాయి. అందరూ బాగానే సహకరిస్తున్నారు. ఆ చర్చలు అయిన తరువాత తప్పకుండా ఆ రోడ్డు చేస్తాము.

శ్రీ పి. సుధాకరరెడ్డి : మీరు రోడ్డు వైడెనింగ్ చేసిన తరువాత పెయిడ్ పార్కింగ్‌ని ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల రోడ్డు వైడెనింగ్ చేసి ఏమి లాభం?

శ్రీ కోనేరు రంగారావు : ఆ విధంగా ఇచ్చే అవకాశమే లేదు. ఉంటే తీసివేస్తాము. ఆ విధంగా ఇచ్చే అవకాశమే లేదు. మేము రోడ్లను వెడల్పు చేసి ఇంకొకరికి ఇవ్వడం ఉండదు.

శ్రీ పి. సుధాకరరెడ్డి : హోటల్ చెట్నీస్‌కి వెళితే అక్కడ పెయిడ్ పార్కింగ్ అని డబ్బు తీసు కొంటున్నారు. వైడెనింగ్ చేయడం వల్ల ప్రయోజనం ఏమి ఉంటుంది.

శ్రీ కోనేరు రంగారావు : అవి తీసేస్తాము. గౌరవనీయులైన రాజ్యలక్ష్మిగారు మాట్లాడుతూ, బంకులు నడుపుకొనే వారికి వ్రాత పూర్వకంగా మేమేదో ఇచ్చామని అంటున్నారు. మేము వ్రాతపూర్వ కంగా ఏమీ ఇవ్వలేదు. వారిని ఏమైనా తొలగించాలంటే, ఆల్టర్‌నేటీవ్‌గా అరేంజ్‌మెంట్స్ చేసి మేము సమస్యను పరిష్కరిస్తున్నాము. వ్రాతపూర్వకంగా ఇచ్చే సమస్యే లేదని తెలియజేస్తున్నాను. దాడి వీరభ ద్రరావు గారు ఎయిర్‌పోర్టుకి వెళ్లే రోడ్డు వైడెనింగ్ గురించి చెప్పడం జరిగింది. ఎయిర్‌పోర్టుకి వెళ్లే అన్ని రోడ్లను వెడల్పు చేయడం జరుగుతుంది. ఏ రోడ్డుని వదిలిపెట్టే సమస్యే లేదు.

శ్రీ బి. మోహనరెడ్డి : దీపక్ సినిమా థియేటర్ వెనుక ఉన్న రోడ్డుని అనేక సార్లు త్రవ్వుతున్నారు.

శ్రీ కోనేరు రంగారావు : మంచిగా ఉన్న రోడ్లను త్రవ్వము. వాటర్ సప్లై చేయాల్సిన అవసరం ఉంటే తప్పకుండా ఎన్నిసార్లయినా త్రవ్వే పరిస్థితి ఉంటుంది. ప్రజలకు ఇబ్బంది కల్గించే విధంగా చేయరు. వాటర్ సప్లై కూడా ముఖ్యమే కదా. అవసరమైతేనే త్రవ్వుతున్నారు. మస్కతీ గారు నేను ఓల్డ్ కొలీగ్స్‌మే. వారు చెప్పిన విషయంలో విస్తరణ కోసం స్థలాన్ని తీసుకొంటే వారికి తప్పకుండా రాయితీ ఇస్తాము. ఎఫ్.ఎస్.ఐ., సెట్‌బ్యాక్, డీవియేషన్స్ లో కానీ ఏదైనా కొంత రాయితీలు ఇచ్చి, నష్టం లేకుండా వారి అనుమతులు తీసుకోవడం జరుగుతోంది. మీరు ఆందోళన చెందక్కరలేదు.

శ్రీ ఇబ్రహిం బీన్ అబ్దుల్లా మస్కతీ : అధ్యక్షా, ఓల్డ్ సిటీలో రోడ్డు వెడల్పు నిమిత్తం స్థలం ఇచ్చిన వారు అధికారుల నుండి డబ్బులు తీసుకోలేదు. వారు మిగిలిన స్థలంలోఇళ్లు కట్టుకొన్నారు. మునిసిపల్ కార్పోరేషన్ వారే నిలబడి అందరూ ఇళ్లు కట్టుకొనేట్లు చేశారు. కూల్చేసిన ఇళ్లని నేను కూడా చూశాను. దారూషఫా నుండి హరిబౌలి దాకా ఒక్క నెలలో అన్ని ఇళ్లనూ కూల్చేశారు. మీరు మీ మునిసిపల్ కార్పోరేషన్‌కి సహాయం చేశారు.

ہیم بن عبداللہ مسقطی: جناب چیرمین صاحب! میں آپ کے ذریعہ سے ہمارے بلدیہ کے منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ جس طرح سے
دوسروں کے لئے rate مقرر کیا ہے، جو بھی fixation کیا ہے، سوروپے یا دوسوروپے فی Sft. جو بھی مقرر کیا ہے، آپ نے ہماری
میں لے لی ہے، ایسے لوگوں کی زمین کی جو بھی قیمت آج آرہی ہے، اسی حساب سے اتنے پیسے آپ ان سے کم لے لیجئے، ایمان داری کی بات
ں میں آپ کا بھی نقصان نہیں ہے اور غریب کا بھی نقصان نہیں ہے۔

శ్రీ కోనేరు రంగారావు : వారికి కావాల్సిన రాయితీలు ఇచ్చాము. వారు నిలబడ్డారు, మా వాళ్లు నిలబడ్డారు. ఇళ్లు కట్టుకొన్నారు. డి.పి.ఎస్ స్కీమ్ వచ్చింది. దాని ప్రకారమైనా వీరికి పన్నులు వేయాలి కదా. చిన్న చిన్న డీవియేషన్స్ ఉంటే చూస్తాం. కానీ, రెగ్యులరైజేషన్ ప్రకారం వారు పన్నులు కట్టాలి. అది మాత్రమే వసూలు చేస్తున్నాం.

ہیم بن عبداللہ مسقطی: جناب منسٹر صاحب! ایک سکنڈ، آپ کی بات بالکل میرے سرآنکھوں پر ہے۔ میری گذارش یہ ہے کہ اس وقت چونکہ
ں یہ اسکیم ختم ہوری ہے، اس سے پہلے آپ نے ایک جی اونکالا، پھر دوسرا جی اونکالا۔ ہم یہ کہنا چاہ رہیں ہیں کہ جولوگ آپ کو اپنی زمین مفت
آپ ان سے آج کی قیمت کے حساب سے اتنے پیسے کم کرکے لیجئے۔

వారు డబ్బు తీసుకోకుండా వారి భూమి ఇచ్చారు. వారికి సహాయం చేయాలి. డబ్బు తక్కువ చేయండి. 20 వేలు ఫీజ్ అవుతోంది. దాన్ని పదివేలకు తగ్గించండి.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గార్కి రిప్రజంటేషన్ ఇవ్వండి. ఆయనతో చర్చించండి. He will take decision.

శ్రీ దాడి వీరభద్రరావు : రోడ్డు విస్తరణలో స్థలం పోయిన వారికి ఎఫ్.ఎస్.ఐ. రిలాక్సేషన్ ఉంటుంది. బి.ఆర్.ఎస్. క్రింద రెగ్యులరైజేషన్ కోసం వెళ్లినప్పుడు వారు కట్టవలసిన నెసిసిటీ లేదు. బి.ఆర్.ఎస్. రెగ్యులరైజేషన్ గురించి కట్టుకోవాలి ఏమో, అక్కడ కూడా డబ్బు కట్టుకోవాలేమో, ఎక్కడ నుండి తెచ్చి కట్టాలన్న అభిప్రాయంలో ప్రజలు ఉన్నారు. వీరు కట్టక్కరలేదన్న నిర్ణయం మీరు తీసు కొని, మునిసిపల్ కార్పోరేషన్‌కి మీరు డైరెక్షన్ ఇవ్వాలి.

శ్రీ కోనేరు రంగారావు : అర్హతల ప్రకారం బిల్డింగ్ కట్టుకొంటే ఏ విధమైన ఇబ్బంది ఉండదు. డబ్బు కట్టాల్సిన అవసరం లేదు. మేము ఇస్తున్న రాయితీలు కూడా అధిగమించి ఎఫ్.ఎస్.ఐ.గానీ డీవియేషన్స్‌గాని ఇంకేమైనా ఉంటే, ఇళ్లు కడితే మేము దీనిపై చర్యలు తీసుకొంటాము. డబ్బులు కట్టాలి తప్ప వేరే ఆలోచన లేదు. వారిచ్చిన రాయితీలు అధిగమిస్తే, డబ్బు కట్టించే కార్యక్రమం తీసు

కొంటాము. ఏదైనా మేమిచ్చిన రాయితీలు కాకుండా, మా అధికారులు వారిమీద ఏదైనా జులూం చేస్తున్నట్లు వారు తెలియజేస్తే మేము చర్య తీసుకొంటాము.

ఉ. 11.30

శ్రీ కె. జనార్దన రెడ్డి : అధ్యక్షా, వారిని కంటోన్మెంట్ రోడ్సు గురించి ప్రశ్నించాము. వారు తమ వద్ద సమాచారం లేదని, తాము తీసుకోలేదని అంటున్నారు. నేను 3 రోడ్ల గురించి ప్రస్తావిస్తు న్నాను. మీరు అది వున్నదా లేదా అన్నది వారినే చూడమని కోరుతున్నాను. రేపో ఎల్లుండో రెండు రోజులలో అక్కడ పగులగొట్టేందుకు అక్కడ హుడా ఇంజినీర్సు అక్కడ తిరగడం కూడా జరుగుతు న్నది. ఒకటి సికింద్రాబాద్ క్లబ్ టు సఫిల్ గుడా వరకు ఆ రోడ్డు వుంది. రెండవది అస్మత్‌పేట రోడ్డు. అది అస్మత్ పేట్ టు జంక్షన్ లాల్‌బజార్ దాకా ఉంది. మూడవది మస్తానా హోటల్ నుంచి సిక్ విలేజ్ రోడ్డు. మోండా మార్కెట్ నుంచి బోయిన్‌పల్లి మార్కెట్ వరకూ ఉన్నది. ఇవి ప్రధాన రహ దారులు కానే కావు. ఇవి రెండే రెండు, స్టేట్ గవర్నమెంటు నుంచి కంటోన్మెంటుకు ఇచ్చినవి రెండే రోడ్లు. ఒకటి రాజీవ్ , మరొకటి నాగ్‌పూర్ హైవే. ఈ మూడు రహదారులు ఏదో విధంగా మిస్‌ప్లేస్ చేస్తున్నారు. అక్కడ చాలా మంది 5 అడుగులు కాకుండా 10 అడుగులు సెట్ బ్యాక్ చేసి కట్టుకున్న వారున్నారు. ఇప్పుడు అక్కడ 100 అడుగులు చేస్తే అక్కడ ఒక్క ఇల్లు కూడా మిగలదు. అక్కడ కట్టుకున్న వారంతా పేద వారు, ఉద్యోగులు రుణాలు తీసుకుని కట్టుకున్న వారు. ఆ రుణాలు ఇంకా ఇప్పటి వరకూ తీరనే లేదు. మస్కతీ గారు అంటున్నారు. ఈ రోజు 5 గజాలుంటే దాని మీద కట్టుకో మంటున్నారు. కాని కట్టుకున్న దానిని చూడకుండా వారు పన్ను వేయడం జరుగుతున్నది. ఈ రోడ్లను మీరు వెంటనే ఆపాలని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ వారం రోజు లలో చేస్తారన్న సమాచారం వారి దృష్టిలో ఉందో లేదో నాకు తెలియదు. అక్కడ వినికిడి. అక్కడ చాలా ఇబ్బంది కరంగా వుంది.

మిస్టర్ ఛైర్మన్ : మీరు రైటింగ్‌లో రెప్రెజెంటేషన్ ఇవ్వండి.

శ్రీ వి.భూపాల్ రెడ్డి : అధ్యక్షా, రోడ్ నెంబర్ 10 సి లో ఎమ్‌పి, ఎమ్మెల్యే కాలనీ అని వుంది. పేరుకి ఎంపి, ఎమ్మెల్యే కాలనీ కాని, పోయే దారి మాత్రం మొత్తం గతుకులతో ఉంది. ఒక్క రోడ్డు కూడా స్మూత్‌గా లేదు. దయచేసి తమను మంత్రి గారు ఇక్కడే ఉన్నారు, అధికారులు ఇక్కడే వున్నారు. ఆ రోడ్సును ఒకసారి విజిట్ చేసి సరిగా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, దనార్దన రెడ్డి గారు ఆ 3 రోడ్లను గురించి చెప్పారు. వాటిని పరిశీలన చేస్తాము. తప్పకుండా విచారించి , అవి ఏ పద్ధతిలో జరుగుతున్నాయో , దానికి మా డిపార్టుమెంటుకు వున్న సంబంధం ఏమిటో పరిశీలించి, దానికి తప్పకుండా ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు తీసుకుంటుంది. రోడ్ నెంబర్ 10 విషయం కూడా మేం పరిశీలన చేస్తాము. ఆ రోడ్డు శాంక్షన్ అయింది . అది తప్పకుండా పూర్తి చేస్తాం . మీకు కావలసిన లిస్టు ఎవరికి ఇంట్రెస్టు వుంటే వారి అందరికీ కూడా ఇస్తాం.

**కడప – తాడిపత్రిల మధ్య శాటిలైట్ టౌన్‌షిప్**

ప్రశ్న నెం. 57 (1144)

శ్రీ ఎమ్. వెంకట శివా రెడ్డి, శ్రీమతి మసాల పద్మజ, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి :
గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ) కడప – తాడిపత్రిల మధ్య శాటిలైట్ టౌన్‌షిప్‌లో నిర్మించిన గృహాల సంఖ్య ఎంత? అందుకోసం అందిన దరఖాస్తుల సంఖ్య ఎంత?
ఆ) రాజీవ్ గృహకల్ప క్రింద నిర్మించిన గృహాలు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా? అయినచో, ఆ వివరములేవి?
ఇ) ప్రజలకు ఆ గృహాలను కేటాయించడానికై తీసుకుంటున్న చర్యలేవి?

హౌసింగ్ శాఖ మంత్రి ( శ్రీ బొత్సా సత్యనారాయణ )

అ) డిమాండు సర్వే ఆధారంగా 4 వేల మంది లబ్ధి దారులకు 3,984 గృహాలను నిర్మించడమైంది.
ఆ) లేదండీ. పట్టణ శాశ్వత గృహ నిర్మాణం కార్యక్రమం కింద ఈ గృహాలను నిర్మించడం జరిగింది. ఖాళీగా ఉన్నాయి.
ఇ) రెండు డబులింగ్ యూనిట్సు కలిపి ఒక సింగిల్ యూనిట్‌గా మార్చడ మవుతున్నది. వసతులు కల్పించే మౌలిక సదుపాయ పనులు జరుగుతున్నాయి.

శ్రీ ఎం. వెంకట శివా రెడ్డి : అధ్యక్షా, It is based on demand and survey. డిమాండు ఎంతుంది అక్కడ? ఎంతోమంది అక్కడకు పోయి అవసరాన్ని బట్టి సర్వే చేసి అక్కడ కట్టిన ఇళ్లు సంవత్సరం అయింది. నాలుగు వేల ఇళ్లు కట్టారు. కనీసం ఒక్క ఇంట్లో దానిలో ఇన్హాబిటన్ లేదంటే ఎంతబాగా చేశారో ఒక్కసారి మీరు ఆలోచించుకోండి. సిఎమ్ గారి సొంత జిల్లాలో సుమారు రూ. 16 కోట్ల ప్రజా డబ్బుతో 4 వేల గృహాలు నాసిరకంగా నిర్మించి, ఎవరూ చేరేవిధంగా లేకుండా, అంటే ఆ ఇంట్లో మొగుడు ఇంట్లో వుంటే పెళ్లాం బయటకు పోవాలి. పెళ్లాం లోపలికి వస్తే మొగుడు బయటకు పోవాలి. అలాంటి పరిస్థితి. ఒక 5 అడుగుల మనిషి లోపలికి పోవాలంటే తల పగిలి పోతుంది. అంటే ఎంత అందంగా నిర్మించారో ఒకసారి ఆలోచించాలి. ఎంక్వయిరీ చేయాలి. అవి ఇప్పటికే భూత్ భంగళాలలాగా ఉన్నాయి. ఆ ఇళ్లకు రూ. 10 నుంచి 15 లక్షలు ఖర్చు పెట్టారు అడ్వర్టైజ్‌మెంటుకు.రోజూ పేపర్లలో, టీవీలలో వస్తున్నది. ఆ ఇళ్లలో చేరండి, చేరండని. ఒక్కరు కూడా అందులో చేరలేదు. Not even single person has joind there. దీనికి సంబంధించి ఇలా ఇన్‌ఫ్రాక్స్‌స్ట్రక్చర్ కట్టడానికి బాధ్యులు ఎవరు? ప్లానింగ్‌కు ఎవరు బాధ్యులు? సర్వేకు ఎవరు బాధ్యులు? అధికారులపైననా, లేక కంట్రాక్టర్సుపైన చర్యలు తీసుకుంటారాని అడుగుగుతున్నాను. ఇప్పుడు అడిషినల్‌గా సెంట్రల్ గవర్నమెంటు నుంచి రూ. 12 నుంచి 15 కోట్లు అనుకుంటాను. ఆన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ కొరకు. అది ఇంకా అక్కడకురాలేదు. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ అయినప్పటికీ ఎందుకు అక్కడకు రాలేదు? ఇది ప్రొవైడ్ చేసి, ప్రజలకు ఉపయోగపడేలా, ఈ భూత్ బంగ్లాలను మార్చి ఎప్పటిలోపల ఎంత డబ్బుకు ప్రజలకు ఇస్తారు?

రెండవ ప్రశ్న. కడపలో రెండు కట్టారు. ఇందిరా నగర్ ఒకటి, రాజీవ్ గృహ కల్ప ఒకటి. సిఎమ్ గారి జిల్లా కాబట్టి, ఎంతో ఫండ్సు వస్తున్నాయి కాబట్టి రెండూ కట్టారు. అక్కడ 1200 గృహాలు కట్టారు. ఇప్పటికి 438 అప్లికేషన్సు వచ్చాయి. 132 మంది కంటే ఎక్కువ మందికంటే ఎక్కువ చేర

లేదు. ఇంత ప్రజా డబ్బు ఖర్చు పెడుతూ, మేం డ్యామ్స్ కడుతున్నాం, అది చేస్తున్నాం, ఇది చేస్తున్నాం, ఇందిరమ్మ హౌసులు కడుతున్నాం అని చెప్పుకుంటూ, కనీసం వారి స్వంత జిల్లాలో కూడా ఎంక్వయిరీ సరిగా చేయాలని కోరుకుంటున్నాను. ఈ విధంగా చేసిన వారిపైన ఏమైనా మీరు చర్యలు తీసుకుంటారా లేదా?

శ్రీ బొత్సా సత్యనారాయణ : కడప నగరానికి సంబంధించి సార్, 69 మురికి వాడలలో నివసిస్తున్న వారి కోసం సర్వే జరపడం జరిగింది. ఆ సర్వే ప్రకారం 4,400 గృహాలు అవసరమని ఒక నివేదిక తయారు చేయడం జరిగింది. దాని ప్రకారం నేను ఇందాక చెప్పిన ప్రకారం 3,984 గృహాలను నిర్మించడం జరిగింది. తర్వాత ఆ గృహాల నిర్మాణంలో నాణ్యత సరిగా లేదని కడప మేయర్ రవీంద్ర రెడ్డి గారికి ఒక పిటిషను వచ్చి వారు వచ్చి మాకు కంప్లైంటు చేయడం జరిగింది. దాని మీద విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్‌మెంటుకు వెళ్లారు. ఎంక్వయిరీ చేశారు. అవన్నీ జరిగిన తర్వాత , మొత్తం 30 బ్లాకులను ఎంక్వయిరీ చేశారు. దానిలో 19 బ్లాకులు బాగానే వున్నాయి. 11 బ్లాకులు మాత్రం అనుకున్న ప్రమాణాలకన్నా కొద్దిగా నాసిరకంగా వున్నాయనేది వారు నిర్ధారణ చేయడం జరిగింది. 1,4,6,7,14,35,36,43,54 మరియు 77 . ఇవి చూసిన తర్వాత ఇందులోని లోపాలను రెక్టిఫై చేయాలని వారు నిర్ధారణ చేయడం జరిగింది. ఆ ప్రకారం సబంధిత కాంట్రాక్టరుకు నోటీసు ఇచ్చారు. వారిని రెక్టిఫై చేయవలసిందిగా ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది.

తర్వాత యూనిట్సు బాగున్నాయని వారు చెప్పడం జరిగింది. ఇంతకు ముందు రెండు యూనిట్సు కలిపి ఒక యూనిట్‌గా ఇంతకు ముందు మీకు చెప్పాను. ఆ ప్రకారం వాటిని 643 యూనిట్సుగా వాటిని కన్వర్ట్ చేయడం జరిగింది. ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ ఇంకా బాగా కావాలంటే ఒక్కొక్క యూనిట్‌కు మరో రూ. 20 వేలు కావాల్సి వుంటుందని వారు ఎస్టిమేట్ కూడా చేయడం జరిగింది. దానిని అక్కడ ఎవైలబుల్ వున్న ఫండ్సు నుండి వాటిని ఖర్చు పెట్టమని కూడా మేం చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి రూ. 17 కోట్ల 64 లక్షలు కాంట్రాక్టరుకు ఇవ్వడం జరిగింది. అందులో ఇప్పటికే రూ. 17 కోట్ల 3 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. దీని ప్రకారం అవన్నీ నివాస యోగ్యంగా చేయడానికి కార్యక్రమం చేస్తున్నాము. ఇంతకు ముందు చెప్పినట్లుగా వాటిని అన్నింటినీ పూర్తి చేసి , నివాసం వుండే వారికి హ్యాండోవర్ చేయడం జరుగుతుంది అధ్యక్షా.

ఇక క్వశ్చన్‌కు సంబంధం లేకుండా వారు అడగడం జరిగింది. రాజీవ్ గృహ కల్ప ఇళ్లు కడుతున్నారు, దానికి సంబంధించిన సమాచారం వారికి కావాలని అడిగారు. ఫస్టు అడిగిన దానికి రిలేటెడ్‌గా ఇది ఏ స్కీములో పెట్టారు అనేది మీరు ఆలోచించుకోవాలి. అయినా మీరు అడుగుతున్నారు. 1248 రాజీవ్ గృహ కల్ప యూనిట్సును అక్కడ కన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. అన్నీ కూడా కంప్లీట్ చేయడం జరిగింది. అందులో 376 యూనిట్సును లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. 130 మంది ఆక్యుపై చేశారు. ఇంకా 757 మందికి సంబంధించి డాక్యుమెంటేషన్ బ్యాంకు లింకేజ్ జరుగుతున్నాయి. అవి పూర్తికాగానే వాటిన్నింటినీ వారికి హ్యాండోవర్ చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.11.40 & 11.50

శ్రీ బొత్సా సత్యనారాయణ :- రాజీవ్ గృహకల్ప గురించి మీరు అడగడం జరిగింది 1248 రాజీవ్ యూనిట్లు వచ్చి అక్కడ కన్‌స్ట్రక్షన్ చేయడానికి ప్రభుత్వం నిర్దేశించింది. 1248 యూనిట్లు కూడా కంప్లీట్ చేశాము. అందులో 376 యూనిట్లు అప్పుడే లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటికీ 130 మంది ఆక్కుపై చేశారు, ఇంకా 757 మంది రికార్డు తాలూకు డాక్యుమెంటేషన్ బ్యాంకు ద్వారా లింకేజ్ అవన్నీ కూడా జరుగుతున్నాయి. అవన్నీ కూడా త్వరలో బ్యాంకు డాక్యుమెంటేషన్ అయిన తర్వాత మాట్లాడి వచ్చి వారికి హాండ్ ఓవర్ చేయడమనేది జరుగుతుందని నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యం .వెంకట శివారెడ్డి :- ఇప్పుడ రెండు యూనిట్లు కలిపి ఒక యూనిట్‌గా చేస్తున్నామంటున్నారు, అవసరాన్ని బట్టి, మీరు సర్వే చేసిన దాన్ని బట్టి అది వాస్తవమే . But చేసినప్పుడు ఆ అమౌంటు ఎంతకు ప్రజలకు ఇస్తారో ఒకసారి పూర్తిగా తెలియజేయాల్సిన బాధ్యత ఉన్నది . సింగిల్ యూనిట్‌గా ఉన్నప్పుడు ప్రతి హౌజ్‌కు 40,000/- పర్మేనెంట్‌గా ఇస్తామంటున్నారు, ఇప్పుడ రెండు ఇండ్లు కలిపినప్పుడు ఏ రేటుకు ఇస్తారో కూడా మీరు తెలియజేయాలి, అదే రేటుకు ఇస్తే రెండు ఇండ్లు అయినా కానీ ప్రజలకు బెనిఫిట్ అవుతుంది తర్వాత మీరు ఇచ్చే ఇన్‌ఫర్మేషన్ 132 గ్రూప్ ఇవ్వాలే ఆక్కుపై చేసుకున్నారు . మిగతా గృహలు ఎందుకు ఆక్కుపై చేసుకోవడం లేదో ఒకసారి మీరు సర్వే చేసి ఇంకొక్కసారి దాని మీద సీరియస్‌గా తీసుకుని అక్కడ ఆఫీసర్స్‌కి ఇన్‌స్ట్రక్షన్స్ చేసుకుంటే మంచిది, మీరు బృహోత్తరమైన కార్యక్రమం చేపట్టారు 1200 ఇండ్లు కట్టి కూడా ఈ రోజు 133 మంది చేరలేకపోతున్నారు, సబ్సిడీ ఇస్తున్నారు అయినా అప్పటికీ పోవడం లేదు, ఇది ఇక్కడ డబుల్ యూనిట్స్ చేస్తున్నా ఇంకా పోవడం లేదు అంటే ఒక్కసారి ఏం జరిగింది అక్కడ అనేది, ఆ ఇండ్లు ఎప్పుడు పడిపోతాయేమో అన్న భయంతో కూడా ప్రజలు ఆవేదనతో ఉన్నారు కాబట్టి నా ఆవేదన ఛైర్మన్ ద్వారా మీకు తెలియజేస్తున్నాను .

శ్రీ బొత్సా సత్యనారాయణ : - అధ్యక్షా, ఇప్పుడు 376 ఇండ్లను హండ్ ఓవర్ చేయడం జరిగిన తర్వాత 130 మంది వచ్చి ఆక్కుపై చేయడం జరిగింది . మిగతా వాళ్లు మంచి ముహూర్తం లేదనో లేకపోతే మొనటి వరకు పండుగలు జరిగాయి, ఆ రోజులు బాలేవు అనే ఉద్దేశ్యంతోని వాళ్లు వచ్చి ఆక్కుపై చేయడం జరుగలేదు కానీ కన్‌స్ట్రక్షన్ మాత్రం everything అంతా బాగుంది, దానికి సంబంధించి సుమారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా అంటే రోడ్సు అవన్నీ కూడా కంప్లీట్ చేయడం ఈ రాజీవ్ గృహకల్పకు సంబంధించి జరిగాయి. అయితే ముందు చెప్పిన అర్బన్ హౌజ్‌కు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం వచ్చి 6 కోట్ల 41 లక్షలకి ఒక ప్రపోజల్ ఫాం తయారు చేశాము. త్వరలో అది కూడా సాంక్షన్ చేసి అమలు చేయడం జరుగుతుంది . ఇక యూనిట్ విషయానికి వచ్చి వారు వచ్చారు ఒక యూనిట్ కాల్ వచ్చి మనం రెండూ కల్పుకుంటే ఇప్పుడ 81 వేల రూపాయల వరకు అవుతుంది . దానికి ఇంకొక 48,000/- అదనంగా మేం వచ్చి దానికి చార్జ్ చేశాము అంటే సుమారు 1 లక్ష 30 వేల వరకు ఖర్చు అవుతుంది . అయితే అయినా కూడా యూనిట్ కాస్టుని వారికి సరిపడుతుందో లేదో వారు దాన్ని పే చేయగలరో లేదో, కెపాసిటీ ఉందా లేదా అనేది గౌరవ సభ్యుల తాలూకు ఆవేదన . మరి మీలాగ మాకు కూడా ఆలోచన ఉంది. అందుకే కంప్లీట్ అయిన తర్వాత ఆ జిల్లాలో ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రజాప్రతినిధులందరినీ కూడ ఒక దగ్గర సమావేశ పరచి ఈ యూనిట్ కాస్టు ఇంత అయింది , దీని గురించి ప్రస్తుత పరిస్థితులు ఈ రకంగా ఉన్నాయి, మరి ఏ విధమైన యూనట్ కాస్టు మనం పెడదాము అనేది కూడా ఒక సమావేశం ఏర్పాటు చేసి ఒకవేళ వచ్చిన

ప్రజాప్రతినిధుల నుంచి గానీ, లబ్దిదారుల నుంచి గానీ ఇవి మేము బేర్ చేయలేము, దీనివల్ల ఇబ్బంది ఉంది అని అంటే ప్రభుత్వం దానిపైన చర్య తీసుకోవడానికి కూడా ఇప్పటికే మేం ఆలోచన చేసే దానికి అవసరమనుకుంటే ఆ తాలూకు ఏదైతే క్వాంటమ్ వస్తదో ఆ క్వాంటమ్‌ని సబ్సిడైజ్ చేసి వారికి గ్రాంటు క్రింద ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ఆలోచనలో ఉన్నదన్న విషయం కూడా తమరి ద్వారా వారికి చెబుతున్నాను .

శ్రీ పి . సుబ్బారెడ్డి :- అధ్యక్ష, మీ ద్వారా నేను ఒకటే ప్రశ్న అడుగుతున్నాను వారు ఇంతవరకు చెప్పినటువంటి దాంట్లో కొంత వరకు సమాధానం వచ్చింది. నివాస యోగ్యంగా లేవు అన్నటువంటి పరిస్థితులలో రెండు గృహాలను కలిసి ఒక గృహంగా చేసి ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? మీరు ఎక్కడైతే వాంబే పథకం క్రింద కట్టినటువంటి బిల్డింగ్స్ ఉన్నాయో

శ్రీ బొత్సా సత్యనారాయణ : -అధ్యక్ష, చెప్పేది వినండి, రెండు గృహలు కలిపి ఒక గృహం చేశాం , చేసిన దాన్ని మళ్లీ ఇంకా ఇస్తారా అంటున్నారు, already ఆ నిర్ణయం తీసుకున్నాం 1246 యూనిట్లు ఏదైతే ఇందాక చెప్పానో మీకు దాని ప్రకారం చేశామని చెప్పాను.

శ్రీ పి . సుబ్బారెడ్డి: - మీరు అమౌంటును గురించి చెప్పారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు :- సార్, కడపలో సాటిలైట్ టౌన్‌లో ఇటువంటి అవకతవకలు జరిగినాయి, ఎట్లా కట్టాలో అట్లా కట్టలేదు, నివాస యోగ్యంగా లేవు, which Minister is accepting, who is responsible, I think he is accepting. నిండు మనసుతో చెబుతున్నాను . కాంప్లిమెంటు కూడా చేస్తామండి . దీనికి ఎవరు బాధ్యులు, ఎవరి మీద ఆక్షన్ తీసుకోవడానికి మీరు ప్రపోజల్ పెట్టారు, ఎందుకంటే అదనంగా ఇప్పుడు యూనిట్ కాస్ట్ అవుతుంది . ఇటువంటి పరిస్థితులు ఇతర జిల్లాలలో ఎక్కడైనా జరిగితే ఇంత పెద్ద ఎత్తున వాటికి కావలసినటువంటి ఆ యూనిట్స్‌లో వాళ్లు చేరడానికి ఇంకా డబ్బు సాంక్షన్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? మీ దృష్టికి అటువంటివి ఏమైనా రిక్వెస్ట్సు వచ్చాయా? దయచేసి ఆన్సర్ చేయవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు :- ఈ రాజీవ్ గృహకల్ప ఇంటి పరిమాణం, సైజు ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క తీరుగా వున్నది . ఉదాహరణకి నిజామాబాద్, మెదక్ జిల్లాలు నేను తిరిగి చూసి వచ్చాను సార్ 251/5 గజాలలో ఇళ్లు ఉన్నది, మా నల్లగొండ జిల్లాలో 28 1/5 గజాలు, అక్కడికన్న ఇక్కడ 31/5 గజాలు ఎక్కువ కట్టారు. నిజామాబాద్ జిల్లాలో కట్టిన దానికన్నా మా నల్లగొండ జిల్లాలో కట్టింది కొంత బెట్టర్ . అయితే నేను ఇక్కడ ఇండ్లు చూశాను సార్ నా అటువంటి వాడు పడుకోవచ్చు కానీ మంత్రిగారటువంటి వారు, కొంచెం పొడవు, లావుగా ఉన్న వాళ్లయితే మాత్రం ఆ ఇళ్లలో పడుకోవడం చాలా కష్టం . మరి ఇట్లాంటి ఇండ్లు కడితే ఎవరికి ఉపయోగం. అందుకనే సైజు విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తీరుగా ఉన్నదా, ఏ జిల్లాకు ఆ జిల్లా తీరుగా ఉన్నదా? ఆ నాణ్యత విషయంలో దయచేసి మంత్రిగారు స్వయంగా పరిశీలిస్తే న్యాయం జరుగుతుంది, స్వయంగా పరిశీలించి తప్పుల్ని సరిదిద్దుతే మంచిదని మీ ద్వారా కోరుతున్నాను .

మిస్టర్ ఛైర్మన్:- అనవసరంగా మీరు మినిస్టర్ గారిని ఇబ్బంది పెట్టొందండి . మీరు ఇబ్బంది చేస్తున్నారు .

శ్రీ బొత్స సత్యనారాయణ: -అధ్యక్ష, నేను ముందే తమరి ద్వారా సభ్యులకు చెప్పడం జరిగింది. దాని గురించి కడపలో ఉన్న ఆ ప్రాంత మేయర్‌గారు ఎవరైతే గౌరవ సభ్యులు ఉన్నారో ఆ మేయర్ గారు వచ్చి మరి కంప్లైంట్ చేయడం జరిగింది, వారు వచ్చి పరిశీలించడం జరిగింది . ఎన్ని బ్లాకులు పరిశీలించారు, పరిశీలించిన దాంట్లో ఎన్ని బ్లాకులు వచ్చి నాణ్యతకు అనుగుణంగా ఉన్నాయి, ఎన్ని నాణ్యత లోపించి ఉన్నాయో అనే విషయాన్ని కూడా తమరి ద్వారా నేను వారికి చెప్పడం జరిగింది . వారి మీద వచ్చిన రిపోర్ట్ ప్రకారం ఏదైతే సంబంధిత అధికారులు ఉన్నారో అధికారుల మీద పూర్తిగా ఆక్షన్ కొంత మంది మీద తీసుకున్నాం, మరి కొంత మంది మీద తీసుకోబోతున్నాం .ఇంకా అది కాకుండా ఆ నాణ్యతకు సరిపడేటట్లు కూడా ఏదైతే ఏజన్సీ ఉన్నదో, ఎవరైతే కలెక్షన్ కమిటీ ఉన్నదో వారితో పూర్తిగా అవన్నీ చేయించే వరకు కూడా వారిని విడిచిపెట్టేది లేదని చెప్పాం, వారికుండే బిల్స్ అన్నింటినీ కూడా ఆపి ఆ కార్యక్రమాన్ని చేస్తున్నాం అనే విషయాన్ని కూడా తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఇలాంటి కంప్లైంట్స్ ఏది మా దృష్టికి వచ్చినా సరే వాటి మీద క్షుణ్ణమైన పరిశీలన చేసి ఆ ప్రకారం కార్యక్రమాలు చేస్తున్నామన్న విషయాన్ని కూడా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను . రాజీవ్ గృహకల్ప గురించి SFT విషయంలో కన్‌స్ట్రక్షన్ విషయంలో ఒక్కొక్కళ్లని ఒక్కొక్కలాగా ఉన్నాయి అనే విషయాన్ని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఇది యూనిట్ ఏరియా వచ్చి 255 Sft. మొత్తం 255. రాష్ట్రం అంతటా కూడా ఒకే విధంగా ఉండాలి కానీ ఒక దగ్గర ఎక్కువ ఒక దగ్గర తక్కువ ఉండే ప్రశ్న అది ఉత్పన్నం కాదు . ఇంతకు ముందు వచ్చి 82,500 యూనిట్ కాస్టు ఉండేది, తర్వాత పెరిగిన ధరల ప్రకారం ప్రస్తుతం లక్ష రూపాయలు యూనిట్ కాస్టు క్రింద చేశాం . కానీ ఈ స్కీంను ఇప్పుడొచ్చి ఏదైతే కట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందో అంతటితో తేల్చి ఆ స్కీంను ఆపడం కూడా జరిగిందన్న విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు:-నిజామాబాద్‌లో 25 1/5 గజాలు, నల్లగొండలో 28 1/5 గజాలు, వాస్తవాలను అంగీకరించడం ఎక్కడ ఉంది, మా జిల్లాలో 3 1/5 గజాలు ఎక్కువ ఉంది . అది కొంచెం ఎక్కువ పెంచితే ఉపయోగం ఉంటుంది . ఒక జిల్లాలో ఒక తీరు ఇంకొక జిల్లాలో ఇంకొక తీరు, ఇదేం న్యాయం సార్. మీరు అన్నీ సమానంగా ఉన్నాయి అన్నారు గానీ అది తప్పు. దయచేసి మంత్రిగారు స్వయంగా పరిశీలిస్తే న్యాయం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్:- లోకల్ కండీషన్స్ అలా ఉంటాయి. అందువల్ల ఆ యొక్క తేడాలు వస్తున్నాయి.

శ్రీ బొత్స సత్యనారాయణ: -అధ్యక్షా, ఇందాక నేను చెప్పిన ప్రకారం ఏమిటంటే ప్రభుత్వం తాలూకు నిబంధనలు అవి. ఒకవేళ స్వంతంగా అంటే వారు చెప్పింది ఎంత వరకు నిజమో, ఎంతవరకు అబద్ధమో నేను వెరిఫై చేస్తాను. అక్కడున్న లబ్ధిదారులందరూ కలిసి మేం ఇంకో అయిదు వేలో పది వేలో ఎక్కువ పెట్టుకుంటాం, మాకు ఇంకా కొంచెం ప్లింత్ ఏరియా పెంచి మేం చేసుకుంటాం లేకపోతే చేయించండని కోరితే దానికి కూడా అంగీకరించిన సందర్భాలు ఉన్నాయి .

శ్రీ చేరుపల్లి సీతారాములు:-అక్కడ లోకల్ అధికారులు కూర్చుని ప్లాన్ చేశారో లేదో మీరు పరిశీలించండి.

Q.No. 58 (683) :

MR.CHAIRMAN :- I am going to next question. Next Question No. 58 is postponed at the request of the Member.

**మున్సిపల్ ఉపాధ్యాయుల క్యాడర్ సంఖ్య**

ప్రశ్న నెం. 59 (1233)

సర్వశ్రీ చుక్కా రామయ్య, దాచూరి రామిరెడ్డి, బాలసుబ్రమణ్యం విటపు, కె.ఎస్.లక్ష్మణరావు, ఎం .వి.ఎస్ .శర్మ, కచ్చా జార్జి విక్టర్, డా.కె.నాగేశ్వర్

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మునిసిపలు పాఠశాలలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు ఖాళీ మూలంగా బోధనా ప్రక్రియపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) మునిసిపలు పాఠశాలలో మంజూరైన ఉపాధ్యాయ పదవుల కేడరు సంఖ్య ఎంత? వాటిలో ఖాళీ పదవుల సంఖ్య ఎంత?

ఇ) ఆ ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :**

అ) లేదండి

ఆ) మంజూరైన కేడరు సంఖ్య 12,323, ఖాళీలు 4,542 ఉన్నాయి .

ఇ) జిల్లా ఎంపిక సంఘానికి ఖాళీలను ప్రకటించడం ద్వారా ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలను తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ దాచూరి రామిరెడ్డి:- నాకు ఇచ్చినటువంటి వ్రాత ప్రతిలో (అ) సమాధానం లేదండీ అని ఇచ్చారు. ఆ తేడా ఎందుకు వచ్చిందో మంత్రిగారు ఒకసారి చెక్ చేసుకోవాలి .

రెండవది ఈ రోజు మునిసిపల్ పాఠశాలల ఆజమాయిషీలో గతంలో ప్రతి విషయంలో విద్యాశాఖ వాళ్లు చూసేవారు. ఇప్పుడు మాకు సంబంధం లేదని చెప్పారు. మునిసిపల్ హెడ్‌మాస్టర్‌ల ప్రమోషన్ చేసేటప్పుడు ప్యానల్ కమిటీ అని ఉండి గతంలో DEO చేస్తున్నందువల్ల చాలా జాప్యం జరుగుతుంది. ఇప్పుడు DEO ప్రమేయం లేదు కాబట్టి సీనియారిటీ ప్రకారం ఏ రోజు ఇచ్చిన ఖాళీని ఆరోజు భర్తీ చేయడానికి మునిసిపల్ శాఖ చర్యలు తీసుకుంటుందా? అలాగే ఇతర ప్రమోషన్‌లు కూడా DEO తో సంబంధం లేదు కాబట్టి ఎప్పటికప్పుడు ప్రమోషన్‌లు ఇవ్వడానికి అభ్యంతరం లేదా?

మూడవది ఖాళీలు భర్తీ చేయడానికి పోయినసారి సెషన్‌లో మీరు మారు రూల్స్ కూడా ఇచ్చారు. ఆ రూల్స్ ప్రకారం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తారో, మీరు నోటిఫికేషన్ విడుదల చేయకుండా జిల్లా పరిషత్ వాళ్లందరినీ మునిసిపాలిటీలో తీసుకుంటున్నారు. అది మంచిది కాదు చాలా సమస్యలు ఉన్నాయి. డియస్‌సి నోటిఫికేషన్ ఈ రోజు పేపర్లో ఏప్రిల్‌లో ఇస్తున్నారని వ్రాశారు. మీ మునిసిపల్ టీచర్ల కోసం సెపరేట్ నోటిఫికేషన్ ఇస్తారా? ఎప్పుడిస్తారు?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం :- మునిసిపల్ స్కూళ్లలో పిల్లలు లేరన్న సాకుతో టీచర్ల పోస్టులు సంవత్సరాల తరబడి భర్తీ చేయడం లేదు. కానీ మునిసిపాలిటీలు ప్రారంభమైనప్పుడు జనావాసాలు ఉండేచోట పెట్టినటువంటి స్కూళ్లు ఇప్పుడు ఉండేవి ఎక్కువ భాగంగా. టౌన్ చాలా పెద్ద ఎత్తున పెరిగింది . బయట జనం వచ్చేశారు . ఈ స్కూళ్లను ఏమైనా అక్కడికి షిఫ్ట్ చేయడం ద్వారా లేదా కొత్త స్కూళ్లను అక్కడ పెట్టడం ద్వారా ఎక్కువ మందికి ఉపయోగపడే విధంగా ఈ స్కూళ్లను మార్చినట్లయితే ప్రతి మునిసిపాలిటీలో ఒక మ్యాపింగ్ చేసినట్లయితే చాలా అవసరాలు తీరుతాయి. ఇప్పుడున్న టీచర్లకు కూడా పని దొరికేటటువంటి పరిస్థితి ఉంది. అనంతపురం టౌన్‌లో అలాంటి ప్రయత్నాన్ని అక్కడున్నటువంటి టీచర్లు, అక్కడున్నటువంటి వాళ్లు చేసినందువల్ల చాలా మంచి ప్రయోజనం వచ్చింది. ప్రతి మునిసిపాలిటీలో ఇప్పుడు ఉండే స్కూళ్లన్నీ ఎక్కడున్నాయి అధ్యక్షా, ఎక్కడున్నాయంటే పెద్ద పెద్ద బజార్లలో లేకపోతే కమర్షియల్ సెంటర్లలో ఉండే పరిస్థితి వచ్చింది . పూర్వకాలంలో జనావాసాలు అక్కడ ఉండేవి. అందువల్ల ఖచ్చితంగా ఎక్కడ జనాభా ఉన్నారో అక్కడ బడి ఉండే విధంగా ఒక మ్యాపింగ్ చేయండి, అప్పుడు మునిసిపల్ స్కూళ్లకి ఇప్పుడు ఎంత మంది టీచర్లు పని చేస్తున్నారో అంతకు రెండింతలు, మూడింతలు అవసరం ఉంటుంది. మీరు మూడో వంతు టీచర్లు ఖాళీగా ఉన్నారని ఆ స్కూళ్లలో ఏ బోధనా సమస్య లేదని జవాబు ఇవ్వడం చాలా బాధాకరం. మునిసిపల్ స్కూళ్లు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయి. వాటి గురించి పట్టించుకోండి.

శ్రీ బి . మోహన్‌రెడ్డి :- అధ్యక్షా, మునిసిపల్ స్కూళ్లలో DEO కు సంబంధం లేకుండా మునిసిపాలిటీ వాళ్లు పోస్టు భర్తీ చేయడానికి అవకాశం లేదు. DEO గారు ఖచ్చితంగా కమిటీలో ఉండాలి . గతం నుంచి కూడా DEO గారే విధి విధానాలను సెలక్షన్ కమిటీలో ఉండి ఏ విధంగా భర్తీ చేయాలి, రూల్స్ ఏ విధంగా ఉన్నాయి అని DEO నే నిర్దేశించేవాడు. DEO కు లోబడి భర్తీ చేస్తారా లేకపోతే స్వయంగా మునిసిపల్ డిపార్టుమెంటు వాళ్లే భర్తీ చేస్తుందా?

శ్రీ యం.వి.యస్.శర్మ :- అధ్యక్షా, మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నదేమిటంటే విశాఖపట్నంలో 17 మునిసిపల్ హైస్కూల్స్ ఉంటే ఆ 17 హైస్కూల్స్ నేను నాలుగు రోజులు తిరిగాను అధ్యక్షా, ఆ స్కూల్స్‌లో 10 వ తరగతికి పరీక్షలకు ప్రిపేరు అవుతున్నటువంటి వాళ్లకు మ్యాథమేటిక్స్, ఇంగ్లీషు, తెలుగు ఇటువంటి సబ్జెక్టులకు కూడా టీచర్లు లేని పరిస్థితి ఉంది . ఈ పరిస్థితి రావడానికి కారణం దాదాపు ఎనిమిది, తొమ్మిది ఏళ్లుగా మునిసిపల్ స్కూళ్లలో టీచర్ల రిక్రూట్‌మెంటు జరక్కపోవడం అని నేను భావిస్తున్నాను. ఇప్పుడు వేకెన్సీలు ఫిలప్ చేద్దామని మంత్రిగారు చెబుతున్నారు చాలా సంతోషం అధ్యక్షా. అయితే ఈ వేకెన్సీలు నింపేదానికి రేపు డి.యస్.సి దాంట్లో వీళ్లను ఇంక్లూడ్ చేస్తున్నారా లేకపోతే మునిసిపల్ టీచర్ల ఖాళీలను భర్తీ చేయడానికి ప్రత్యేకమైన డి.యస్.సి ఏమైనా ప్రకటిస్తున్నారా, దాని షెడ్యూలు ఏమిటో తెలియజేయమని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, ఖాళీలు ఉన్న మాట వాస్తవం. కానీ ఖాళీలను పూర్తి చేసే అధికారం మాకు లేదు. డి.యస్.సి వారికి మేము కూడా వ్రాశాము, ఇది తమరికి కూడా తెలుసు. ఈ డి.యస్.సి అనేది నాలుగు సంవత్సరాలుగా వాయిదాలు పడుతూనే వస్తుంది. పాపం మంత్రిగారు ఎంత మంది టీచర్సును అపాయింట్ చేయాలనుకున్నా ఆమె ఉండగా ఈ డి.యస్.సి సెలక్షన్ జరుగలేదు. ఇప్పటికి కూడా జరిగితేనే చేయొచ్చు అయితే ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంటు ఏమిటంటే టీచర్సు లేని చోట వాలంటరీ ఆర్గనైజేషన్స్ విద్యా వాలంటరీ టీచర్సును పెట్టుకుని వారి

ద్వారా పెద్ద ఇబ్బంది లేకుండా చేయడానికి అవకాశం ఏర్పడింది, అందుచేత ఆ కార్యక్రమం కొనసాగుతోంది. అయితే గౌరవ సభ్యులు అడిగారు హెడ్‌మాస్టర్స్ ప్రమోషన్స్ ఇవ్వడానికి ఒక ప్యానెల్ కమిటీ ఉంది అధ్యక్షా, ఆ ప్యానెల్ కమిటీ మాత్రమే డిసైడ్ చేయాలి తప్ప మా మునిసిపాలిటీ వెంటనే చేయడానికి అవకాశం లేదు. రెండవది అధ్యక్షా, నేను ఒకటి చెప్పాను మీకు జి.ఓ లేదు కదా, లేకపోతే ఇంకేదో లేదు కదా అని, దానికి ప్యానల్ కమిటీ ఉంది అధ్యక్షా, ఏ పోస్టునైనా మేము ఫిలప్ చేయాలంటే దానికి కావలసిన ప్రొసీజర్ ఉంది. ఆ ప్రొసీజర్ ప్రకారమే చేయాలి, చేస్తే మా అవసరాన్ని బట్టి పైనాన్సు డిపార్టుమెంటు వారు ఒప్పుకోరు. ఫైనాన్సు డిపార్టుమెంటుకు వ్రాశాము. డి.యస్.సి కి కూడా వ్రాశాము . వారు మమ్మల్ని కొన్ని ఇన్‌ఫర్‌మేషన్‌లు కూడా అడిగారు. ఆ ఇన్‌ఫర్‌మేషన్ కోసం కూడా కొన్ని రికార్డులు సబ్‌మిట్ చేయడం జరిగింది. అందుచేత మీరు గౌరవ సభ్యులు మీరు జనవాసాలు ఉన్నచోట స్కూల్సు పెడితే బాగుంటుంది. అందుచేతనే స్ట్రెంతు తక్కువగా ఉంది అని అడిగారు. తప్పకుండా పరిశీలన చేసి జనవాసాలు ఉన్నచోటనే స్కూల్సు పెట్టడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని చెప్పి తమరి ద్వారా నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దాంట్లో తేడా వుంది అధ్యక్షా. 2006 డి.యస్.సి జరిగింది వాళ్లల్లోనుంచి మీరు మునిసిపల్ స్కూళ్లకు ఒక్కరిని కూడా నియమించుకోలేదు. అంటే ఆ డి.యస్.సి లో మాకు కూడా ఇన్ని పోస్టులు ఇవ్వమని మీరు అడగలేదు. అందువల్ల మీరు సెలక్ట చేయలేదు. అందువల్ల మీరు సపరేట్‌గా డి.యస్.సి పెట్టుకుంటారా? లేకపోతే 2008లో జరిగే డి.యస్.సీలో మా మునిసిపల్ సూళ్లలో ఇన్ని ఖాళీలు ఉన్నాయి, మాకు సెపరేట్‌గా సెలక్టు చేసి ఇవ్వమని మీరు అడుగుతారా, తేడా చెప్పకుండా మాకు ఇవ్వలేదు అని అంటే అది వాస్తవం కాదు కదా.

రెండవది మీరు చెప్పినట్లు ప్యానల్ కమిటీది కూడా కరెక్టే. ఆ ప్యానల్ కమిటీ సూళ్లు ప్రారంభం కాక ముందే సమావేశమై ఆ సంవత్సరంలో ఇచ్చే ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. మీరు ఏళ్ల తరబడి ఆ ప్యానల్ కమిటీ జరపకపోవడానికి మీ failure తప్ప అది రూల్స్‌తోటి వచ్చింది కాదు కాబట్టి వేసవి సెలవులలోనే ఆ ప్యానల్ కమిటీ పెట్టుకొని ఆ సంవత్సరంలో వచ్చే ఖాళీలు భర్తీ చేస్తారా?

మ.12.00

శ్రీ కోనేరు రంగారావు, మున్సిపల్ పరిపాలనా మరియు పట్టణాభివృభివృద్ధి శాఖ: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగారు. మీరు ఈ టీచర్లను భర్తీ చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకున్నారు. మీకేమన్న అధికారం వుందా, లేదా, లేదా అధికారం తెచ్చుకుంటారా, ఇప్పుడున్నటువంటి రూల్స్ ప్రకారం మేము డైరెక్టుగా సెలెక్టు చేయడానికి అవకాశం లేదు. ఆపేశారు. దానికి డి.యస్.సి. వుంది. ఆ DSC అనే దాన్ని, తమరికి ఇందాకే మనవి చేశాను. అనేక సందర్భాల్లో కోర్టుకు వెళ్లడం, స్టేలు తేవడం అది జరుగకుండా ఉండేటటువంటిది జరుగుతుంది. ఈ విషయములో మేము వేరే కమిటి గురించి, తమకు ఇందాకనే మనవి చేశాము. DSC వుంది. మాకు వేరుగా ఏమి చేయడానికి అవకాశం లేదు. మేము ఏదైనా ఖాళీలు వుంటే టీచర్లు కావాలనుకుంటే DSCకి వ్రాయవల్సిందే తప్ప మేమే డైరెక్టుగా మరి రిక్రూట్‌మెంటు చేసుకునే అధికారం లేదు. అలాంటిది ఏమైనా మేము మాకున్నటువంటి ఇబ్బందులను బట్టి చేయడానికి అవకాశం వుంటే పరిశీలన చేస్తాం. అంతేగాని ఇప్పుడున్నటువంటి రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ప్రకారం మా డిపార్టుమెంటుకు ఏ విధంగా కూడా

మేము డైరెక్టుగా టీచర్లను రిక్రూట్‌మెంటు చేసుకునే అధికారం లేదు. అయితే ఇబ్బంది లేకుండా విద్యా వాలెంటర్ల ద్వారా కార్యక్రమాన్ని నడుపుతున్నాం. అది కూడా sufficient అని మేము చెప్పం కాని, వున్నటువంటి అనేకమైనటువంటి కోర్టు litigations తేవడం వల్లనే మేము కూడా టీచర్లను రిక్రూట్‌మెంట్ చేసుకోలేకపోతున్నాం. అందుచేత మేమే నేరుగా రిక్రూట్‌మెంట్ చేసుకునే అధికారం లేదు. అలాంటి పరిస్థితులను పరిశీలన చేసి విద్యకు ఇబ్బంది లేకుండా విద్యా వాలెంటర్ల ద్వారా స్కూళ్లను నడుపుతున్నాం అని చెప్పి తమ ద్వారా మనవి చేస్తున్నాం.

Q.No. 60 (1169)

MR. CHAIRMAN : Next and last question is postponed at the request of the member. Now short notice question.

**సముద్రంలో చేపలు పట్టే మత్స్యకారులకు అంధత్వం**

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 8-ఎఫ్

సర్వశ్రీ బొమ్మిడి నారాయణరావు, నిమ్మకాయల చినరాజప్ప, దాడి వీరభద్రరావు, పల్లె రఘునాథరెడ్డి,

గౌరవనీయులైన పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) సముద్రంలో చేపలు పడుతున్న మత్స్యకారులకు 50 సంవత్సరాల వయస్సు వచ్చే సరికి కంటి చూపు మందగిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, అందుకు గల కారణాలను ప్రభుత్వం పరిశీలిస్తుందా?

(ఇ) అంధత్వాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటి?

పశుసంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ మండలి బుద్ధప్రసాద్) :

(అ) ప్రశ్నకు సమాధానం లేదండీ . అట్టి కేసులేవి ప్రభుత్వ దృష్టికి రాలేదు.

(ఆ) ప్రశ్నకు సమాధానం, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ప్రశ్న కు సమాధానం, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. నారాయణ రావు: అధ్యక్షా, మనకు దాదాపు 970 కిలోమీటర్ల తీర ప్రాంతం వుంది. ఈ తీర ప్రాంతంలో దాదాపు 25 లక్షల మత్సకారులు వాళ్ల వృత్తి చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. మత్సకారులు అనగానే మీకు తెలుసు. వారికి భుజం వుండాలి వల వేసుకోవడానికి . నడుము వుండాలి ఒక బుట్ట కట్టుకోవడానికి. చీకటి తలలు చీల్చుకుంటూ వెలుగురాక ముందే సముద్రంలోకి వెళ్లడం, ఆ సముద్ర వాతావరణానికి అలవాటు పడుతూ దాన్ని ఎదుర్కొంటు చేపలు పట్టుకోవడం, గట్టు మీదకు తేవడం, ఏ బార్యో గంపను నెత్తి మీద పెట్టుకొని బజారుకు తీసుకెళ్లడం జీవనోపాధి సరళి. ఈ పరిస్థితుల్లో నిత్యజీవనోపాధి సరళిలో ఉదయపు కిరణాలు ఉప్పు నీటి మీద పడి, ఆ పడిన తరువాత జరిగే రసాయనిక చర్య మూలంగా ఆ కిరణం మళ్లీ కంటికి తగలి వాళ్లు అంధత్వంకు గురవుతునాన్నారు.

మిస్టర్ ఛైర్మన్: నారాయణ రావు గారు మీరు ఉపన్యాసం ఇస్తున్నారా, లేదా ప్రశ్న అడుగుతున్నారా?

శ్రీ బి. నారాయణ రావు : మరి చెప్పాలి కద సార్. చెప్పకపోతే ఏలాగు. చెప్పడానికి నేను ఎక్కువ టైం తీసుకోవడంలేదు. దీనికి ప్రభుత్వం ఏమన్నా చర్య తీసుకుంటుందా. మా దృష్టికి రాలేదన్నారు. పత్రికల మూలంగా దేశ మంతా కూడా వాటిల్లో వచ్చింది. దీని మీద కొంత స్వచ్ఛంద సంస్థలు సర్వే చేశాయి. మత్స్యకారులంతా దీనికి గురవుతున్నారు కాబట్టి దీని మీద ప్రభుత్వం యొక్క చర్యలేమిటి, వాళ్లకు నివారణోపాయాలు ఏమైనా చేస్తున్నారా. చేసే ఆలోచన ఏమైనా ఆలోచన ఉందా అని చెప్పేసి గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ మండలి బుద్ధప్రసాద్ : అధ్యక్షా, సముద్రంలో చేపల వేట చేసే మత్స్యకారులకు 50 సంవత్సరముల పైబడిన తరువాత కంటి దృష్టిలోపం అంటే కంటికి సంబందించిన సమస్యలు వస్తున్నాయనే విషయం ఇప్పటి వరకు ప్రభుత్వం దృష్టికి రాలేదు. అయినప్పటికి ఈ విషయం వైద్య మరియు ఆరోగ్య శాఖ వారితో చర్చించడం జరిగింది. వాళ్లకు ఇంతవరకు ఇలాంటి సంఘటనలురాన ట్లు ప్రభుత్వం దృష్టికి తెలియజేశారు. సర్వ సాధారణంగా 50 సవత్సరాలు పైబడిన వ్యక్తులకు మత్స్యకారులైనా, ఎవ్వరికైననూ కంటిలో పొర ఏర్పడి అంటే cataract శుక్లం ఏర్పడి దృష్టి మందగించునని వైద్యులు, వైద్య శాఖకు చెందిన అధికారులు తెలియజేయడం జరిగింది. అయితే చేపల ఉత్పత్తుల్లో ప్రత్యేకించి విటమిన్-ఎ సమృద్ధిగా వుంటుంది. అందుచేత విటమిన్- ఎ కంటి ఆరోగ్యానికి సహకరిస్తుంది. చేపల ఆహారం ఎక్కువగా తీసుకున్న వారికి కంటికి సంబందించిన వ్యాదులు సాదారణంగా తక్కువగా వుంటాయని చెప్పి మా శాఖాధికారులు అభిప్రాయపడ్డారు. ఏదైనా సాదారణంగా మత్స్యకారులకు ఏమైనా సమస్యలు వచ్చినపుడు స్థానిక మత్స్యకారుల సహకార సం ఘ ప్రతినిధులు గాని లేకపోతే చేపలను వేటాడే పడవల యజమానులు గాని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తుంటారు. అంతేగాకుండా ఇటీవల ఈ మత్స్యకారుల గ్రామాల్లో చాలా స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. వారందరిని కూడా హైదరాబాదుకు పిలిపించి వారి సమస్యలపై సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. వారి సమస్యలపై ప్రభుత్వం సుధీర్ఘంగా చర్చించి, దాదాపు 70, 80 మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. వారు కూడా ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకురాలేదు. కానీ, ఈ రోజు ఈ సభ ద్వారా గౌరవ సభ్యులు, బొమ్మిడి నారాయణరావు గారు ఈ విషయాన్ని ప్రస్తావించారు గనుక ఈ విషయం పై తప్పని సరిగా మేము ఇంక సమగ్రంగా పరిశీలించి వైద్య శాఖతో ఆలోచించి తగు చర్యలు చేపట్టె కార్యక్రమం కూడా చేస్తాము. ఎందుకంటే నేను కూడా మత్స్య కారుల ప్రాంతం, తీర ప్రాంతానికి సంబంధించిన శాసన సభ్యుడిని. నిత్యం మత్స్యకారుల గ్రామాలల్లో తిరుగుతున్నప్పుడు, ఏ మత్స్యకారుడు కూడా ఈ విధమైన పరిస్థితి వుందని చెప్పి తెలియజేయలేదు. అంతేకాదు, ప్రత్యేకించి ఇటీవల ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ప్రతి నియోజకవర్గంలో కూడా వైద్య, ఆరోగ్య శిబిరాలను కూడా నిర్వహిస్తు వస్తున్నాం. అప్పుడు కూడా ప్రత్యేకించి ఈ వేటకు వెళ్లడం వల్లనే మాకు ఈరకమైన సమస్యలు వస్తున్నాయన్న విషయాన్ని ఎవరూ కూడా తెలియజేయలేదు. అయితే, ఇది గౌరవ సభ్యులు, బి.నారాయణ రావు గారు, వారు కొన్ని క్రొత్త విషయాలను చెప్పారు. ఉదయపు కిరణాల వలన ఈ కంటి జబ్బులు వస్తున్నాయని, దానిపై తప్పనిసరిగా పరిశీలించి, తగు చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నారాయణ రావు : సార్, మీకు రెండు విషయాలు ఒకటి, డాక్టర్లు, నిష్ణాతులు, దాని మీద పరిశోధన చేశారు సార్, వాళ్లకు సహజంగా వచ్చే అంధత్వం కాదు. సహజంగా 40 సంవత్సరాలు వచ్చిన వారికి, అంధత్వం వస్తుంది. అంతే కాదు. అధికారంలోకి వచ్చినోళ్లకు కూడా అంధత్వం వస్తుంది అది వేరు. దానికి నివారణ లేదు. దీనికి నివారణ వుంది. దయచేసి మీరు నాకు కొంచెం మాట్లాడే అవకాశం ఇవ్వండి. నా ఆవేదన సభ ముందు వుంచనివ్వండి. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో వున్నారు. ఆయన డాక్టరు. అందుకనే ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాను. డాక్టరు గారు, మత్స్యకారులకు న్యాయం చేయండి.

మిస్టర్ ఛైర్మన్: నారాయణరావు గారు మీరు రాలేదని పరేషాన్ చేస్తారు. మీరు వచ్చిన తరువాత ఇట్ల inspire అవుతారు. ఏమి చేయాలి . రెండు విధాలుగా ఇబ్బంది వుంది.

శ్రీ బి. నారాయణ రావు : ఈ విషయం మీద మీరు పరిశోధన చేసి వాళ్లకు న్యాయం చేకూర్చమని అధ్యక్షుల ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మండలి బుద్ధప్రసాద్ : అధ్యక్షా, బి.నారాయణరావు గారు ఈ విషయాన్ని ఎపుడు కూడా చెప్పలేదు. చాలా సార్లు వారితో చర్చిస్తూవుంటాం. ఒకవేళ ఇలాంటి సమస్య వుంటే ఇది అందరం కూడా ఆలోచించాల్సినటువంటి విషయం. నేను కూడా ఈ సమస్యపై నా దృష్టికి వచ్చిన తరువాత వైద్య శాఖ డైరెక్టరు గారితో మాట్లాడటం జరిగింది. వారు కూడా ఈ సమస్య పై వారి దృష్టికి రాలేదని చెప్పడం జరిగింది. అయిననూ దీనిపై సమగ్రమైన పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

**చేతిబోర్లకు నిర్వహణ ఛార్జీలు**

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 8c
శ్రీ బి. చెంగలరాయుడు :

గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) చేతి బోరు ఒక్కంటికి రూ. 600/-ల నిర్వహణ ఛార్జీలను నిర్ణయించిన విషయం, అవి గత 10 సంవత్సరాల నుండి కొనసాగిస్తున్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, నిర్వహణ ఛార్జీలను పెంచేందుకు ప్రతిపాదన ఏదైనా వున్నదా?

గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)
(అ ) సార్, అ ప్రశ్నకు సమాధానం అవునండి.
(ఆ ) ఆ ప్రశ్నకు సమాధానం అవునండి, నిర్వహణ ఛార్జీలను పెంచే ప్రతిపాదన పరిశీలనలో వుంది.

శ్రీ బి.చెంగల రాయుడు : అధ్యక్షా, 1975 లో 450/- రూపాయలు వున్నటువంటి maintenance charge ని 2000 వ సంవత్సరములో 600/- రూపాయలకు చేశారు. 2000 సంవత్సరం నుంచి వాటిని పెంచిన పరిస్థితి ఎక్కడా కూడా కనబడలేదు. అయినప్పటికి కూడా ఈ

ఐరన్ కాస్టు బాగా పెరిగింది. దాన్ని, ఈ maintenance cost double చేస్తే, ఈ Rural Water Supply కి మనం సహాయం చేసిన వాళ్లం అవుతామని చెప్పి నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకో ముఖ్య విషయం.

మ.12.10

ముఖ్యమంత్రిగా డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు రాగానే వర్షాలు బాగా పడిన సంగతి మనకు తెలిసిందే. ఆ వర్షాలు పడటం వల్ల గ్రౌండు వాటర్ లెవెల్ కూడా బాగా పెరిగింది. రిగ్ ఓనర్స్ అందరూ బాధ పడుతున్నారు బోర్సు వేసుకోడానికి అవకాశం లేదని. ఉన్న బోర్సుని మెయింటెనెన్సు చేయడానికి అధికారులకు కష్టం అవుతోంది. ఎక్కువ నిధులు కేటాయించినప్పటికీ అవి ఖర్చు కాలేదు బోర్లు వేయడానికి. ఇప్పుడైనా ఎక్కువ శ్రద్ధ చూపించి, హేండ్‌పంప్ సెట్సు ఖరీదు పెంచి, ఉన్న వాటిని ఫిబ్రవరి నుంచి స్టార్టు అయ్యాయి, వీటిని యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇది రూ.425 ఉండేది. 1994వ సంవత్సరంలో దీనిని రూ.600 చేయడం జరిగింది. 1994లో చేశారు. అప్పటి నుంచి పెంచమని అడిగిన పరిస్థితి రాలేదు. గత సంవత్సరం నుంచి ఎస్‌సిల నుంచి రిప్రజెంటేషన్సు వచ్చాయి ఈ ఎమౌంటు పెంచాలని. బయటి నుంచి రిప్రజెంటేషన్సు ఎస్‌సి లవి ఇమీడియెట్‌గా రిపోర్టు పంపించమని చెప్పాము. రిపోర్ట్సు వెయిటింగులో ఉన్నాయి. కొంతమంది రూ.850 చెయ్యమని, మరి కొందరు రూ.1000 చెయ్యమని అడిగేరు. 22 మంది ఎస్‌సిలకు సంబంధించి సమాచారం ఇంకా రాలేదు. అది వచ్చేక ప్రభుత్వం పరిశీలన చేసి అది ఎంతమేరకు పెంచడానికి అవకాశం ఉందో చూసి తప్పకుండా పెంచేలా చూస్తుందని తెలియజేస్తున్నాను. దీనిలో ఒకటుంది. ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన వారు చాలా మంది ఉన్నారు. దీనిలో 50 శాతం గ్రామ పంచాయతీలు పెట్టుకోవాలని జీవోలో ఉంది. గ్రామ పంచాయతీలు 50 శాతం పెట్టుకునే పరిస్థితి లేదు. రూ.600 లు గవర్నమెంటు ఇచ్చే దానిలో రూ. 300 గ్రామ పంచాయతీలు పెట్టుకోవలసిన పరిస్థితి. ఎవరూ మ్యాచింగ్ గ్రాంట్ రూ.300 పెట్టడం లేదు. దీనికి సంబంధించి వచ్చే 12వ ఫైనాన్సు కమిషన్ గ్రాంటులో 50 శాతం గ్రామ పంచాయతీలు పెట్టుకోకపోతే ప్రభుత్వం జమ చేసుకునే ఆలోచనలో ఉందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు : ఈ జీవో వచ్చినప్పటికీ బోర్సు ఉన్నాయి కానీ హెచ్‌పి సెట్సు లేవు. ఒక్కొక్క హెచ్‌పి సెట్ రిపేరుకు రూ. 3.5 వేల నుంచి రూ.5 వేల వరకూ ఖర్చు అవుతుంది. ఇవి గ్రామ పంచాయతీలే భరించుకుంటున్నాయి. హేండ్ పంప్ మెయింటెనెన్సుకు తప్పనిసరిగా ప్రభుత్వమే భరించే విధంగా కోరుతూ సభ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : హేండ్ బోర్సుకు సంబంధించి మెయింటెనెన్సుకి డివల్యూషన్ ఆఫ్ పవర్స్ మొన్న వచ్చాయి. 2004వ సంవత్సరంలో మండలాలకు హేండోవర్ చేయడం జరిగింది. బోర్సుకు సంబంధించి మెయింటెనెన్సు మొత్తం ఎమౌంటు మండలాలకు ఇష్యూ చేస్తున్నాం కాబట్టి, వీటి మెయింటెనెన్సు, హేండ్ పంప్సు విషయాలు మండలాలకు చెందిన ఎంపిడివోలు చూసుకోవడం జరుగుతుంది. కాబట్టి దీని నిర్వహణ బాధ్యత ప్రభుత్వం వద్ద లేదని తెలియజేస్తున్నాను.

**సభా సమక్షంలో ఉంచిన పత్రము**

A copy of the Andhra Pradesh Electricity Regulatory Commission (Appointment of Vidyut Ombudsman and Terms and Conditions of Service) Regulation, 2007 (Regulation no. 2 of I2007) in compliance with Section 182 of the Electricity Act, 2003.

MR. CHAIRMAN : The House is adjourned for tea for 15 minutes.

(At 12.00 noon, the House was adjourned for tea for 15 minutes.)

మ.12.40

(టీ విరామానంతరం సభ మ. 12.42ని. లకు తిరిగి సమావేశమయింది. )

( మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

<u>స్పెషల్ మెన్షన్</u>

**దేవాదుల ఎత్తిపోతల పథకం గురించి**

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా నిన్న దేవాదుల ట్రయల్ రన్ తీసుకున్నారు. దురదృష్టవశాత్తు అది ఫెయిల్ అయింది. పైపులు బద్దలైనట్లు వార్తలు వచ్చాయి. టీవీల్లో చూశాము. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా, నెల రోజుల క్రితమే చూసి వచ్చాము. టెక్నికల్ పర్సన్స్‌తో ఆనాడు, దీంట్లో నాణ్యత ఏమిటి? కెపాసిటీ ఏమిటి, లిఫ్ట్ చేయగల్గుతుందా, అని అడిగినప్పుడు ఇబ్బంది ఏమీ ఉండదని వారు చెప్పారు. మరి ట్రయల్ రన్‌లో మూడు పైపులు పగిలి పోయాయి ఏదో తాత్కాలికమ్మె ఉండవచ్చు. I do not know the technical difficulties. ఆందో ళన మాత్రం వ్యక్తం చెస్తున్నాము. వందల కోట్ల రూపాయలు ఖర్చు చెసి తెలంగాణా ప్రాజెక్టులకు నాందిగా దీన్ని భావిస్తున్నాము. ఇతర లిఫ్ట్‌లను కూడా ఇటువంటి టెక్నిక్స్‌తోనే చేస్తున్నారు. దీంట్లో జరి గిన లోపాలుసరిచేస్తు బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం సరిగా స్పందించకపోవడం,స్టేట్‌మెంట్ కోసం వారే అటువంటి దానిపైన.....

శ్రీ సింగం బసవపున్నయ్య : తెలంగాణా ప్రాంతం అనకుండా మన రాష్ట్ర ప్రాజెక్టులు అనవచ్చు కదా.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అనవచ్చు. నాకు అభ్యంతరం కలేదు. ఇప్పుడు జరిగింది, ఇటు వంటి ప్రయత్నం చేసేది తెలంగాణా ప్రాంతంలో.. లిఫ్ట్స్ ఈ తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి. న్యాచు రల్ గ్రావిటీ లేదు. ఎత్తి పోస్తే కాల్వల ద్వారా పోయేది లేదు. ఏ లిఫ్ట్ అయితే మనం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామో, ఆ లిఫ్ట్‌కే ఇటువంటి పరిస్థితి వచ్చింది. దీన్ని రెక్టిఫై చేస్తే మంచిది. ప్రజలయొక్క ఆందోళనకు పరిష్కారం దొరకాలి.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో దేవాదులఎత్తిపోతల పథకం అతి పెద్దదైనది. దీని మూలంగా ఉత్తర తెలంగాణాలోని రెండు మూడు జిల్లాలకు లాభదాకంగా ఉంటుంది. అయితే, ఈ రోజు పేపర్‌లో చూశము. ఇటువంటి అతి ముఖ్యమైన ప్రాజెక్టులువేలాది కోట్లాది రూపాయలు ఖర్చు

చేస్తే ప్రభుత్వం నిర్మిస్తున్న సందర్భంలో మరి ప్రారంభదశలో పైపులైన్స్‌కి పగుళ్లు పడడం, బ్లాస్ట్ కావడం చూస్తే, ఈ ప్రజా ధనం దుర్వినియోగం జరుగుతుందా అనే అనుమానం అందరికి వస్తోంది. గతంలో చాలా సందర్భాల్లో బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా మా పార్టీ ఉండి, మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు స్వయంగా గత సంవత్సరం ఈ దేవాదుల ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. గౌరవ శాసన సభ్యులు కూడా వెళ్లి చూశారు. ఆ రోజే నాణ్యతా లోపాలు కనిపిస్తున్నాయని చెప్పాము. సరైన అజమాయిషీ లేదని చెప్పాము. అయితే, ఇటువంటి అక్రమాలు, అవినీతి, లోపభూయిష్టమైన పని జరుగుతుంటేఅక్కడ చూసే వారు ఎవరు. Is there any mechanism ? కాంట్రాక్టర్స్ ఏమి చేస్తున్నారు. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ మధ్య బడ్జెటులో రూ. 16500 కోట్లు ఇరిగేషన్‌కి కేటాయించారు. బాగానే ఉంది. మీరు కేటాయించిన సొమ్ము ద్వారా జరిగే పనులు పర్‌ఫెక్ట్‌గా అయ్యే విధంగా అజమాయిషీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. జరిగిన అక్రమాల గురించి, అవినీతి గురించి, లోపభూయిష్టమైన పనులు పర్యవేక్షించడానికి ఒక హౌజ్ కమిటి వేయాలని కోరుతున్నాను. లేకపోతే గతంలో మా జిల్లాలో ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉంది. అది వర్షానికి కొట్టుకుపోయే పైపులన్నీ. అక్కడ టిప్పర్లు, లారీలు అన్ని కొట్టుకుపోయాయి. అక్కడే డ్రైవర్స్ ఉండి ఉంటే చనిపోయే వారు. అదృష్ట వశాత్తు వారు భోజనానికి వెళ్లారు. కాబట్టి ఇటువంటి నాసిరకమైన పనులు జరుగ కుండా, భవిష్యత్తులో పర్‌ఫెక్ట్‌గా పనులు అజమాయిషీతో జరగాలి. అధికారులు విజిట్ చేసే పైపులు సరిగా లేవని రిజక్ట్ చేశారు. రిజక్ట్ చేసిన పైపులను అక్కడే ఉథారు. అధికారులు రిజక్టు చేసినప్పుడు వారు తీసివేయకుండా అక్కడే ఉంచడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. దీనిపై విచారణ జరిపించాలని మంత్రి గార్ని కోరుతున్నాను. దీని విషయంలో హౌస్ కమిటి వేయాలని కోరుతున్నాను.

మ. 12.50

MR. CHAIRMAN : Discussion U/r 311 on "Widening of road between Pitlam 'X' Roads (Hyderabad) and Boggu is postponed of the request of the members.

శాసన మండలి రూల్ 311 క్రింద సభా దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల అంశము. ఎస్.సి. మరియు ట్రైబల్ సబ్‌ప్లాన్ అమలుకోసం నోడల్ ఏజన్సీ ఏర్పాటు గురించి.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు స్టేట్‌మెంట్ చేసిన తర్వాత నాకు అవకాశం ఇవ్వవలిసందిగా కోరుతాను.

శ్రీ పిల్లి సుభాస్ చంద్ర బోసు : అధ్యక్షా, షెడ్యూల్డు కులాల ఉప-ప్రణాళిక (ఎస్‌సిఎస్‌పి) అమలు కోసం నోడల్ ఏజెన్సీ పై ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు 311 వ నియమం నెం . 72 కింద చేస్తున్న వివరణ చేస్తున్నాను.

షెడ్యూల్డు కులాల ప్రత్యేక అంశ ప్రణాళికను ఎస్‌సిఎస్‌పిగా పేరు మార్చి, పంచాయతీరాజ్ సంస్థల సాధారణ నిధులలో 15 శాతానిన కేటాయిస్తూ 60 దశకం నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది. ఈ పథకానిన 1972 వ సంవత్సరంలో మునిసపాలిటీలన్నింటికీ

విస్తరింపజేయడం జరిగింది. 1975-76 సంవత్సరం నుండి అన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్న శాఖలన్నింటికీ విస్తరింపజేయడం జరిగింది.

ఎస్‌సిఎస్‌పిని రూపొందించడానికి, సంబంధిత శాఖలతో ఆ విషయాలను సమీక్షించడానికి, జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గా ఒక జిల్లాస్థాయి కమిటి పని చేస్తుంది. ఈ 3 నెలలకొకసారి సమావేశం కావాలి. షెడ్యూల్డు కులాల ఉప-ప్రణాళికను పర్యవేక్షించడానికి ఎస్‌సిఎస్‌పి కింద కార్యక్రమాల అమలును వేగిరపరచడానికి సూచనలను, సలహాలను ఇవ్వడానికి వీలుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా ప్రణాళికా, ఆర్థిక, పంచాయతిరాజ్, సాంఘిక సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా వశుండే ఒక ఉన్నతస్థాయి సమన్వయ కమిటీ కూడా వుంది.

2001, జనాభా లెక్కలను అనుసరించి, రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాల జనాభా దామాషాలో 2006-07 సంవత్సరం నుండి అన్ని వశాఖల ప్రణాళికా నిధులలో ఎస్‌పిఎస్‌పి కోసం కేటాయించే నిధులను 15 శాతం నుండి 16.2 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. (7.11.2005 తేదీగల ప్రణాళిక (XVIII) శాఖ జీవో ఎంఎస్ నెం . 17 ).

షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికల అమలు తీరును అధ్యయనం చేయడం కోసం మహారాష్ట్ర రాష్ట్రానికి ఒక ఈఅధికారుల బృందాన్ని పంపగలమని గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. తదనుసారరగా 2007, జూన్ 15,16 తేదీలలో ఇద్దరు శాసన సభ్యులతో ఒక అధికారుల బృందం మహారాష్ట్రలోని పూణేను సందర్శించింది.

గౌరవ ముఖ్య మంత్రి గారి అధ్యక్షతన ఒక అపెక్స్ కమిటీని ఏర్పాటు చేస్తూ 18.9.2007 తేది సాంఘిక సంక్షేమ శాఖ జీవో ఎంఎస్ నెం 77 లో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ అపెక్స్ కమిటీ షెడ్యూల్డు కులాలఉప ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికలను ఒక రెగ్యులరు ప్రాతిపదికపై ఉన్నత స్థాయిలో సమీక్షించి, పర్యవేక్షిస్తుంది. అమలు ఏజెన్సీలన్నింటికీ అవసరమైన మార్గదర్శకాలను అందిస్తుంది.

షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికల కోసంఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం, 5-11-2007 తేది సాంఘిక సంక్షేమ (ఎస్‌సిపి-1) శాఖ జివోఎంఎస్ నెం . 117లో ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నోడల్ ఏజెన్సీకి సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల మంత్రులు ఛైర్మన్లు గాను, సంబంధిత శాఖల అధికారులు సభ్యులుగాను 5ంటారు.

ఈ నోడల్ ఏజెన్సీ ప్రతి రెండు నెలలకు ఒక సారి నిదుల కేటాయింపు చేసిన వ్యయం, ఎస్‌సిఎస్‌పి అమలు వంటి విషయాలను సమీక్షించి,పర్యవేక్షిస్తుంది. ఎస్‌సిఎస్‌పి కోసం "789" ఖాతా పద్దు కింద కేటాయించిన నిధులను ప్రభుత్వ శాఖలన్నీ ఖర్చు చేసేలా చూస్తుంది.

షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక (ఎస్‌ఎస్‌పి) , గిరిజన ఉప ప్రణాళిక(టిఎస్‌పి) కనీసం నోడల్ ఏజెన్సీలోని సభ్యులకు అదనంగా ఆర్థికశాఖ కార్యదర్శి/ముఖ్య కార్యదర్శి/ ప్రత్యేక, ప్రధాన కార్యదర్శిని ఈ రెండు ప్రణాళికలలో నోడల్ ఏజెన్సీ సభ్యునిగా చేస్తూ ప్రభుత్వం 8.11.2007 తేదీ సాంఘిక సంక్షేమ శాఖ జీవో ఎంఎస్ నెం . 118 లో ఉత్తర్వులను జారీ చేసింది.

నోడల్ ఏజెన్సీ మొదటి సమావేశం గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షతన 10.12.2007 తేదీన జరిగింది.

ఆ సమావేశంలో శాఖలన్నీ ఎస్‌సిఎస్‌పి కింద తప్పనిసరిగా 16.2 శాతం మొత్తం కేటాయించవలసిందని ఇప్పటికే చేసిన రీ-అప్రొప్రియేషన్లను 2007-08 సంవత్సరపు సవరించిన ఈఅంచనాలలో చేర్చవలసిందని ఆర్థిక శాఖను కోరాయి. రో కింది శాఖలు పేర్కొన్నట్లుగా మొత్తాలను ఇదివరకే రీ-అప్రొప్రియేట్ చేశాయి.

| వరుస సంఖ్య | శాఖ | అసలు కేటాయింపు | రీ అప్రొప్రియేట్ చేసిన మొత్తం | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | బలహీన వర్గాల గృహ నిర్మాణ శాఖ | 1067.69 | 371.05 | 1438.74 |
| 2. | సహకార శాఖ | -- | 10.83 | 10.83 |
| 3. | సమాచార,పౌర సంబంధాల శాఖ | 75.00 | 6.0 | 81.00 |
| 4. | మత్స్య పరిశ్రమల శాఖ | 68.00 | 100.00 | 168.00 |

కొన్ని శాఖలు "789" పద్దు కింద 2007-08 సంవత్సరం ప్రణాళికలో, 2008-09 సంవత్సరం శాఖాపరమైన బడ్జెటు అంచనాలలో కేటాయింపులు చేస్తూ 16.2 శాతం మేరకు ప్రణాళికా నిధులను ఇంకా రీ-అప్రొప్రియేట్ చేయవలసి ఉన్నట్లు సమావేశంలో గమనించడం అయింది. రీ-అప్రొప్రియేషన్లపై తీసుకున్న చర్యల నివేదికలను సమర్పించవలసిందని సంబంధిత శాఖాధిపతులను కోరడమయింది.

అపెక్స్ కమిటీ మొదటి సమావేశం 11-12-2007 తేదీన గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగింది. షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళికను (ఎస్‌సిఎస్‌పి)ని, గిరిజన ఉప-ప్రణాళికను(టిఎస్‌పి)ని సమీక్షించి, ఎస్‌సిఎస్‌పి కింద కేటాయింపును, 2008- 9 సంవత్సరం బడ్జెటు అంచనాల ప్రకారం, 16.2 శాతం మేరకు చేసేటట్లు చూడవలసిందని శాఖల ఆదేశాలను ఇవ్వడమయింది.

అపెక్స్ కమిటీలో శ్రీ దారా సాంబయ్య, శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద రావు ఎమ్మెల్యేలు డా. కె. రవిబాబు ఎమ్మెల్యే గారలను సభ్యులుగా నామినేట్ చేస్తూ ప్రభుత్వం 29-1-2008 తేదీ నాటి సాంఘిక సంక్షేమ (ఎస్‌సిపి-1) పశాఖ జీవో ఎంఎస్ నెం 11 లో ఉత్తర్వులు జారీ చేసింది.

కార్యదర్శులు/ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతుల కోసం షెడ్యూల్డు కులాల ఉప-ప్రణాళిక (ఎస్‌సిఎస్‌పి) పై 13-2-2008 వ తేదీన హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇండియన్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎకనమిక్స్ సంయుక్తంగా ఒక వర్కుషాపును డా. ఎం .సి.ఆర్.హెచ్.ఆర్.డి. సంస్థలో నిర్వహించాయి.

2006-07 సంవత్సరంలో మొత్తం ప్రణాళిక వ్యయం రూ. 20,000.00 కోట్లకు గాను ఎస్‌సిఎస్‌పి వ్యయం రూ. 1557.65 కోట్లుగా వుండి, ఇది మొత్తం వ్యయం 12.63 శాతంగా వుంటుంది. మొత్తం ఖర్చు రూ. 18209.85 కోట్లకు గాను ధ ఎస్‌సిఎస్‌పి కింద ఖర్చు రూ. 1269.37 కోట్లుగా వుంటూ, ఇది మొత్తం ఖర్చులో 13.01 శాతంగా వుంటుంది.

మొత్తం ఖర్చు రూ. 9980.44 కోట్ల మొత్తానికి గాను ఎస్‌సిఎస్‌పి కింద 31.10.2007 వరకూ చేసిన ఖర్చు రూ. 1119.13 కోట్లుగా వుంటూ ఇది మొత్తం ఖర్చులో 13.16 శాతంగా వుంటుంది. ఇది రాష్ట్రంలో ఎస్‌సిఎస్‌పి ని ప్రారంభించినప్పటి నుండి ఇది అత్యధిక మొత్తం . నోడల్ ఏజెన్సీ తర్వాంత సమావేశం 27.2.2008 వ తేదీన జరగవలసి వున్నందున , ఆ తేదీ నాటికి శాఖలన్నింటి కేటాయింపులు, రీ-అప్రొప్రియేషన్ ఖర్చులపై పూర్తి సమాచారం తెలుస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికిలక్ష్యాలను (16.2 శాతాన్ని ) చేరుకోగలమని ఆశించడం అయింది.

నిధుల మళ్లింపు విషయమై ఎటువంటి సమాచారం ప్రభుత్వ దృష్టికి రాలేదు.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి ల నోడల్ ఏజెన్సీల విషయమై చాలా కాలంగా చాలా పోరాటాలు జరిగాయి. ముఖ్యంగా ఇందులో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు శ్రీ బి.వి. రాఘవులు నిరాహార దీక్షలు జరిపారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు అందుకు మద్దతుల ఇచ్చాయి. ప్రభుత్వం ఈ నోడల్ కమిటీ వేసినందుకు చాలా సంతోషం. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఇదే సందర్భంలో 16.2 శాతం నిధులను నోడల్ ఏజెన్సీలకు కేటాయించవలసిన అవసరం ఉంది. గౌరవ మంత్రి గారు కొన్ని లెక్కలు చెప్పారు. బలహీన వర్గాల గృహ నిర్మాణ శాఖ, సహకార శాఖ తదితర సంబంధిత శాఖలు ఉన్నట్లు వారు ఎస్‌సి, ఎస్‌టి డబ్బు గురించి లెక్కలు చెప్పారు. కానీ నోడల్ ఏజెన్సీలకు సంబంధించి మంచి ఉద్దేశ్యమే. 16.2 శాతం ఉన్న నోడల్ ఏజెన్సీలకు కమిటీని అడగడం జరిగింది. దాని ద్వారా నిధులు ఖర్చు చేస్తేనే దానికి న్యాయం జరుగుతుంది. ఇరిది ఇదివరకు కూడా వివిధ శాఖల కింద కేటాయించిన నిధుల ఖర్చు గురించి లెక్కలు చెప్పారు. కాని అసలు ఉద్యమాలు చేసిన ఉద్దేశ్యం వేరు, కమిటీ వేసిన ఉద్ద్యేం వేరు. ప్రభుత్వం మాత్రం పాత పద్ధతిలోనే లెక్కలు చెబుతున్నది.

మ.1.00 to 1.10

దీని వల్ల ఏవిధమైన ఉపయోగం జరగదనేది మాకు ఉన్న అభిప్రాయం. ఇవే డబ్బుల్ని ఆ నోడల్ ఏజన్సీ ఆ కమిటీకి అప్పగిస్తే, దాని ద్వారా ఖర్చు పెట్టవచ్చు. దాని వల్ల ఉపయోగం జరుగుతుంది. ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్షా చేయండానికి తగిన విధంగా ఉపయోగపడుతుందననేది మాకు ఉన్న అభప్రాయం. ఆ విధంగా కాకుండా మళ్లీ పాత పద్దతుల్లో చెప్పడం వల్ల ఇప్పుడు వేసేటువంటి నోడల్ ఏజన్సీ దీనికి సంబంధించి ఏవిధమైన ప్రయోజనం ఉండదు. ఇప్పటికే గత పది సంవత్సరాల నుంచి లెక్కేస్తే రు.16,100 కోట్లు, గిరిజనులకి, దళితులకు సంబంధించిన నిధులన్నీ ప్రక్కత్రోవ పట్టానాయి, సక్రమంగా ఖర్చు కాలేదు, నిధులు కేటాయించడమే తక్కువ, కేటాయించిన నిధులు కూడా సకాలంలో ఖర్చు పెట్టకపోవడం, నిధులను మిగిలించడం.

దానివల్ల గిరిజనులకు, దళితులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. ఈ విషయంలో అనేక స్వచ్ఛంద సంస్థలు, ఇతర రాజకీయ పార్టీలు కూడా ఆందోళన చెందినవి. కాని, మళ్లీ ఇవాళ్ల, అదే పద్ధతి ఈ సమాధానంలో అగపడుతున్నది. ఆ పద్ధతి కాకుండా నిజంగా ప్రభుత్వం వేసిన కమిటీ యొక్క ఉద్దేశానికి అనుగుణంగా, ఈ డబ్బులన్నీ ఆ సంస్థకు కేటాయించడం, ఆ సంస్థ ద్వారానే ఖర్చు చేయడం, ఆ సంస్థ ద్వారా అజమాయిషి చేయడం అనేది జరగాలి. ఆ విధంగా చేస్తేనే దానికి న్యాయం జరుగుతుంది, లేకపోతే అన్యాయం జరుగుతుందనేది మాకున్న అభిప్రాయం. ఈ విషయంలో మంత్రిగారు తమ అభిప్రాయం తెలియచేయాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, ఈ షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక క్రింద నిధులు కేటాయిస్తూ, ఖర్చులను కూడా పర్యవేక్షించడానికి ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయాలని, శాసన సభలోను, శాసన సభ వెలుపల కూడా, అనేక దళిత సంఘాలు, దళిత నాయకులు కూడా పెద్దఎత్తున ఆందోళన చేసిన సంగతి నేను కూడా అంగీకరిస్తున్నాను. కాని ఇక్కడ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా షెడ్యూల్డు కులాలకు సంబంధించి వారికి పూర్తి స్థాయిలో న్యాయం జరగాలని. ప్రణాళికా కమీషన్ ఆదేశాల ప్రకారంగా మన రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డు కులాల జనాభాకు తగ్గట్లుగా, షెడ్యూల్డు కులాలకు 16.2 శాతం, అదేవిధంగా షెడ్యూల్డు తెగలకు 6.7 శాతం ఖచ్చితంగా నిధులు వారికి కేటాయించడంతోబాటు, ఖర్చులను కూడా పర్యవేక్షించవలసినదిగా ఆయన ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూ, మరింత పకడ్బందీగా అమలు జరగడానికి, ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నోడల్ ఏజన్సీకి ప్రత్యేకమైన అధికారాలు ఉన్నాయి. భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి అత్యున్నతమైన జి.వోను ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం లేదు. ఇది గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని విధాలుగా ఆలోచించి దీనికి ఒక ప్రత్యేక అధికారం ఏమి ఇచ్చారంటే. The Nodal Agency will have the power to prepare the re-appropriation of the amount claimed by the needy departments. ఏ శాఖ అయినా షెడ్యూల్డు కులాలకు సంబంధించిన 16.2 శాతం ఖర్చు పెట్టకపోయినట్లయితే, ఆ శాఖ నిధులన్నీ కూడా ఈ నోడల్ ఏజన్సీ సమక్షంలో, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారి అధ్యక్షతన ఒక కమిటీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారి అధ్యక్షతన ఒక కమిటీ. అన్నింటికంటే మరి గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఒక అపెక్స్ కమిటీని కూడా కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. ప్రతి రెండు నెలలకు ఒకసారి అన్నీ డిపార్టుమెంట్‌లతోను ఈ నోడల్ ఏజన్సీ కూర్చొని. కేటాయించిన నిధులన్నీ కూడా సక్రమంగా ఖర్చొతున్నాయా? లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఒక వేళ ఏ డిపార్టుమెంటైనా సక్రమంగా ఖర్చుచేయకపోతే ఆ సంబంధిత శాఖలకు ఈ నోడల్ ఏజన్సీ ఆదేశాలిస్తుంది. దానిని అవసరమైన ఇతర నీడీ డిపార్ట్‌మెంట్స్‌కు ఆ అమౌంట్ అంతా కూడా డైరెక్ట్‌గా ట్రాన్స్‌ఫర్ చేయామని ఆర్థిక శాఖకు ఆదేశాలు ఇచ్చే, ప్రత్యేకమైన కొన్ని అధికారాలు ఈ జి.వోలో ఇచ్చారు. ఇది మొన్ననే అయిదు నెలల క్రితమే జరిగింది. మొన్ననే మొట్టమొదటగా 10.12.2007 నాడు సమావేశమైనాము. ఆనాడు నోడల్ ఏజన్సీ దగ్గరకు వచ్చే సరికి, ఇప్పుడు గృహనిర్మాణం శాఖలోగాని, సహకార శాఖలోగాని, సమాచార పౌరసంబంధాలు శాఖలోగాని, మత్స్య పరిశ్రమ శాఖలో రి-అప్రోప్రియేట్ చేయడం జరిగింది.

రేపు మళ్లీ 27వ తారీకున మళ్లీ కూర్చుంటున్నాం. ఇంకా ఏ డిపార్ట్‌మెంటులోనైనా సరే 16.2 శాతం ఖచ్చితంగా అమలు చేయనట్లయితే, అవన్నీ కూడా రీ-అప్రోప్రియేట్ చేసే అధికారం నోడల్ ఏజన్సీకి ఉంది కాబట్టి, ప్రతి రెండు నెలలకొకసారి సమీక్షిస్తున్నాం, సమీక్షించే అధికారం ఉంది కాబట్టి,

విధిగా ఖచ్చితంగా మాత్రం ప్రతి డిపార్ట్‌మెంట్‌లో కూడా 16.2 శాతం తగ్గకుండా నిధులు ఖర్చుపెట్టడానికి అవకాశం ఏర్పడుతుందని కూడా గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు ఒకటే ఆదేశించారు. 16.2 శాతం కాదు 25 శాతం తీసుకువెళ్లండి, నాకు అభ్యంతరం లేదు. దళితులకు ఇచ్చిన నిధులను పూర్తిగా ఎప్పటికప్పుడు సమీక్షించండి, అవసరం అనుకుంటే నా దగ్గరకు మళ్లీ ప్రత్యేకమైన సమావేశానికి రండి. అంతేతప్ప, ఏ డిపార్ట్‌మెంట్‌లో కూడా తక్కువ ఖర్చుపెడితే మాత్రం క్షమించే ప్రశ్నేలేదని గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా ఖచ్చితమైన ఆదేశాలిచ్చారు. ఈ నోడల్ ఏజన్సీ యొక్క ఇంపార్టెన్స్ అది. మహారాష్ట్ర గురించి కూడా ఒకసారి చెప్పారు. మహారాష్ట్రలో అమలు జరుగుతుందని. ఆ రాష్ట్రంలో కూడా ఫండ్స్ పూల్ అప్ చేసి ఖర్చు పెట్టే అధికారం అక్కడి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి లేదు. చాలా సందర్భాలలో దళిత నాయకులు చాలా మంది మహారాష్ట్రలో జరుగుతున్నటు, మన దగ్గర జరపాలని కోరారుగాని. మహారాష్ట్రలో ఏమి వుందంటే the responsibility of finalization of the sub-component plan rests with the Social Welfare Department. అంతే తప్పా, వారికి కూడా పర్యవేక్షించే అధికారం ఇచ్చారు తప్పా, నోడల్ ఏజన్సీ తగ్గర ఫండ్స్ పూల్ ఆప్ చేసి, వారు ఖర్చు పెట్టే అధికారం అక్కడ కూడా ఇవ్వలేదు.

ఇక్కడ అయితే, ఒక ప్రత్యేకమైన అధికారాన్ని కూడా ఇచ్చారు. అక్కడ రీ-అప్రోప్రియేట్ చేసే అధికారం లేదు. రీ-అప్రోప్రియేట్ చేసే అధికారం కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఇచ్చింది గనుక. ఇతర రాష్ట్రాలన్నీ కూడా మార్గదర్శకంగా తీసుకోవాలి. అంత చక్కగా ఇచ్చినప్పుడు దయచేసి గౌరవ సభ్యులందరికీ కూడా నేను మనవిచేస్తున్నాను. ఏవిధమైన అనుమానం వ్యక్తం చేయల్సిన అవసరం లేదు. నిన్ననే నేను ప్లానింగ్ సెక్రటరీగారిని కూడా అడిగాను. ఎంతవరకు వచ్చిందంటే, 27వ తారీఖున మీటింగు వుంది కాబట్టి, ఇప్పటివరకు కూడా ఒకసారి ఫోన్ చేసి ఈ సంవత్సరం ఎంతవరకు దళితులకు కేటాయించిన నిధులు 16.2 శాతం దాటిందా, లేదా అని అడిగితే, వారు చెప్పారు, 17.19 శాతం వస్తుందడి, క్యాలుక్యులేట్ చేస్తున్నాను, ఇంకా ఫైనల్ ఫిగర్స్ రాలేదు, which is highest figure for the last 25 years అని చెప్పారు.

ఖచ్చితంగా ఏవిధమైన అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఇది ఒక పవిత్రమైన ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేశాం. అందుచేత మీరు ఎక్కడైనా పొరపాట్లు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చినట్లయితే, దయచేసి మా దృష్టికి తీసుకురండి. ఏ డిపార్ట్‌మెంట్‌లోనైనా 16.2 శాతం ఇన్-టోటల్ చూడాలి. అన్నీ డిపార్ట్‌మెంట్‌లలో 16.2 శాతం రావడం అంటే కొంచెం ఇబ్బంది అవుతుందికాని. ప్రణాళికా పెట్టుబడులలో మొత్తం 16.2 శాతం వచ్చిందా, లేదా అనేది మాత్రం దయచేసి సభ్యులందరిని కూడా ఒకసారి పర్యవేక్షించుకోవలసినదిగా కోరుతున్నాను. ఎక్కడ కూడా పాయింట్ వన్ పర్సెంట్ కూడా తక్కువ రావడానికి వీలు లేదు. అదే ఈ నోడల్ ఏజన్సీ యొక్క ప్రత్యేకత. ఖచ్చితంగా ఏ విధమైన అనుమానం పెట్టుకోకండి. మీకు ఎప్పుడైనా దీని మీద చర్చలు కావాలంటే, ఎప్పుడు కూడా మా తలుపులు తెరిచే వుంచుతాం. ఖచ్చితంగా మీ యొక్క సలహాలు తీసుకుంటాం. ఇంకా పకడ్బందీగా మీరు అమలు చేయాలనుకుంటే ఈ సంవత్సరమే ఖచ్చితంగా చూడవలసిన అవసరం ఉంది.

ఇప్పుడు కూడా మేము ఇచ్చిన ఆదేశాలు ఏమిటంటే అన్నీ డిపార్టుమెంట్‌లకు కూడా ఈ యస్.సి, యస్.టి క్రింద ఒక ప్రత్యేకంగా ఒక కాలం పెట్టండి. మీయొక్క టోటల్ బడ్జెట్ అలొకేషన్‌లో అంటే ప్లానింగ్ అలొకేషన్‌లో 16.2 శాతంకు ఒక ప్రతేకమైన కాలం పెట్టి. ఎంత ఖర్చు అయ్యింది, ప్రతి రెండు నెలలకు ఒకసారి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి మీరు వివరాలు పంపించండని, ప్రత్యేకమైన ఆదేశాలు ఇచ్చాము కాబట్టి. చాలా పకడ్బందీగా అమలు జరుగుతుంది. దయచేసి సభ్యులందరు కూడా గ్రహించాలని తమ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి శీతారాములు : అధ్యక్షా, మాకు ఉన్న అభిప్రాయంలో డబ్బులన్నీ నోడల్ ఏజన్సీద్వారా జమ చేసి, దాని ద్వారా ఖర్చు చెట్టడం వల్ల ఉపయోగం జరుగుతుంది. లేకపోతే నష్టం జరుగుతుందని మొదటి విషయం. రెండవది ఏమిటంటే, మంత్రిగారు చెప్పినదాంట్లో, 12.63 శాతం, 13.1 శాతంగా లెక్కలు చెపుతా ఉన్నారు. 16.2 శాతం ఇవ్వాలి. మీరు చెపుతున్న దానికి ఆచరణకు 3.2 శాతం డబ్బులు రావాలి. అసలు ఈ 3.2 శాతం నిధుల పరిస్థితి ఏమిటి, ఎట్లా జమ చేస్తారు, ఎట్లా ఖర్చు పెడతారనేది ఒక అంశం.

ఇంకొక విషయం ఏమిటంటే, దళితులకు, గిరిజనులకు ఖర్చు పెడుతున్నటువంటి ప్రతి పైసా సద్వినియోగం జరిగేవిధంగా, ఒక ప్రణాళికాబధంగా, ప్రాధాన్యతాక్రమంలో ఖర్చు పెట్టాలి. ఏదో ఖర్చు పెట్టాలి కాబట్టి, ఖర్చుపెట్టినం అనడంల వల్ల ఏవిధమైన ఉపయోగం జరుగదు. అది అవినీతికి ఆస్కారం కలిగించే పథకాలు కాకుండా, సమగ్రమైన అభివృద్ధి కోసం దళితులకు, గిరిజనులకు న్యాయం జరిగేవిధంగా ప్రణాళికను రూపొందించి ఖర్చుపెట్టాలనేది మాకు ఉన్నటువంటి అభిప్రాయం.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, 13.1 శాతం అనేది 10.12.07 తేదికి, ఇంకా మార్చి 31 నాటికి క్యాలక్యులేట్ చేస్తే ఈ సంవత్సరం 18 శాతం దాటి వస్తుంది దాంట్లో ఏ విధమైన అనుమానం లేదు. ఇంత పెద్దఎత్తున దళితులకు గృహనిర్మాణ గాని, దళిత కాలనీల అభివృద్ధికి గాని, పెద్దఎత్తున మేము ఖర్చు పెట్టేటప్పుడు. ఇంకా చాలా ఎక్కువ వస్తుంది. వాళ్లు 16.2 శాతం అడుగుతున్నారు. ఇంకా మించి వస్తుంది, దాంట్లో ఏవిధమైన అనుమానం లేదు. ఖచ్చితంగా ఏమి అనుమానం లేకుండా అది ఖర్చు పెట్టడానికే, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి, సమీక్షించడానికి నోడల్ ఏజన్సీని వేయడం జరిగింది. ఉన్నత స్థాయిలో ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన పనిచేసే అపెక్స్ కమిటీ వేయడం జరిగింది, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది. ఎక్కువే ఉంటుంది గాని తక్కువ ఉండే ప్రశ్నే లేదు, అటువంటి అనుమానాలు దయచేసి పెట్టుకోవద్దు. ఎందుచేతనంటే దళితుల ఎడల మాకు ఒక కమిట్‌మెంట్ వుంది. మా పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా, మేము పరాజయాన్ని చవిచూస్తున్నప్పుడు, విజయాన్ని వరిస్తున్నప్పుడు దళితులు మా వెంటే ఉన్నారు. ఖచ్చితంగా మాత్రం దళితులకి అంతకంటే ఎక్కువగా కేటాయిస్తాం, ఖచ్చితంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం, ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం. వారు ఏవిధమైన అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### గవర్నరుగారి ప్రసంగంపై చర్చ (కొనసాగింపు)

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానాన్ని సమర్థిస్తూ చాలా మంది పెద్దలు మాట్లాడారు. వాళ్లలో సభ్యులు పాలడుగు వెంకటరావుగారు, మల్లు బట్టి విక్రమార్క్‌గారు ఇటువంటి వాళ్లు చాలా విషయాలు మాట్లాడినారు. నేనైతే కొన్ని విషయాలు మీ దృ ష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను.

మహాత్మాగాంధీ దేశ శరీరానికి గ్రామం గుండెకాయ వంటిది అంటారు. ఖచ్చితంగా తూచా తప్పకుండా ఈ ప్రభుత్వం, బడుగు, బలహీన వర్గాల, పేదల, మధ్యతరగతి రైతులుండేటువంటి గ్రామీణ ప్రాతాలను సస్యశ్యామలం చేసే దిశగా పురోగమిస్తుందని చెప్పడానికి ఎవరికీ ఏమాత్రం అభ్యంతరం ఉండదు. ఈ రోజు ఖచ్చితంగా గ్రామీణ ప్రాంతాలలో వుండేటువంటి రైతులందరూ, ఈ ప్రభుత్వ హయాములో సస్యశ్యామలంగా, నిత్యకల్యాణం పచ్చతోరణంగా, వాళ్లు చాలా సంతోషంగా ఉన్నారు. కారణమేమిటంటే, గత 60 సంవత్సరాల చరిత్రలో వెయ్యి కోట్ల యూనిట్ల విద్యుచ్ఛక్తిని రైతులకు ఉచితంగా సరఫరా చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమే. ఈ నిజాన్ని మనము ఖచ్చితంగా మాట్లాడుకోవలసి వస్తుంది.

అంతేకాదు, 74 సాగునీటి ప్రాజెక్టులను తీసుకొని, ఆ ప్రాజెక్టుల పునర్నిమాణ దిశగా వేల కోట్ల రూపాయల ఖర్చుతో రైతులను సముద్ధరించే దిశగా ప్రయాణిస్తున్న ఈ ప్రభుత్వం. ఖచ్చితంగా ఇది రైతు ప్రభుత్వమని చెప్పడానికి ఎవరికీ ఏ అభ్యంతరం ఉండదు.

నేను ఇంకో విషయాన్ని మీకు మనవిచేస్తాను. వాస్తవాలు చాలామంది చెపుతున్నారు. గాంధీగారి గురించి చాలామంది చెపుతున్నారు. కాకపోతే ఆచరించే వాళ్లు కొందరే. గత ప్రభుత్వంలో రైతులు ఎటువంటి దుర్భర దారిద్ర్య పరిస్థితులకు లోనైనారో, వాళ్లు ఎటువంటి కష్టాలు, బాధలు, భయానక పరిస్థితులను ఎదుర్కొన్నారని చెప్పే విషయాన్ని ఇప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు మర్చిపోవడం లేదు. కాకపోతే ఇప్పుడు కొందరు పెద్దలు, పాపం అకస్మాత్తుగా తమపంధా మార్చుకొని, మడక భుజాన పెట్టుకొని, ఊరూరు తిరుగుతున్నారు కాని, అంతకుమునుపు వాళ్లు ఎలా ఉన్నారో ఒక ఉదాహరణ చెపుతున్నాను.

నేను కడప జిల్లాలో, మీరు కె.సి కెనాల్ ప్రాంతం అధ్యక్షా. మీది కర్నూలు, మాది కడప. కర్నూల్ నుండి కడపకు కె.సి కెనాల్ ఉంది. అది ఇంగ్లీషు వాళ్ల కాలంలో 1871 సంవత్సరంలో దానిని త్రవ్వడం జరిగింది. ఈ రోజు కడప జిల్లాలో కె.సి కెనాల్ క్రింద లక్ష ఎకరాల పారకం జరుగుతుంది. కాని మేము గత ప్రభుత్వంలో ఏడు సంవత్సరాల కాలం లక్ష ఎకరాలు కె.సి కెనాల్ క్రిద బీడు పెట్టుకున్నాం. ఇది వాస్తవం తమ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఖచ్చితంగా ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి, కె.సి కెనాల్ క్రింద, లక్ష ఎకరాలు పండించుకుంటున్నాం, ఇది ప్రగతికాదా అని మీకు విన్నవించుకుంటున్నాను.

అంతేకాదు, గతములో మీకు తెలిసిన విషయమే, పేద వాడికి ఎవరికైనా పక్కా గృహం కావాలంటే, నానా కష్టాలు పడాల్సిన పరిస్థితులున్నాయి. ఈ రోజు ఈ ప్రభుత్వం కనీసం ఈ రాష్ట్రంలో ఎక్కడైనాసరే, ఒక్క పూరి గుడిసె కూడా కనిపించడానికి అవకాశం లేదు, మొత్తం బడుగు, బలహీన, పేద నిరుపేద కుటుంబాల వాళ్లందరూ పక్కా గృహాలు నిర్మించుకోవాడానికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని. ఇప్పటికే దాదాపు 14 లక్షల ఇళ్లు నిర్మాణం చేయడం జరిగింది. ఈ వార్షిక

అంతానికి అంటే, ఈ ప్రభుత్వం పూర్తి కాలపు పరిమితి పూర్తి అయ్యే లోపల 30 లక్షల ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం పయనిస్తుంది.

ఒక చిన్న విషయం, జనరల్‌గా అన్ని రంగాలలో ఉన్నటువంటి ప్రజలు, హరిజన, గిరిజన పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఈ రోజు సంతోషంగా ఉన్నారు. నేను మైనారిటీకి సంబంధించిన వాడినే, గత ప్రభుత్వాలలో రూ.32 కోట్ల కంటే ఎక్కువ వార్షిక బడ్జెట్‌ను మైనారిటీలకు కేటాయించిన పరిస్థితులు లేవు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనార్టీలకు గత సంవత్సరం రు.130 కోట్లు బడ్జెట్‌ను ప్రతిపాదించడం జరిగింది. ముస్లిమ్ మైనార్టీలకు వెల్ఫేర్ కమిటీ రాజస్థాన్‌కు పోవడం జరిగింది. రాజస్థాన్‌లో మేము విన్నటువంటిది ఏమిటంటే రాజస్థాన్‌లో కాని, ఢిల్లీలో గాని ఇతర రాష్ట్రాలలో కానివ్వండి. ఆంధ్రాలో ముస్లీంలకు జరుగుతూ ఉన్న అభివృద్ధి మరి ఏ ఇతర రాష్ట్రంలో కూడా జరగడం లేదనేది వాస్తవం.

ఈ రోజు కనీసం మదర్సాలలో కూడా కంప్యూటర్లు పెట్టుకునే అవకాశం ఈ ప్రభుత్వం అవకాశం కల్పించింది. అంతేకాదు, కేవలం మీరెందుకు అరబ్బీ, ఉర్దూ మాత్రమే నేర్చుకొని, పాపం ఉద్యోగావకాశాలు కోల్పోయి, బాధపడుతున్నారని, మీరు ఒక లెక్కల టీచర్‌ను పెట్టుకోండి, సైన్స్ మాస్టర్‌ను కేటాయించుకోండని చెప్పే ఉదార పరిస్థితులలో వుంది ఈ ప్రభుత్వం. ఈ రోజు మైనార్టీలు చాలా సంతోషంగా, సుఖంగా ఉన్నారు.

చారిత్రాత్మకమైన ఒక విషయం మీకు మనవిచేసి విరమించుకుంటాను అధ్యక్షా. ఇంతకుమునుపు 60 సంవత్సరాల కాలం ఏ ప్రభుత్వము ముస్లీం మైనార్టీలకు రిజర్వేషన్లను కల్పించలేదు. ఈ ప్రభుత్వం 4 శాతం ముస్లీం మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడం వల్ల, ఈరోజు మా వాళ్లు అంటే ముస్లీం మైనార్టీ విద్యార్థులు, వాళ్లు గ్రాట్యుయేట్స్ గాని, ఇంజనీర్స్ గాని, డాక్టర్స్ గాని ఖచ్చితంగా 4 శాతంతో కలెక్టర్ అయ్యే అవకాశం ఉంది. యస్.పి అయ్యే అవకాశం ఉంది. ఇంజనీర్లు అయ్యే అవకాశం ఉంది. ఈ ప్రభుత్వం ఈ 4 శాతం రిజర్వేషన్ కల్పిండం ఇది ఒక స్వర్ణయుగం ముస్లీంలకు అని చెప్పి, ఈ ప్రభుత్వంలో ముస్లీంలకు స్వర్ణయుగమని నేను మనవి చేస్తూ విరమించుకుంటున్నాను.

మ.1.20

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, థ్యాంక్స్. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తు మరి రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాలుగా అభివృద్ధి చెందుతున్నదనేందుకు ఉదాహరణకు మరి 2007-08వ సంవత్సరపు జాతీయ ఆర్థిక వృద్ధి రెటు 8.7 శాతం వుంటే దీనిని రాష్ట్రం 10.37 శాతానికి సాధించగల్గింది. మరి 1994 నుండి 2004 వరకు ఈ వార్షిక వృద్ధి రేటు కేవలం 5.79 శాతంగా వుందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. మరి ఈ రోజు మనం మన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ఇందిరమ్మ పథకం ద్వారా హరిజన, గిరిజన, బడుగు బలహీన, మైనారిటీ వర్గాల వారికి ఇండ్లు కట్టించేటటువంటి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. పథకానికి గతంలో 2003-04లో కేవలం 510 కోట్ల రూపాయులు ఇండ్లు కట్టడానికి కేటాయించడం జరిగింది. మరి ఈనాడు 2007-08వ సంవత్సరానికి దాదాపు 5,500 కోట్ల రూపాయలతో ఇండ్ల నిర్మాణం చేసేటటువంటి

కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి గారు తీసుకురావడం జరిగింది. అదే విధంగా నిజమైనటువంటి అంశం మరొకటి వున్నది. గతంలో పెన్షన్ మొత్తం కేవలం రూ. 75/-లు మాత్రమే ఇచ్చేటటువంటివారు. ఆనాడు ఎవరైన ఒక పెన్షన్ కావాలంటే నోడల్ అధికారి చెప్పేవాళ్లు, మీ గ్రామములో ఎవ్వరైనా పెన్షను వచ్చే వాళ్లు చనిపోతే, మరుసటి రోజు రండి, పెన్షను ఇస్తామని చెప్పేవాళ్లు. అంటే ఒక వ్యక్తికి పెన్షను రావాలంటే పెన్షన్ వచ్చేటటువంటి చనిపోవాలని ఆనాడు వున్నటువంటి ప్రభుత్వం నిర్దేశించింది. మరి ఈ రోజు రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం పెన్షన్‌లకే కేవలం ఈనాడు 1,400 కోట్ల రూపాయలు కేటాయించి దాదాపు 40 లక్షల మందికి ఒక్కొక్కరికి రెండు వందల రూపాయల ప్రకారం పెన్షన్లు ఇచ్చెటటువంటి కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నదని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా మహిళలకు ఈ రోజు దాదాపు ఏడు లక్షల గ్రూపులకు పావల వడ్డీతో ఋణాలు ఇచ్చెటటువంటి కార్యక్రమానిన అమలు చేస్తున్నది. అదే విధంగా దాదాపు ఈరోజు 6,500 కోట్ల రూపాయలు మహిళలకు పావల వడ్డీకి ఋణాలు ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం అమలుపరుస్తున్నది. మరి అదే విధంగా గ్రామీణ ఉపాధి హామి పథకం కూడా మరి ఎక్కువ శాతం చేపడుతుంది. అదే విధంగా జలయజ్ఞంలో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను పెద్ద యెత్తున చేపడుతుంది. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు గతంలో వున్నటువంటి ప్రభుత్వాలు కేవలం రెండు చోట్ల పునాది రాళ్లు వేసి దాన్ని సమాధి రాళ్లుగా మార్చినటువంటి సందర్భములో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి దశ హంద్రీ నీవా పథకానికి 1300 కోట్ల రూపాయలు కేటాయుంచి పనులు గూడా ప్రారంభించి, అదే విధంగా రెండవ దశకు కూడా దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయించి మరి వెనుకబడినటువంటి ప్రాంతమైన అనంతపురం జిల్లాకు హంద్రీ నీవా పథకం ద్వారా దాదాపు 3,50,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ఈ జలయజ్ఞం ద్వారా అమలు చేస్తున్నది. మరి అదే విధంగా ప్రధాన మంత్రి ప్యాకేజి ద్వారా ఈ దేశంలోని 31 జిల్లాల్లో ఋణ విమోచన ప్యాకేజి తీసుకువస్తే, మన ఆంధ్ర రాష్ట్రములోని 16 జిల్లాలకు ఈ ప్యాకేజి ద్వారా 7,650కోట్ల రూపాయల ఋణాల రీ షెడ్యూలు చేయడం జరిగింది. మరి 1960 కోట్ల రూపాయల వడ్డీని మాఫీ చేయడం జరిగింది. అదే విధంగా ఈరోజు జలయజ్ఞం కార్యక్రమము పెద్ద యెత్తున జరుగుతున్న సమయములో ఈనాడు 12 భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు పూర్తి అయి, వీటి ద్వారా దాదాపు 1.49 లక్షల ఎకరాలకు శ్రీకారం చేయడంతో పాటు, 15.17లక్షల ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడం జరిగిందని తెలియజేస్తున్నాను. మరి అదే విధంగా ఆత్మహత్య చేసుకున్నటువంటి రైతులకు ప్రత్యేక సహాయం క్రింద ప్రధాన మంత్రి ప్రత్యేక సహాయ ప్యాకేజి క్రింద చిన్న తరహా సాగునీటి కసం 1337 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఆహారధాన్యాల ఉత్పత్తిలో రాష్ట్రం, 2003-04లో కేవలం 136.97 లక్షల మెట్రిక్ టన్నులు వుంటే, ప్రతి సంవత్సరము 180 మెట్రిక్ టన్నులకు ఈరోజు ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయడం జరిగింది. ఇది కేవలం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రభుత్వ ఘనతగా చెప్పుకోవాలి. గతంలో ఈ మైక్రో ఇరిగేషన్ కోసం 2.67 లక్షల హెక్టార్లను ఈ పథకంలోనికి తీసుకురావడం జరిగింది. మరి దీని కోసం రైతులకు 70 శాతం సబ్సిడిని కూడా ప్రభుత్వం కల్పించింది. అదే విధంగా ఉద్యానవన రంగాన్ని పెద్ద యెత్తున ప్రోత్సాహించాలన్న ఉద్దేశంతో ఈ రోజు రాష్ట్ర ఉద్యానవన మిషన్ ద్వారా మూడు సంవత్సరాలలో 96,443 హెక్టార్ల అదనపు విస్తీర్ణాన్ని ఉద్యానవన రంగం పరిధిలోనికి తీసుకురావడమైనది. అదే విధంగా ఈ రోజు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా యస్.సి. యస్.టి.లకు నూరు శాతం సబ్సిడితో ఈయొక్క ఉద్యానవన రంగంలో తోటల పెంపకం కార్యక్రమం కూడా తీసుకోవడం జరిగిందని ఈ

సందర్భముగా మనవి చేస్తున్నాను. మరి అదే విధంగా ప్రధాన మంత్రి ప్రత్యేక ప్యాకేజి క్రింద, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్యాకేజి క్రింద ఒక లక్ష మంది లబ్ధిదారులకు పాలిచ్చె పశువులని, బర్రెలను, గొర్రెలను, మేకలను, ఇచ్చే పశు క్రాంతి పథకాన్ని అమలు చేస్తున్నది. దాంట్లో 50 శాతం సబ్సిడి, 50 శాతం బ్యాంకు రుణం పై దాదాపు 48,000 పశువులను 16 దుర్భిక్ష జిల్లాలలో పశు సంవర్ధన రంగం క్రింద మంజూరు చేయడం జరిగింది. ఈ విధంగా అనేక రంగాలలో మన ముఖ్యమంత్రి, రాజశేఖరరెడ్డి గారు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, మరి పావల వడ్డీ కార్యక్రమం అయితేనేమి మిగితా యస్.సి.,యస్.టి., బి.సి., కులాలకు సంక్షేమానికి ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాలను అమలుపరుస్తూ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఇంతటితో ముగించి శెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: THE HOUSE IS ADJOURED TO MEET AGAIN AT 10.00 A.M TOMORROW.

( AT 1.30 P.M. THE HOUSE ADJOURED TO MEET AGAIN AT 10.00 A.M. ON TUESDAY THE 19th FEBRUARY, 2008).

- - - - -